తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 22.12.2025 | సంపుటి :12 సంచిక : 153 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



## సమైక్య రాష్ట్రంలో
# పాలమూరుకు తీరని ద్రోహం

### మళ్లీ ప్రజల్లోకి వెళ్తాం.. ఉద్యమిస్తాం
### కాంగ్రెస్, టీడీపీలే ఆ ప్రాంతానికి తీవ్ర ద్రోహం చేశాయి

- పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశమే..
- కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తాం
- ఇవాళ్టి వరకూ ఒక కథ.. రేపటి నుంచి మరో కథ
- ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చినా పట్టించుకోలేదు
- ఇప్పటికైనా ఉద్యమించకపోతే మొదటికే ముప్పవచ్చే పరిస్థితి ఏర్పడింది
- ఇక నేనే స్వయంగా రంగంలోకి దిగుతా..
- ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వం
- పచ్చి అబద్దాల వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు
- విలేకరుల సమావేశంలో మాజీ సీఎం ధ్వజం

హైదరాబాద్(జనంసాక్షి): 50 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ ప్రభుత్వాలు పాలమూరు జిల్లాకు తీరని ద్రోహం చేశాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపైనే జరిగిందని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైనే సమావేశంలో చర్చించామని వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరేనని, 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు రావాల్సి ఉందని కేసీఆర్ అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని కేసీఆర్ మండిపడ్డారు. జంటనగరాల్లో పట్టపగలే హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదన్నారు. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారమే తెలంగాణలో 20శాతం క్రైమ్‌రేట్ పెరిగిందన్నారు. పచ్చి అబద్దాల వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ, ప్రత్యేకించి పాలమూరు పాలిట పెనుశాపంగా మారిందని కేసీఆర్ అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణానది 300 కిలో మీటర్లు ప్రవహించినా అప్పట్లో 30 వేల మిగతా 2లో..

## నదీ జలాలు, ప్రాజెక్టులపై ఇక ఉద్యమమే..
బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్

2 లో..



బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ హయాంలోనే
# జలదోపిడీ



### 811 టీఎంసీల నికర జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది కేసీఆరే
### ఆయన అసెంబ్లీకి వస్తే.. నీటివాటాలపై చర్చిస్తాం

- ఇప్పటికైనా ప్రతిపక్ష నేత బయటకు రావడం చాలా సంతోషం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు
- కృష్ణా జలాల్లో 71% వాటా కావాలని మేం కొట్లాడుతున్నాం
- కసీఆర్, కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదులు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఇప్పటికైనా బయటకు రావడం చాలా సంతోషకరమని సీఎం రేవంత్‌రెడ్డి (ఖీవలజీనిబిష్ట తీవటటఎ)అన్నారు. మీడియా సమావేశంలో కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే నీటి వాటాల విషయంలో తెలంగాణ అన్యాయం జరిగిందని సీఎం అన్నారు. చెప్పిన అబద్దాలు చెప్పకుండా.. అబద్దాలనే పెట్టుబడిగా మాట్లాడారని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఎక్కువ జలదోపిడీ జరిగిందన్నారు. "811 టీఎంసీల నికర జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది కేసీఆరే. నీటి వాటాలపై సంతకం చేసి 3 జిల్లాలకు మరణ శాసనం రాశారు. కృష్ణా జలాల్లో 71శాతం వాటా కావాలని కొట్లాడుతున్నాం. ఏపీ జలదోపిడీకి దోహదం చేసింది కేసీఆరే. ఏపీ జలదోపిడీకి దోహదం చేసింది కేసీఆరే. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కేసీఆర్ అడగలేదు. కృష్ణా, గోదావరి జలాల వాటాపై జనవరి 2 నుంచి అసెంబ్లీలో చర్చిద్దాం. కేసీఆర్, కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదులు. అసెంబ్లీ సమావేశాలకు రావాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత బయటకు రావడాన్ని స్వాగతిస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు. మిగతా 2లో..

## పదేళ్లలో మీరేం చేశారు?
### ఎస్ఎల్‌బీసీ,దిండి,పాలమూరు ఎందుకు పూర్తి చేయలేదు?

- సీఎంగా పనిచేసిన వ్యక్తి ప్రాజెక్టులపై విషయంలో అవాస్తవాలు చెప్పడం తగదు
- రూ.లక్షల కోట్లు అప్పులు తెచ్చినా.. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు
- కృష్ణా జలాల్లో పాలమూరు, నల్గొండలకు అన్యాయం చేసింది కేసీఆరే
- తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచినందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇప్పుడు ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారా?
- కాళేశ్వరాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుబట్టారు
- కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టు అంచనాలు పెంచారు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్(జనంసాక్షి): పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. పాలమూరు, ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని తెలంగాణ నీటిపారుదలశాఖ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కేసీఆర్ చేసిన విమర్శలపై మంత్రి ఉత్తమ్ స్పందించారు. "పాలమూరు, దిండి, ఎస్ఎల్‌బీసీ మిగతా 2లో..

## సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య అరెస్టు



14 రోజుల రిమాండ్ విధించిన ఎన్ఐఏ కోర్టు

వరంగల్(జనంసాక్షి): సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు. జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల కేంద్రంలో ఆయన నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి నాలుగు వాహనాల్లో వచ్చిన మిగతా 2లో..

## అక్రమ వలసదారులకు కాంగ్రెస్ ఆశ్రయమిస్తోంది
### ఆ పార్టీ జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది: ప్రధాని మోదీ



దిబ్రుగఢ్(జనంసాక్షి): విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆ పార్టీ జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వస్తున్న వలసదా రులు అస్సాంలో స్థిరపడేందుకు సహకరిస్తోందని ప్రధాని మోదీ విమర్శించారు. అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లాలో రూ. 10,601 కోట్లతో నిర్మించిన ఎరు వుల తయారీ కర్మాగారాన్ని మిగతా 2లో..

## నెక్స్ట్ తెలంగాణలోనే
# ఎస్ఐఆర్

రాష్ట్రంలో ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

### ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే స్థాయికి భారత కేంద్ర ఎన్నికల సంఘం ఎదిగింది
### బూత్ లెవెల్ ఆఫీసర్లతో కేంద్ర ఇంటరాక్టివ్ సమావేశంలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్




హైదరాబాద్(జనంసాక్షి): బిహార్‌లో బీఎల్‌వోలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను విజయవంతంగా నిర్వహించి దేశానికి మార్గదర్శనం చేశారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. తెలిపారు. తదుపరి అదే పక్రియ తెలంగాణలో అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో బూత్ లెవెల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ ఇంటరాక్టివ్ సమావేశం నిర్వహించారు. ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే స్థాయికి భారత కేంద్ర ఎన్నికల సంఘం ఎదిగిందని.. రాబోయే ఒక సంవత్సరం పాటు అంతర్జాతీయ 'ఇంటర్నేషనల్ ఐడియా' సంస్థకు కేంద్ర ఎన్నికల కమిషనరే నాయకత్వం వహించనున్నారని వెల్లడించారు. కెనడా దేశం కంటే తెలంగాణలోనే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారని, .అంత పెద్ద మిగతా 2లో..



## రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం..
హాజరైన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి

శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తేనీటి విందు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఎట్ హోమ్ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ ప్రసాదరావు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 28 నుంచి మేడారం జాతర
మహాజాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ 2 లో..



## రైల్వే ఛార్జీల పెంపు
26 నుంచి అమల్లోకి
భారతీయ రైల్వేశాఖ ప్రకటన
2 లో..

## ఆరు గ్యారంటీలపై అడగరేం?



సోనియా గాంధీకి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ
2 లో..

## కూలిపోతున్న స్టార్‌లింక్ శాటిలైట్
వారం రోజుల్లోగా భూవాతావరణంలోకి వచ్చి కూలిపోయే అవకాశం

## మహాలక్ష్మితో లాభాల్లోకి ఆర్టీసీ
### మహిళల ప్రయాణానికి ప్రత్యేక కార్డులు • పీఎం ఈ -డ్రైవ్ కింద నిజామాబాద్ వరంగల్‌లకు 100 ఎలక్ట్రిక్ బస్సులు
### • రజక, నాయి బ్రాహ్మణ కులవృత్తుల ఉచిత విద్యుత్ బిల్లుల విడుదల: ఉప ఉఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్(జనంసాక్షి): మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అదే విధంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ హాస్టళ్లలోని నిరుపేద విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కాస్మోటిక్, మెస్ చార్జీల బిల్లులను చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం నాడు ప్రజాభవన్ లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర జాయింట్ ట్రాన్స్ పోర్ట్ అధికారులు, ఎంజెపి కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆర్టిసి బలోపేతం చేసేందుకు, కార్మికులను ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి కీలకమైన చర్యలను తీసుకుంటోందని అన్నారు. ముఖ్యంగా ఆడబిడ్డలకు బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లభాల్లోకి వచ్చిందని అన్నారు. అంతేగాక మహిళా సంఘాల నుంచి రుణాలు తీసుకోవడంతో పాటుగా, ప్రభుత్వం అందించిన సహకారంతో సంస్థకు కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అంతేకాక బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం సహకారం అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటుగా సంస్థ స్వతహాగా నూతనంగా ఆదాయ మార్గాలను అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు 255 కోట్ల మిగతా 2లో..

## ఉత్తరభారతంపై మంచుదుప్పటి



- జమ్మూ కశ్మీర్‌ను కప్పేసిన పొగమంచు
- నమోదవుతున్న అత్యల్ప ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉత్తర భారతం చలికి వణుకుతోంది. జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లలో తాజా హిమపాతం మొదలైంది. ఎత్తైన భూభాగాల్లో హిమపాతం పెరిగి లోయలోని పలు ప్రాంతాల కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఘనీభవన స్థానం కంటే దిగువకు పడిపోయాయి. జలవనరుల ఉపరితల భాగాల్లో పలుచని మంచు పొరలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో సున్నా డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. గుల్‌మార్గ్‌లోని స్కై రిసార్ట్, సోనామార్గ్, దూద్‌పత్రి సహా దక్షిణ, ఉత్తర కశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీగా మంచు కురుస్తుండటంతో ఆ ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. కశ్మీర్ అంతటా పరుచుకున్న మంచు దుప్పటి ఓ వైపు పర్యాటకులను ఆకర్షిస్తుండగా.. మరో వైపు భారీగా మంచు పేరుకుపోయి పెద్ద సంఖ్యలో మిగతా 2లో..

## దక్షిణాఫ్రికాలో దుండగుడి కాల్పులు
### 9 మంది మృతి.. మరో 10 మందికి తీవ్రగాయాలు

కేప్‌టౌన్(జనంసాక్షి): దక్షిణాఫ్రికాలో ఓ సాయుధుడు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం జొహన్నెస్‌బర్గ్ శివారులోని బెకర్స్‌డాల్ టౌన్‌షిప్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. కాల్పుల చప్పుడుతో భయాందోళనకు గురైన ప్రజలు పరుగులు తీశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు. కాల్పులకు కచ్చితమైన కారణం తెలియరాలేదన్నారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తాజా కాల్పుల నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఈ నెల 6న ప్రిటోరియా సమీపంలో కూడా కాల్పులు చోటు చేసుకొన్నాయి.



## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ(జనంసాక్షి): 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ మిగతా 9లో..



# పదేళ్లలో మీరేం చేశారు?

ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రజలు కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అవాస్తవాలు చెప్పడం పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌కు తగదు. రూ.లక్షల కోట్లు అప్పులు తెచ్చినా.. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. కృష్ణా జలాలు కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా ముందుకెళ్తోంది. కృష్ణా జలాల విషయంలో పాలమూరు, నల్గొండ జిల్లాలకు అన్యాయం చేసింది కేసీఆరే. రాష్ట్ర ఏర్పాటుకు ముందున్న పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు? తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కేసీఆర్.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోవడానికి కారణం కేసీఆర్. కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇప్పుడు ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. కాళేశ్వరం నిర్మాణ తీరును నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుబట్టారు. కమిషన్ల కోసమే ఆ ప్రాజెక్టు అంచనాలు పెంచారు" అని మంత్రి ఉత్తమ్ విమర్శనాస్త్రాలు సంధించారు.

## 28 నుంచి మేడారం జాతర

**మహాజాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్**



**హైదరాబాద్(జనంసాక్షి):** మేడారం మహాజాతర-2026 పోస్టర్‌ను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వరకు మేడారం జాతర నిర్వహించనున్నారు. దీనికోసం ఇప్పటికే ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య అరెస్టు

ఎన్ఐఏ అధికారులు.. ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియలకు ఆయన హాజరయ్యారు.

**14 రోజుల రిమాండ్ విధించిన ఎన్ఐఏ కోర్టు**

సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను అరెస్టు చేసిన ఎన్ఐఏ అధికారులు నాంపల్లిలోని ఎన్ఐఏ కోర్టులో హాజరుపర్చారు. ఇన్నయ్యకు ఎన్ఐఏ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల కేంద్రంలో ఆయన నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి నాలుగు వాహనాల్లో వచ్చిన ఎన్ఐఏ అధికారులు.. ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు చేయడంతో పాటు వారి సిద్ధాంతాలను ప్రచారం చేసి ప్రజలను ప్రేరేపించారనే ఆరోపణలపై అరెస్ట్ చేశారు.

## రైల్వే ఛార్జీల పెంపు..

**ఈనెల 26 నుంచి అమల్లోకి..!**

న్యూఢిల్లీ(జనంసాక్షి):టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. తాజా మార్పుల ప్రకారం.. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీల కంటే తక్కువ దూరం ప్రయాణికులకు ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లే.. ఆర్డినరీ క్లాస్ రైలు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పున పెంచింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ ఏసీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటరకు 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ ట్రైన్‌లో 500 కి.మీ దూరం ప్రయాణించే వారు అదనంగా రూ.10 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో రైల్వేకు దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వేశాఖ అంచనా వేస్తోంది.



# సమైక్య రాష్ట్రంలో పాలమూరుకు తీరనిద్రోహం

ఎకరాలకు సాగునీరు అందలేదని కేసీఆర్ వివరించారు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తాము చాలా వాదించి, ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయం వివరించినట్లు తెలిపారు. రాష్ట్రాల మధ్య వివాదాలే పరిష్కరిస్తామని ట్రిబ్యునల్ చెప్పిందన్న కేసీఆర్ బచావత్ ట్రిబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగిన వాళ్లే అప్పుడు లేరని కేసీఆర్ చెప్పారు. 1974లో బచావత్ ట్రిబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించినా దాన్ని పట్టించుకున్నవారే లేరని ధ్వజమెత్తారు. పాలమూరు నుంచి ముంబయికి విస్తృతంగా వలసలు ఉండేవని, గోరటి వెంకన్న కూడా పాలమూరు వలసలపై పాట రాశారని కేసీఆర్ అన్నారు. సమైక్య రాష్ట్రంలోనే సమగ్రాభివృద్ధి పేరిట చంద్రబాబు సభలు పెట్టారన్నారు. జూరాల ప్రాజెక్టు కోసం పరిహారం డబ్బు చంద్రబాబు కట్టడం లేదని తన విమర్శలకు తట్టుకోలేక కర్ణాటకకు డబ్బు చెల్లించారన్నారు. తాను ఉద్యమం మొదలుపెట్టాక తొలిసారి జోగులాంబ గద్వాల పాదయాత్ర చేసినట్లు తెలిపారు. ఎంతో అధ్యయనం చేశాకే జోగులాంబ-గద్వాల పాదయాత్ర చేశామన్నారు. ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పాటైందని, తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు వెనుకకు నెట్టివేయబడ్డ రాష్ట్రమని పదే పదే చెప్పినట్లు గుర్తుచేశారు. ఆనాడు పాలమూరులో గంజి కేంద్రాలు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్న కేసీఆర్ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టుల పరిస్థితిపై పూర్తి అధ్యయనం చేశామన్నారు. తుమ్మిళ్ల లిఫ్ట్ పూర్తి చేసి ఆర్డీఎస్ ద్వారా జరిగిన నష్టం భర్తీ చేశామన్న కేసీఆర్ భూగర్భజలాల ద్వారా మరో లక్షన్నర ఎకరాల ఆయకట్టు వచ్చిందని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాకు 170 టీఎంసీలు తీసుకెళ్లాలన్నది బీఆర్ఎస్ సర్కారు వ్యూహమని, దానిలో భాగంగా చెరువుల లెక్కలు తీసి కేంద్రానికి సమర్పించామన్నారు. తాము పాలమూరు జిల్లాకు 90.81 టీఎంసీలు కేటాయించామన్నారు. పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80 టీఎంసీల గోదావరి నీరు వాడుకుంటోందని చెప్పారు. ఆ 80 టీఎంసీలు బచావత్ ట్రిబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఇస్తామని ఏపీ చెప్పిందని గుర్తుచేశారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటుండగా తెలంగాణకు రావాల్సిన 45 టీఎంసీలు పాలమూరుకు వాడుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తామని కేసీఆర్ తెలిపారు. భారీ బహిరంగ సభలు పెడుతున్నామని తాను సభలకు రానున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే తామైనా పూనుకోవాలి కదా అని అన్నారు ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చామన్న ఆయన మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని ఇక ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉంది? అని ప్రశ్నించారు. తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నట్లు కేసీఆర్ తెలిపారు. పాలమూరులో గ్రామగ్రామన డప్పుకొట్టి ఉద్యమించనున్నట్లు కేసీఆర్ చెప్పారు. తెలంగాణ కోసం ఎందాకైనా పోరాడతామని ఎలాంటి మొహమాటాలు ఉండవని స్పష్టం చేశారు. కళ్ల ముందే మోసం జరుగుతుంటే కేసీఆర్ ఎలా ఊరుకుంటాడు? అని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని, జంటనగరాల్లో పట్టపగలే హత్యలు జరుగుతున్నాయి అడిగే నాధుడేలేడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం రోజురోజుకూ విశ్వాసం కోల్పోతున్నారని చెప్పారు. చైనా తరహాలో ఫార్మా సిటీ కట్టాలని తాము భూమి సేకరించామని, 400 ఏళ్ల చరిత్రతో హైదరాబాద్ వైబ్రాంట్ సిటీ అయ్యిందన్నారు. హైదరాబాద్ నగరాన్ని దృష్టిలో పెట్టుకుని ఫార్మా సిటీ ప్లాన్ చేశామన్నారు ఫ్యూచర్ సిటీ పేరుతో జరిగేదంతా రియల్‌ఎస్టేట్ దందానే అని విమర్శలు గుప్పించారు. ఫార్మా సిటీ కోసమే వాడతామన్న నిబంధనతో భూసేకరణ చేశామన్నారు. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోంది? మేం ఇలాంటి చిల్లరపనులు చేయలేదని కేసీఆర్ తెలిపారు. బిజినెస్ మీటింగ్‌లకు ఆద్యుడు చంద్రబాబని, ఆయన మొదటిసారి సీఎం అయినప్పుడు విశాఖలో బిజినెస్ మీటింగ్ పెట్టారన్నారు. అప్పట్లో విశాఖ ఎంవోయూల్లో వంట మనుషులు సంతకాలు పెట్టారు, అవన్నీ నిజమైతే లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి కదా ప్రశ్నించారు. తాము బిజినెస్ మీటింగ్‌లు పెట్టలేదన్న కేసీఆర్ మంచి పాలసీలతోనే పెట్టుబడుదారుల్ని ఆకర్షించినట్లు తెలిపారు. గతంలో ఫాక్స్‌కాన్ కంపెనీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తే రూ.3,000 కోట్లు ఎదురు ఇస్తామని మహారాష్ట్ర తీసుకుపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేదని ఇక కోటీశ్వరులను ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. తాము భూముల ధరలు పెంచగలిగామని నాలుగు ఎకరాలు ఉన్నవాడు ధీమాగా ఉండేవాడని తెలిపారు.



## నదీ జలాలు, ప్రాజెక్టులపై ఇక ఉద్యమమే..

హైదరాబాద్(జనంసాక్షి):హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తనను దూషించడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అసహనం వ్యక్తం చేశారు. తాను చనిపోవాలని శాపాలు పెట్టడమే వారి విధానంగా అర్థమవుతుందని ఆక్షేపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్న ఆయన, పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసేదని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాము ఎక్కడా అహంకార వైఖరి ప్రదర్శించలేదని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఒక్క పాలసీని కూడా తేలేదన్నారు. హిల్ట్ పాలసీని మాత్రం రియల్ ఎస్టేట్ కోసమే తీసుకువచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు యూరియా రైతుల ఇంటికి, చేను వద్దకు వచ్చేదన్న కేసీఆర్, ఇప్పుడు ఏకంగా యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో నిలబడే దారుణమైన పరిస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలు ప్రకటించకపోగా, ఉన్న వాటిని ఆపేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గర్వంతో ఎగిరే కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని బీఆర్?ఎస్? హయాంలో అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని కేసీఆర్ గుర్తుచేశారు. ఆరోగ్య శ్రీ మొత్తాన్ని రూ. 2 లక్షలు ఉంటే రూ.5 లక్షలకు పెంచామన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని, కేసీఆర్ కిట్ లాంటి పథకాలను కూడా నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాచి రంపాన పెడుతోందని ధ్వజమెత్తారు. రైతులకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమన్న ఆయన మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్లు పాతాళంలో ఉన్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు, నల్గొండ జిల్లాలను అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పారు. 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వ పెద్దలు ఎందుకు పడావు పెట్టారు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని నిలదీశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ ఎంపీలు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించి ఉద్యమ కార్యాచరణ, రాష్ట్రంలో రైతుల సమస్యలు, ఇతర అంశాలపై చర్చలు జరుగినట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం పలు విషయాలపై మాజీ సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడనున్నారు.

## ఆరు గ్యారంటీలపై అడగరేం?

**- సోనియాకు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో స్వయంగా ప్రకటించిన 6 గ్యారంటీలు, మేనిఫెస్టో అమలు గురించి ఏనాడైనా తెలుసుకునేందుకు ప్రయత్నించారా? అని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కనీసం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సమయంలోనైనా వీటి అమలు గురించి ఆరా తీశారా? అంటూ ఓ బహిరంగ లేఖ రాశారు. "ఆనాడు ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టి.. మళ్లీ ఇప్పుడు విజన్ డాక్యుమెంట్ పేరిట కొత్త హామీలు ఇస్తున్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన గ్యారంటీలను గాలికొదిలేశారా? ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన 420 హామీలను మూసీ నదిలో కలిపేశారా? గాంధీభవన్‌లో పాతరేశారా? తెలంగాణ ప్రజలకు తెలియజేయాలి.ఇప్పటికైనా కొత్త ఊహలు, కొత్త ఆశలు, కొత్త హామీలు కల్పించే ముందు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. లేదంటే మీరు ప్రయోగించిన అభయహస్తమే ప్రజల ఆగ్రహం రూపంలో మీ పాలిట భస్మాసుర హస్తమై అధికారానికి దూరం చేస్తుంది. తెలంగాణ ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారు" అని కిషన్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

# నెక్స్ట్ తెలంగాణలోనే ఎస్ఐఆర్

సంఖ్యలో ఓటర్లు ఉన్న రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ꞉బూలపై ఉందని తెలిపారు. దేశంలో ఎన్నికల నిర్వహణ కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పనిచేస్తున్నారని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల యంత్రాంగమని పేర్కొన్నారు. బిహార్‌లో ఎన్నికలను 7 దేశాల నుంచి వచ్చిన 20 మంది ప్రతినిధులు పరిశీలించారని, అంతర్జాతీయంగా భారత ఎన్నికల వ్యవస్థకు గుర్తింపు లభించిందని చెప్పారు. ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత 7.5 కోట్ల ఓటర్లతో జాబితా విడుదల చేశామని, ఈ ప్రక్రియపై ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని తెలిపారు. ఎన్నికల అనంతరం రికౌంటింగ్ విషయంలో కూడా సున్నా ఫిర్యాదులే వచ్చాయని, దానికి కారణం సమర్థ పనితీరేనని ప్రశంసించారు. తెలంగాణలోఒక ꞉బూకి సగటున 930 మంది ఓటర్లు ఉన్నారని..ాఎఖీ సమయంలో చనిపోయిన వారి పేర్లు, డబుల్ ఓట్లు వంటి లోపాలు బయటపడతాయన్నారు. అలాంటి లోపాలను సరిచేయడానికే ాఎఖీ అవసరమని వివరించారు. దేశ రాజ్యాంగానికి అతిపెద్ద సైనికులు బూత్ లెవెల్ ఆఫీసర్లేనని.. ప్రస్తుతం దేశంలో 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోందని, భవిష్యత్తులో మిగతా రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో ాఎఖీను అందరం కలిసి విజయవంతం చేద్దాం అంటూ జ్ఞానేశ్ కుమార్ పిలుపునిచ్చారు.

# మహాలక్ష్మితో లాభాల్లోకి ఆర్టీసీ

ఉచిత ప్రయాణాలు జరగాయి. మహాలక్ష్మీ పథకం వల్ల మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలో పీఎఫ్ బకాయిలు రూ. 1400 కోట్లు ఉండగా.. ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ. 660 కోట్లకు తగ్గించినట్లు ఆయన చెప్పారు. అలాగే సీసీఎస్ బకాయిలు గతంలో రూ.600 కోట్లు ఉండగా ప్రజాప్రభుత్వం వచ్చాక.. రూ.373 కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కోసం సెంట్రల్ ఫర్ గుడ్ గుడ్ గవర్నెన్స్ తో ఒప్పందం చేసుకొని ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని అధికారులను బట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ కార్డులు తెలంగాణలోని ప్రతి మహిళకు చేరాలని అధికారులకు ఆయన సూచించారు.ఆర్టీసీలో పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ లో 2800 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని వీటికి చార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పీఎం ఈ -డ్రైవ్ కింద నిజామాబాద్ వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్, షూస్ పంపిణీ చేయాలని అందుకు సంబధించిన నిధులు విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశించారు. నాయి బ్రాహ్మణ, రజకకుల సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్తుకు సంబంధించిన బకాయిలు లేకుండా చూస్తూ నెల వారిగా ఎప్పటికప్పుడు విడుదల చేయాలని అధికారులు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.ప్రజాప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఒకేసారి వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసిందని చెప్పారు. గతంలో ఎంజేపిలో 327 గురుకులాలకు కేవలం 26 గురుకులాలకు మాత్రమే సొంత భవనాలున్నాయని చెప్పారు. ప్రజాప్రభుత్వం వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు కార్పొరేట్ తరహాలో భవనాలను నిర్మిస్తోందని అన్నారు. గురుకులాల స్కూల్ అద్దె కోసం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల కోసం రూ.152 కోట్లు విడుదల చేశారని చెప్పారు. గీత వృత్తిదారుల రక్షణకు ఇప్పటి వరకు 30 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టుల నియామకాలకు అనుమతి ఆర్థిక శాఖ నుంచి అనుమతి ఇవ్వాలన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా మార్చ్ 2026 వరకు 3233 కండక్టర్ పోస్టులు అవసరం ఉండగా తాత్కాలికంగా నియామకాలు జరపడంతో పాటు 50 శాతం రెగ్యులర్ నియామకాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. వాటితో పాటు చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పోస్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. అంతేకాక డ్రైవింగ్ లైసెన్స్ ల జారిలో ఉన్న ఇబ్బందులు తేలెత్తకుండా యూజర్ ఛార్జీలకు అనుమతి ఇవ్వాలని కోరారు. రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ పెంచడానికి కొత్త వాహనాలకు అనుమతి ఇవ్వాలని ,టాక్స్ కలెక్షన్ కోసం ట్యాబ్ లు మంజూరు చేయాలని కోరారు.



## ఉత్తరభారతంపై మంచుదుప్పటి

రోడ్లను మూసివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం కారణంగా పలు చోట్ల కొండ చరియలు విరిగిపడటంతో జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. రహదారిపై అడ్డంకులను తొలగించి రాకపోకలను పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మంచు తీవ్రత ఎక్కువయ్యే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శీతాకాల సంసిద్ధతపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో శనివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ హిమపాతాన్ని ఎదుర్కోవడానికి రోడ్ క్లియరెన్స్, నిరంతర విద్యుత్తు సరఫరా, తాగునీటి లభ్యత వంటి వాటిపై దృష్టి సారించినట్లు సీఎం పేర్కొన్నారు.

## అక్రమ వలసదారులకు కాంగ్రెస్ ఆశ్రయమిస్తోంది

మోదీ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపించారు.బంగ్లాదేశ్ వలసదారులకు అస్సాంలో ఆశ్రయం కల్పించడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవాలనే ఉద్దేశంతో ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజల గుర్తింపు, ఉనికి, ఆత్మగౌరవం గురించి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం పట్టింపు లేదని మండిపడ్డారు. "ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డుకునేందుకు కాంగ్రెస్ అడుగడుగునా ప్రయత్నిస్తోంది. నేనేం మంచి చేయాలనుకున్నా.. దానికి మోకాలడ్డుతోంది. ప్రజల గౌరవం, ఉనికిని కాపాడేందుకు భాజపా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు.


# హైకమాండ్ ఎలాంటి గందరగోళం సృష్టించలేదు

- కర్ణాటకలో నాయకత్వ మార్పు విషయంలో

**పార్టీ అధిష్టానంపై నిందలు వేయడం సరికాదు: ఖర్గే**



**బెంగుళూరు (జనంసాక్షి):**కర్ణాటకలో నాయకత్వ మార్పుపై గత కొన్ని రోజులుగా జోరుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై హైకమాండ్ ఎలాంటి గందరగోళం సృష్టించలేదని, స్థానిక స్థాయిలోనే సమస్య ఉందని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానంపై నిందలు వేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.కలబురగిలో విలేకరులతో మాట్లాడుతూ.. హై కమాండ్‌పై నిందలు వేయడం కంటే అంతర్గత వివాదాలకు స్థానిక నాయకులే బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల్లో తమ వల్లే పార్టీ విజయం సాధించిందని కొందరు ప్రకటించుకోవడంపై ఖర్గే సీరియస్ అయ్యారు. "పార్టీ నిర్మాణంలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం ఉంది. ఒక్కరి కృషి వల్లే జరగలేదు. కార్యకర్తలే మనకు మద్దతుగా నిలిచారు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. నాయకులు వ్యక్తిగతంగా గొప్పలు చెప్పుకోవడం మానేసి కార్యకర్తల సమష్టి కృషిని గుర్తించాలన్నారు. పార్టీ అధిష్టానాన్ని కలిసేందుకు డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఈ విషయంపై తనకు సమాచారం లేదన్నారు.సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల మధ్య అధికార పోరు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోవడంలో పార్టీ హైకమాండ్ తనకు మద్దతుగా నిలుస్తుందన్న విశ్వాసం ఉందని సిద్ధరామయ్య పేర్కొనడం, మరోవైపు డీకే కూడా ఢిల్లీ పర్యటనకు సిద్ధమైన వేళ ఖర్గే వ్యాఖ్యలు కీలక ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



## కూలిపోతున్న స్టార్‌లింక్ శాటిలైట్..!

- అదుపుతప్పి భూమివైపు దూసుకొస్తున్న ఉపగ్రహం
- వారం రోజుల్లోగా భూవాతావరణంలోకి వచ్చి కూలిపోయే అవకాశం

వాషింగ్టన్(జనంసాక్షి):ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ప్రాజెక్టులోని శాటిలైట్స్‌లో ఒకటి ఇటీవల అంతరిక్షం నుంచి అదుపుతప్పి భూమివైపు వస్తోంది. ఈ నెల 17వ తేదీన శాటిలైట్ 35956 భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. అది హఠాత్తుగా అక్కడి నుంచి కూలిపోవడం మొదలైంది. దానిపై నియంత్రణను స్పేస్‌ఎక్స్ కోల్పోయింది. ఆ తర్వాత ఆ సంస్థ దీనిపై వివరణ ఇచ్చింది. "హఠాత్తుగా ఉపగ్రహంలో సాంకేతిక లోపం తలెత్తి ప్రొపెల్షన్ ట్యాంక్‌లో గ్యాస్ అత్యంత శక్తిమంతంగా బయటకు వెలువడింది. దీంతో ఒక్కసారిగా అది నాలుగు కిలోమీటర్ల కిందకు దూసుకొచ్చింది. ఆ తర్వాత కొన్ని భాగాలు విడిపోయి మెల్లగా కదలడం మొదలుపెట్టాయి. వారం రోజుల్లోగా భూవాతావరణంలోకి వచ్చి కూలిపోవచ్చు" అని ఎక్స్‌లో పోస్టు చేసింది. శనివారం ఈ ఉపగ్రహ శకలాలు అమెరికాలోని అలాస్కా సమీపంలో గగనతలంలో ప్రయాణిస్తుండగా.. వెంటోర్‌టెక్ సంస్థకు చెందిన వరల్డ్‌వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి హైరిజల్యూషన్ చిత్రాలను తీసింది.ఈ ఉపగ్రహం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి లేదా భూమికి ఎటువంటి ముప్పు లేదని స్పేస్‌ఎక్స్ చెబుతోంది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ కంటే కిందే ఉందని వెల్లడించింది. అది లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో ఉండటంతో.. భూగురుత్వాకర్షణ శక్తి దానిని సులువుగా లాగేస్తుందని వెల్లడించింది. ఇవి వాతావరణ ఘర్షణతో కాలిపోయే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం స్టార్‌లింక్ ప్రాజెక్టు కింద 9,000 ఉపగ్రహాలను స్పేస్‌ఎక్స్ అంతరిక్షంలోకి పంపింది. దీంతో భూమిపై మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్‌ను సరఫరా చేయగలుగుతోంది. అమెరికాలోని నాసా, యూఎస్ స్పేస్‌ఫోర్స్‌తో సమన్వయం చేసుకొంటూ పనిచేస్తోంది.

# సోనియాను ప్రశ్నించే హక్కు బీజేపీ నాయకులకు లేదు

- హామీలపై చర్చకు సిద్ధమా..?
- కిషన్‌రెడ్డికి జగ్గారెడ్డి ఛాలెంజ్




హైదరాబాద్ (జనంసాక్షి) : సోనియా గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. తెలంగాణ, ఏపీలో మోదీ జీరో అని ఎద్దేవా చేశారు. మోదీ హామీలపై, కాంగ్రెస్ హామీలపై కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా..? అని ఛాలెంజ్ చేశారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాసిన లేఖపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియాకి లేఖ రాసిన కిషన్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీలపై ప్రధానికి ఎందుకు లేఖ రాయలేదు..? అని ప్రశ్నించారు. మోదీని ప్రశ్నించలేని కిషన్‌రెడ్డి లేఖకు వాల్యూ లేదని విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీకి అవకాశమిస్తే విదేశాల్లో ఉన్న నల్లధనం తెస్తామని మోదీ అన్నారని ప్రస్తావించారు. దేశంలో ఉన్న పేదలకు ఒక్కొక్కరికీ రూ. 15 లక్షలు ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారని .. 11 ఏళ్లు అయినా ఆయన ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీలో మోదీ జీరో అని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏం చేసిందో తాను చెబుతానని అన్నారు. సోనియా గాంధీ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు రూ.2500 ఇస్తామన్న హామీ త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. రైతు భరోసాలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. వరి పంటకు రూ.500లు బోనస్ ఇస్తున్నామని.. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇచ్చే పథకం ప్రాసెస్‌లో ఉందని చెప్పుకొచ్చారు. మోదీ చెప్పిన రెండు హామీల్లో 11 ఏళ్లు గడిచినా ఇంకా దిక్కు లేదని మండిపడ్డారు. మోదీ హామీలపై, కాంగ్రెస్ హామీలపై కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా? అని ఛాలెంజ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల నాయకత్వంలో ఇచ్చిన 13 హామీల్లో 10 హామీలు పూర్తి చేశామని స్పష్టం చేశారు. వంద రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామన్న మోదీ 11 ఏళ్లు గడిచినా ఎందుకు చేయలేదని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# 10 లక్షల మంది ఉన్నా.. రాజ్యాంగపు హక్కులు దక్కడం లేదు

- షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ ఆవేదన
- షియా ముస్లింలకు ఎమ్మెల్సీతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్
- సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల సానుకూలంగా వచ్చినట్టు వెల్లడి




ఖైరతాబాద్ (జనంసాక్షి) : సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షియా ముస్లింలకు గవర్నర్ కోటా (సామాజిక సేవ)లో ఎమ్మెల్సీ పదవితో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని షియా ముస్లిం కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఆదివారం లక్డీకాపూల్‌లోని సంస్థ కార్యాలయంలో షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించింది. ఇందులో సుప్రీంకోర్టు మే 26న, రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 11న ఇచ్చిన తీర్పుల ప్రతులను చూపుతూ తమకు న్యాయం చేయాలని కోరారు. సంస్థ చైర్మన్, డైరెక్టర్ షబ్బీర్ అలీ మీర్జా, జాతీయ అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ అభ్యర్థి మహ్మద్ అలీ హైదర్‌లు మాట్లాడుతూ.. తెలంగాణలో పదిన్నర లక్షల మంది షియా ముస్లింలు ఉన్నా.. రాజ్యాంగపరంగా తమకు రావాల్సిన హక్కులు దక్కడం లేదన్నారు. గవర్నర్ కోటా (సామాజిక సేవ)లో తమకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలంటూ ఆర్టికల్ 171 (5) కింద అర్హత కలిగిన అభ్యర్థి దరఖాస్తు చేసినా దానిని నిర్లక్ష్యం చేయడంపై తాము హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించగా.. తమకు అనుకూలంగా రెండు న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చాయన్నారు. ఇవి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికీ ఆదేశాలు అందాయని పేర్కొ న్నారు. తమకు న్యాయం చేయాలని రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించగా.. అక్కడినుంచి సైతం రాష్ట్ర ముఖ్య కార్యదర్శికి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించారని తెలిపారు. ఇదే విషయమై తాము రాష్ట్ర గవర్నర్‌ను ఓమారు కలిశామని, తీర్పు ప్రతులతో మరోమారు కలవనున్నామని తెలిపారు. తమ వర్గానికి అవసరం మేరకు శ్మశాన స్థలాలు లేవని, ప్రత్యేక తమకు విద్యాసంస్థలు, హాస్టళ్లు, సంక్షేమ సహాయం, రక్షణ, కర్బలా హౌజ్‌లు, గ్రంథాలయాలు, వారసత్వ ఆస్తుల పరిరక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం తమ వర్గానికి ఎమ్మెల్సీ పదవితో పాటు సౌకర్యాలను కల్పించాలని లేనట్లయితే కోర్టు ధిక్కరణ కింద కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు సయ్యద్ అబిద్ హుస్సేన్, సీఈవో సయ్యద్ షకీల్ హైదర్, జాతీయ కన్వీనర్ సయ్యద్ హైదర్ రజానవ్వి, జాతీయ కార్యదర్శి సయ్యద్ అహమ్మద్ హుస్సేన్, జాతీయ సహాయ కార్యదర్శి అస్కరి హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ అసఘర్ అలీ ఖాన్, పీఆర్ఓ అక్బర్ అలీ మిర్జా తదితరులు పాల్గొన్నారు.

# నా దృష్టిలో వారే గొప్ప దౌత్యవేత్తలు: జైశంకర్



హైదరాబాద్ (జనంసాక్షి) : భారత దేశ సంస్కృతీ సంప్రదాయాలు, పాలనాపరమైన విధానాలు, రాజకీయాల గురించి విదేశాంగ మంత్రి జై శంకర్ పుణెలోని పుస్తక మహోత్సవంలో మాట్లాడారు. దౌత్యవేత్తల విధుల గురించి మాట్లాడుతూ.. తన దృష్టిలో శ్రీకృష్ణుడు, హనుమంతుడు గొప్ప దౌత్యవేత్తలని పేర్కొన్నారు. భారత్‌కు వ్యూహాత్మక రాజకీయాలు, రాజ్యనిర్వహణ తెలియవని అనేకమంది విదేశీ రచయితలు పుస్తకాలలో రాసిన వ్యాఖ్యలను పదే పదే చదివి విసిగిపోయానని అన్నారు. మనమంతా సంస్కృతీ, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాటిస్తూ పెరిగామన్నారు. వాటి గురించి విదేశీయులకు తెలియవు కాబట్టి.. ఎన్నో ఏళ్లుగా భారత్ పాటిస్తున్న రాజనీతిని ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నట్లు తెలిపారు. "రామాయణంలోని ప్రజా పాలన, సంక్లిష్ట పరిస్థితులు, రాజకీయ వ్యూహాలు మన పరిపాలనా విధానాలను తెలియజేస్తాయి. ఆ సమయంలో హనుమంతుడు దౌత్యవేత్తగా తన విధులను ఎంతో చక్కగా నిర్వహించాడు. సీతకు సంబంధించిన సమాచారం తీసుకురమ్మని ఓ పనివిరీద లంకకు పంపితే.. అక్కడికి వెళ్లి పది పనులు చేసుకువచ్చాడు. సీతలో మనోధైర్యాన్ని, రావణుడిలో భయాన్ని నింపాడు. అదే విధంగా మహాభారతంలో శ్రీకృష్ణుడు కూడా కౌరవులు, పాండవుల మధ్య సంధి కోసం ప్రయత్నించాడు. యుద్ధంలో ధర్మం వైపు నిలబడ్డాడు. అంతకంటే గొప్ప దౌత్యవేత్తలను మనం ఇంకెక్కడ చూడగలం. వారిని ఆదర్శంగా తీసుకొని నేను కూడా ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు వెళ్తున్నాను' అని జైశంకర్ అన్నారు.

# బుక్ ఫెయిర్ లావాదేవీల రికార్డులేవీ అప్పగించలేదు!

- గత కార్యవర్గ కమిటీ బాధ్యుల లావాదేవీలపై అనుమానాలున్నాయి
- తప్పుడు చర్యలపై వివరణ అడిగినందుకే కోయ చంద్రమోహన్ ఆరోపణలు
- చంద్రమోహన్, జూలూరి గౌరీశంకర్, రాజేశ్వరరావుల సభ్యత్వాలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం
- వివరాలు వెల్లడించిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రతినిధులు



హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) : బుక్ ఫెయిర్ సొసైటీ ఆర్థిక లావాదేవీలను వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకున్న కొంతమంది.. ప్రస్తుత కార్యవర్గంపై అర్థరహిత ఆరోపణలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రతినిధులు తెలిపారు. గతంలో జరిపిన లావాదేవీలకు సంబంధించిన రికార్డులేవీ తమకు అప్పగించలేదన్నారు. ఆదివారం బుక్ ఫెయిర్ వీఐపీ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకుబ్, జనరల్ సెక్రటరీ ఆర్ వాసు, ఉపాధ్యక్షుడు బాల్ రెడ్డి మాట్లాడారు. 2014 నుంచి 2022 వరకు కొనసాగిన గత కార్యవర్గం హయాంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపు విషయాలను ఈ సందర్భంగా వెల్లడించారు. 1986 నుంచి కాచీగూడలోని బీఓఐలో అధికారిక ఖాతా ఉండగా.. రిజిస్ట్రేషన్ లేకుండానే 2021లో ఐసీఐసీఐ బ్యాంకులో, 2016లో ఎస్‌బీఐలో కొత్త ఖాతాలు ఎందుకు తెరవాల్సి వచ్చిందని ప్రశ్నించారు. 'ఎస్‌బీఐ ఖాతా నుంచి 2018లో ఒక కన్వెన్షన్ సెంటర్‌కు సుమారు రూ. 11.50 లక్షలు చెల్లించడం వెనుక ఆంతర్యం ఏమిటి? 2017 మార్చి నెలలో కేవలం 15 రోజుల్లోనే రూ. 2.30 లక్షల నగదును ఎందుకు ఉపసంహరించారు? గతంలో నిర్వహించిన 8 ప్రదర్శనలకు సంబంధించి ఫుడ్ స్టాల్స్, టికెట్ల విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం బ్యాంకు ఖాతాల్లో ఎందుకు జమ కాలేదు?' అని నిలదీశారు. సంస్థకు అధికారిక బ్యాంక్ ఖాతా ఉండగా, 'ది హైదరాబాద్ బుక్ ఫెయిర్' పేరిట రిజిస్ట్రేషన్ లేని మరో అకౌంట్‌ను తెరిచి నిధులు దారిమళ్లించారని పేర్కొన్నారు. ఎస్‌బీఐ ఖాతా నుంచి ఒక కన్వెన్షన్ సెంటర్‌కు రూ. 32 లక్షలు బదలాయించారని, రూ. 10 లక్షల నగదు విత్ డ్రా చేశారని ఆధారాలతో సహా వెల్లడించారు. జిల్లాల్లో జరిగిన ప్రదర్శనలకు ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయం, టికెట్లు, ఫుడ్ కోర్టుల ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడా బ్యాంకులో జమ కాలేదని ఆరోపించారు.

### నోటీసులిచ్చినా స్పందన కరువు

నిధుల దుర్వినియోగంపై మూడుసార్లు నోటీసులు ఇచ్చినా గత బాధ్యులు స్పందించలేదని నూతన కమిటీ తెలిపింది. దీంతో వారి సభ్యత్వాలను తాత్కాలికంగా రద్దు చేసి, 'బ్లాక్ లిస్ట్'లో ఉంచినట్లు ప్రకటించారు. పదేళ్లుగా ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయలేదని, అసలు క్యాష్ బుక్, వోచర్లు కూడా అప్పగించలేదని మండిపడ్డారు. జిల్లాల్లో ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయం బ్యాంకు రికార్డుల్లో కనిపించడం లేదని, కొత్త కార్యదర్శి ఎన్నికైనా పాతవారే సిగ్నేటరీలుగా కొనసాగడం తీవ్రమైన ఆర్థిక నేరం కిందకే వస్తుందని వారు పేర్కొన్నారు. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ నుంచి తప్పుకున్నాక కూడా కోయ చంద్రమోహన్ కార్యదర్శిగా కొనసాగడం నియమావళికి విరుద్ధమని స్పష్టం చేశారు. బుక్ ఫెయిర్ కార్యాలయాన్ని సొంత అవసరాలకు వాడుకోవడంపై మండిపడ్డారు. ఈ అక్రమాలపై వివరణ ఇవ్వాలని గత కమిటీ బాధ్యులైన జూలూరి గౌరీశంకర్, కోయ చంద్రమోహన్, పి. రాజేశ్వరరావులకు మూడుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని కమిటీ తెలిపింది. ఈ నేపథ్యంలో వారి సభ్యత్వాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, రాబోయే బుక్ ఫెయిర్లలో వారు పాల్గొనకుండా జనరల్ బాడీ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వివరణ ఇవ్వాల్సింది పోయి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుత కమిటీపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్‌బీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లో వైన్ షాప్ మూసేయ్యాలె

- భారీ ర్యాలీతో నిరసన చేపట్టిన కాలనీ వాసులు
- వైన్ షాప్ దగ్గర మహాధర్నా.. ఉద్రిక్తం
- వైన్ షాపు ఎత్తేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరిక





ఉప్పల్ (జనంసాక్షి) : నివాస ప్రాంతాల మధ్య, దేవాలయాల చెంత వైన్ షాపులేంటంటూ ఉప్పల్ భగాయత్ వాసులు ప్రభుత్వాన్ని నిలదీశారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో, ఆదివారం వందలాది మంది స్థానికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. గుడి, బడి, ఇళ్లు ఉన్న చోట వైన్ షాపుకు అనుమతులు ఎలా ఇస్తారని అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తూ భారీ ర్యాలీ, మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకల మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ, హర్షం అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వైన్ షాపును ఇక్కడి నుంచి శాశ్వతంగా తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధ ృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనవాసాల మధ్య వైన్ షాపులు పెట్టడం సరికాదన్నారు. ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ప్రజలను కాదని.. వైన్ షాపు తెరిచి ఉంచడంతో ఉద్రిక్తత నెలకొంది. స్థానికులు ఆగ్రహంతో షాపు వైపు వెళ్లడంతో పోలీసులు వారిని అడ్డుకుని, శాంతిభద్రతల ద ృష్ట్యా షాపును మూసివేయించారు. మందుబాబుల వల్ల తాము పడుతున్న ఇబ్బందులను మహిళలు ఏకరువు పెట్టారు. నిరసనలో అసోసియేషన్ నేతలు సందీప్, గణేశ్, గంద్ర నవీన్, డాక్టర్ సందీప్ రెడ్డి, రాము, మంజుల, చంద్రశేఖర్‌రెడ్డి, రాజలింగం, వినోద్, గాయత్రి, స్వప్న, మాధవి, భాగ్య, కీర్తన, శ్రీహరి, అర్జున్‌రెడ్డి, ధర్మారెడ్డి, హన్మంతరెడ్డి, జితేందర్‌రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# అనుభవాలు-గుణపాఠాలు పుస్తకావిష్కరణ



హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని ఎస్వీకేలో వంద సంవత్సరాల భారత కమ్యూనిస్ట్ ఉద్యమం 'అనుభవాలు – గుణ పాఠాలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత, భారత విప్లవోద్యమా నిర్మాత కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వర్ రావు అనుచరులు కామ్రేడ్ సత్యనారాయణ రెడ్డి, విప్లవ కవి నిఖిలేశ్వర్, డీవీ అధ్యయన కేంద్రం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పాపారావు, మెల్నాటి భద్రయ్య, విప్లవ అభిమానులు గడ్డం సదానందం, జెరిపోతుల ఉపేందర్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, కోటేశ్వర్రావు, తెలంగాణ యువజన సంఘవ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు దాసరి శాశంకర్, వీరబోయిన శ్రీను, జక్కుల నరసింహ తదితరులతో కలిసి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యంపై దృష్టి సారించాలి

- ఆసుపత్రి వార్డుల్లో ఆహారం తింటే కఠిన చర్యలు
- ఆసుపత్రి సిబ్బంది, రోగుల సహాయకులకు నిర్దేశిత ప్రదేశాలలో బోజన వసతి
- పారిశుధ్యం పర్యవేక్షణకు 'ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్' విధానం
- ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్దిష్టమైన విధానాల అమలుకు డీఎంఈ మార్గదర్శకాలు

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సురక్షితమైన, స్వస్థత చేకూర్చే 'పవిత్ర నిలయాలు'గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ అదేశాల మేరకు అన్ని ప్రభుత్వ అసుపత్రులలో పారిశుధ్యం, భద్రత, ముఖ్యంగా ఎలుకలు, కీటకాల నియంత్రణ కోసం 'ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్' విధానాన్ని మరింత పటిష్టం చేస్తూ వైద్య విద్య డైరెక్టర్ డా. నరేంద్ర కుమార్ తాజాగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో ఎలుకల సమస్యను పూర్తిగా అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ఎలుకల సమస్య తలెత్తడానికి ప్రధాన కారణం నిర్దేశించిన ప్రదేశాల్లో కాకుండా వార్డుల వద్దే ఆహారం వండటం, నిల్వ చేయడం, భుజించడమేనని అధికారులు గుర్తించారు. రోగుల సహాయకులు మిగిలి పోయిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం, తెరిచి ఉన్న మురుగు కాలువలు ఎలుకల పెరుగుదలకు కారణమవుతున్నాయి. అసుపత్రులలో పారిశుధ్యం పై ప్రభుత్వం ఈ క్రింది కఠిన నిబంధనలను అమలులోకి తెచ్చింది.

### ప్రభుత్వం చేపడుతున్న కఠిన చర్యలు

**పకడ్బందీగా సీలింగ్:** ఆసుపత్రి భవనాల పగుళ్లు, రంధ్రాలను పటిష్టమైన మెటీరియల్‌తో మూసివేయాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, లేబర్ రూమ్‌లలో ఎటువంటి ఖాళీలు లేకుండా చర్యలను చేపట్టాలని సూచించారు.

**ఇనుప జాలీల ఏర్పాటు:** కిటికీలు, వెంటిలేటర్లు, డ్రైనేజీ పైపులు మరియు సర్వీస్ డక్ట్‌లకు నాణ్యమైన ఇనుప జాలీలను అమర్చాలని అసుపత్రుల భాద్యులను సూచనలు జారి చేశారు.

**వార్డుల్లో భోజనం నిషిద్ధం:** వార్డుల్లో రోగుల సహాయకులు ఆహారం వండుకోవడాన్ని, తినడాన్ని కఠినంగా నిషేధిస్తూ . భోజనాలను కేవలం నిర్దేశించిన ప్రదేశాలలో పరిమితం చేయాలని నిబందనలను కఠిన తరం చేశారు.

**వ్యర్థాల నిర్వహణ:** అన్ని వార్డులలో మూత ఉన్న చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని డిఎమ్ ఈ ఆదేశించారు.

**అవగాహన కార్యక్రమాలు:** ఆసుపత్రిలో పారిశుధ్యం పాటించేలా బహుభాషా సూచికలు, మైకుల ద్వారా రోగులకు, వారి సహాయకులకు నిరంతరం అవగాహన కల్పించాలని కోరారు.

**ఎరలు, బోన్లు:** లైసెన్స్ పొందిన ఏజెన్సీల ద్వారా నిర్ణీత కాలవ్యవధులలో ఎరలు వేయడం, బోన్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు నిరంతరం కొనసాగాలని సూచించారు.

### నిరంతర పర్యవేక్షణ - జవాబుదారీతనం

ప్రతి ఆసుపత్రిలో 'హాస్పిటల్ ఇనెక్షన్ కంట్రోల్ కమిటీ' చర్యలను పర్యవేక్షిస్తూ 'పెస్ట్ కంట్రోల్ లాగ్‌బుక్'ను నిర్వహించాలన్నారు. పారిశుధ్య సిబ్బంది ఎలుకల ఉనికిని గుర్తిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు నివేదిస్తారు. అత్యంత కీలక విభాగాలైన ఐసీయూలు, ల్యాబ్‌లు, వంటశాలల బాధ్యతను ఆయా యూనిట్ హెడ్లు, సూపరింటెండెంట్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి నెలా నిర్వహించే హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాల్లో పారిశుధ్యం పై పురోగతి సమీక్షాలని నిర్దేశించారు. రోగుల ఆరోగ్య భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు వైద్య విద్య డైరెక్టర్ డా. నరేంద్ర కుమార్ చర్యలు చేపట్టుతున్నామన్నారు.

# తెలంగాణ మహిళ విభాగానికి ఉత్తమ అవార్డు అందజేత



హైదరాబాద్ (జనంసాక్షి) : ఐవీఎఫ్ మహిళా విభాగంలో అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఐవీఎఫ్ తెలంగాణ విభాగానికి అవార్డ్ వచ్చింది. ఈ అవార్డ్ అయోధ్యలో ముఖ్య అతిథి చంపత్ రాయ్ ప్రధాన కార్యదర్శి, రామ మందిరం, అయోధ్య ఉత్తరప్రదేశ్ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్, ఐవీఎఫ్ నేషనల్ జాతీయ ప్రెసిడెంట్ డాక్టర్ అశోక్ అగర్వాల్ చేతుల మీదుగా ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న ఐవీఎఫ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు చంద భాగ్య లక్ష్మికి అవార్డ్ అందజేశారు. ఎంతో మంది పోటీ పడ్డ గాని తెలంగాణ మహిళ విభాగం చేస్తున్న సేవలకు గుర్తింపుగా అవార్డ్ వచ్చింది. మహిళ దినోత్సవ వేడుకలు అంగరా వైబవంగా చేశారు. ఈ కార్యక్రమంలో డా. నీరజ్ బోరా శాసనసభ్యులు (ఎమ్మెల్యే), ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వేద్ ప్రకాష్ గుప్తా శాసనసభ్యులు (ఎమ్మెల్యే), అయోధ్య అనుపమ జైస్వాల్ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) శ్యామ్ జాజూ సీనియర్ నాయకులు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త, ఐవీఎఫ్ అడ్వైజరీ ముత్యాల సత్తయ్య, పుర్షోత్తం , సుధాకర్ , పబ్బ స్వప్న,మణిమాల ఐవీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాదె ఇన్నారెడ్డి అక్రమ అరెస్టుకు ఖండన

హైదరాబాద్ (జనంసాక్షి) : భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త గాదె ఇన్నారెడ్డిపై ఎన్ఐఏ పోలీసులు అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయడాన్ని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక కన్వీనర్ సాంబమూర్తి తీవ్రంగా ఖండించారు. కామ్రేడ్ కట్టా రామచంద్రా రెడ్డి అంత్య క్రియల సందర్భంగా ఇన్నయ్య మాట్లాడిన మాటల ఆధారంగా ఆయనపై కేసు బనాయించడం అప్రజాస్వామికమన్నారు. కట్టా రామచంద్రా రెడ్డిది ఎన్ కౌంటర్ కాదని, అతన్ని పట్టుకొని హత్య చేశారనే అనుమానాలను ఇన్నయ్య వ్యక్తం చేశారని, ఇలాంటి ఫేక్ ఎన్ కౌంటర్ల తీరును ఇన్నయ్య తీవ్రంగా ఖండించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడిన మాటల ఆధారంగా క్రూరమైన, రాజ్యాంగ విరుద్దమైన ఉపా కేసు బనాయించడం బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు చేసిన కుట్ర అని, ఇది భావప్రకటనా స్వేచ్ఛ అనే హక్కును కాలరాయడమేనని, ఇన్నయ్య నడుపుతున్న మన ఇల్లు అనే అనాధాశ్రమంలోకి పదుల సంఖ్యలో పోలీసులు ప్రవేశించడం, ఆశ్రమం చుట్టూ పోలీసులను మోహరించడం, ఆశ్రమంలో ఉన్న పిల్లలను, గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రతి ఒక్కరూ ఖండిచాల్సిన చర్య అని తెలిపారు. ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలని, ఇన్నయ్య అరెస్టును వ్యతిరేకించాలని కోరారు. ఆయన విడుదలకై రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గాదె ఇన్నయ్య అరెస్టు అక్రమం

- బేషరతుగా విడుదల చేయాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం డిమాండ్

హైదరాబాద్ (జనంసాక్షి) : జఫర్‌గడ్‌లోని మా ఇల్లు ఆశ్రమం నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పోలీసులు వందలాది మంది అనాథ పిల్లల సమక్షంలో గాదె ఇన్నయ్యను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పౌరహక్కుల సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణ రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మీద నమోదు చేసిన ఉపా చట్టం సెక్షన్లను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. దిక్కుమొక్కూ లేని అనాథ పిల్లలను తీసుకొచ్చి, అన్నంపెట్టి చదవిస్తున్న ఇన్నయ్యను జైలుకు పంపడం వల్ల వందలాది మంది పిల్లలు మళ్లీ అనాథలుగా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆ పిల్లలందరూ కన్నీరుమున్నీరవుతున్నట్లు తెలిపారు. భారత్ బచావో సంస్థ ద్వారా భారత దేశాన్ని, దాని మౌలిక సాంప్రదాయక వ్యవహారాలను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న ఆయనను అరెస్ట్ చేయడం భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించినట్టేనని, ప్రత్యామ్నాయ అభిప్రాయాలకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీని తుదముట్టించాం అన్న సందర్భంలో దానికి మద్దతు ఇస్తున్నారనడం అర్థరహితమని, కేవలం ఇన్నయ్య ద్వారా ప్రజలు మావోయిస్టులు అవుతారని చెప్పడం సత్యదూరమని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు కోర్టులో నిలబడలేవని, కానీ వ్యక్తి స్వేచ్ఛ హరించబడుతోందని తెలిపారు. ప్రజలు, మేధావులు, కవులు, రచయితలు ఇన్నయ్య అరెస్టును ఖండించాలని వారు కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22 డిసెంబర్ 2025

# కలిపేసుకోండి..కలిపేసుకోండి ముమ్ముందు కుదరదుగా!

సర్పంచులుగా తమ పార్టీ వారంటే తమ పార్టీ వారే ఎక్కువగా గెలిచారని ప్రధాన పార్టీలు భలె లెక్కలు చెబుతున్నాయి. ఎవరికి వారు పంచాయతీలను తమ ఖాతాల్లో స్వేచ్ఛగా కలిపేసుకుంటున్నారు. ఎటొచ్చీ పార్టీ రహిత, పార్టీ సింబల్ లేని ఎలక్షన్లు కావడం ఆయా పార్టీలకు ఈ రకంగా అడ్వాంటేజ్ అవుతోంది. అదే ముమ్ముందు వచ్చే మునిసిపల్, పరిషత్, కార్పొరేషన్ ఎన్నికల్లో అలా కుదరదు కదా. ఏమున్నా ఇపుడే!



తెలంగాణలో గ్రామ పంచాయతీ ఫలితాలపై తమకు తాముగా ప్రధాన పార్టీలన్నీ సంతృప్తిగా ఉండడం విశేషం. రాష్ట్రంలో ఎవరికి వారు తమ పార్టీలు కళకళలాడుతున్నట్టు ఆనంద డోలికల్లో మునిగి తేలుతున్నారు. మూడు విడతల్లో ఒక కోటి 25 లక్షల 23 వేల 137 మంది ఓటర్లు మొత్తంగా 85.30 శాతం పోలింగ్ తో ఈ రకంగా ముఖ్య పార్టీలను పరమానందభరితం చేశారన్నమాట! కామ్రేడ్ల వామపక్షాలూ డబుల్ డిజిట్లతో షైనింగ్ లో ఉన్నాయి. రూలింగ్, అపోజిషన్ లీడింగ్ పార్టీలన్నీ తమ తమ పార్టీల సర్పంచులకు ఎక్కడికక్కడ త్వరత్వరగా సన్మానం, సత్కారం చేయడానికి ఆసక్తి చూపుతుండడం ఈసారి మరో ప్రత్యేకత.

రాష్ట్రంలో 94 అసెంబ్లీ సెగ్మెంట్లలో సర్పంచ్ ఎన్నికలకుగాను 87 నియోజకవర్గాల్లో మెజారిటీ ఊళ్ళు కాంగ్రెస్ కు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి గర్వంగా చెప్పారు. భారత రాష్ట్ర సమితి పంచాయతీ ఎలక్షన్లలో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృఢంగా ప్రకటించారు. నగరాల్లోనే కాదు, గ్రామాల్లోనూ గెలిచామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గట్టిగా పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతి ముస్తాబాద్ లో తమ పార్టీ సీనియర్ నాయకుడు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి వంటి కమలనాథుల విజయమే రాంచందర్ రావు స్టేట్మెంట్ కు బేస్ గా విదితం అవుతోంది. ఎటువంటి ప్రలోభాల కాలుష్యం లేకుండా వెంకటేశ్వర్ రెడ్డి పోటీ, ప్రచారం ఆదర్శప్రాయంగా స్వచ్ఛమై నిలిచిందనే పేరు ఇక్కడ సందర్భోచితం. ఈ విధంగా మూడు పార్టీల రాష్ట్ర దిగ్గజాలూ సంతృప్తిని పోటాపోటీగా వ్యక్తం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేనా! రాబోయే శాసనసభ ఎన్నికలతోనూ పంచాయతీ ఫలితాలను ముడిపెడుతూ, తమ పార్టీ ప్రభుత్వాలే ఏర్పడతాయంటూ ఎవరికివారు డబుల్ ఆశ్చర్యాన్ని జనింపజేస్తున్నారు. మన వద్ద 12,702 జీపీలకు ఎన్నికలు(1205 ఏకగ్రీవం కలిపి) జరగ్గా, 7.527 చోట్ల కాంగ్రెస్ బలపరిచిన వారు సర్పంచులు అయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గణాంకాలను వెల్లడించారు. రెబల్స్ తో జత చేస్తే ఆ లెక్క 8.335తో 66 శాతం పంచాయతీలు హస్తం ఖాతాలో పడ్డాయని సీఎం తేల్చారు. కాదు, కాంగ్రెస్ ఆటానా(50 శాతం) లోపేనని గులాబీ నేత హరీష్ రావు తేల్చి చెబుతున్నారు. సీఎం చెబుతున్న 66 శాతం నిజమైతే, ఆ 10 మంది ఎమ్మెల్యేల సెగ్మెంట్లలో ఉప ఎన్నికలకు రావాలని కేటీఆర్ సిరిసిల్లలో సవాలు చేయగా, విప్ ఆది శ్రీనివాస్ కూడా ఫలితాలు చెబుతూనే ఉన్నాయి కదాని అంతే ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల సెగ్మెంట్ లో రామన్న(కేటీఆర్), సిద్దిపేట జిల్లా సిద్దిపేట నియోజకవర్గంలో (టీహెచ్ఆర్)హరీష్ రావు సింహభాగం గెలుపుతో సర్పంచ్ ఫలితాలపై సంతృప్తిగా ఉన్నారు. ఈ ఉభయుల సెగ్మెంట్లలో మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులే విజేతలైనట్టు ముఖ్యమంత్రి ఒక దశలో ఫ్లోలో ప్రస్తావించడాన్ని గులాబీ యంత్రాంగం లౌక్యంగా పబ్లిసిటీ చేసుకుంటోంది!

**కొసమెరుపు** : రాజకీయ పార్టీల సింబల్ లేకుండా పంచాయతీ ఎలక్షన్లు జరుగుతాయి కాబట్టి గణాంకాలను ఎవరికి వారు తమకు అనుకూలంగా చెప్పుకొంటున్నారు. వచ్చే మునిసిపల్, పరిషత్ ఎన్నికల్లోనైతే అలా కుదురదు. ఉన్నది ఉన్నట్టు అంగీకరించాల్సిందే. ఎందుకంటే, పొలిటికల్ పార్టీల గుర్తులపైనే ఆ ఎలక్షన్లు ఉంటాయి, రికార్డుల్లో నమోదు అవుతాయి కాబట్టి!



ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
హైదరాబాద్, 9440850384

## సృష్టి కర్తలు

శరీర అందాన్ని చూసి మురియకు
మనసును ప్రక్షాళన చేయడం
మరువకు
సాటి వారిని వింతగా చూడకు
నీ నడతలో హద్దును దాటి చనకు

గర్వముతో నోట మాటలు జారకు
ఆ తరువాత లోకులచే బేజారవకు
సంపదలే పెంపుదలగా భావించకు

పెరుగుట విరుగుట ధ్యాసను కోల్పోకు
భహుళ అంతస్తుల కని కృంగకు
నీకు నీవే చులకనకు గురికాకు
వెన్నెల అమావాస్య ఒకే రక్తపు బిడ్డలు
కష్టసుఖాలే మనిషి మనుగడకు
పునాదులు

తీపి చేదుల పండగ సంధడిని
గురుతెరుగు
ఉప్పు కారం ప్రాణికోటి జీవన పరుగు
నలుపు తెలుపు సృష్టి కలయిక వెలుగు

ప్రకృతి వికృతుల నిజరూప మెరుగు
నింగి నేల జీవజాలపు సాక్షులు
అమ్మ నాన్నలే ప్రత్యక్ష దైవాలు
తలుకు బెలుకులు క్షణ బొంగురాలు
ఆలు మగలే సృష్టి కర్తలు

రచన
నమిలకొండ నాగేశ్వర్ రావు
మేడ్చల్
8688553470


# అసమాన గణిత శాస్త్రజ్ఞుడు రామానుజుడు

*ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. గత సహస్రాబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణితశాస్త్ర సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన అత్యుత్తమ అ'గణిత' మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం. అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887ఏప్రిల్ 26, 1920) భారత దేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. ఇతడికి పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించాడు.*

కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టకపోవడంతో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చేరాడు. అక్కడ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై రామానుజన్ విశేష పరిశోధనలు చేశారు.

1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నప్పుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేశారు. రామానుజన్ అనారోగ్యంతో హాస్పిటల్లో వున్నపుడు, హార్డీ ఆయనను పలుకరించటానికి వెళ్లి మాటల మధ్యలో తాను వచ్చిన కారు నంబరు 1729, దాని ప్రత్యేకత ఏమైనా ఉన్నదా ? అని అడిగారు. అందుకు రామానుజన్ తడుముకోకుండా ఆ సంఖ్య ఎంతో చక్కని సంఖ్య అని, ఎందుకంటే రెండు విధాలుగా రెండు ఘనముల మొత్తముగా వ్రాయబడే సంఖ్యా సమితిలో అతి చిన్నసంఖ్య అని తెల్పారు. (1729 = 1గీ3 ం 12గీ3 = 9గీ3 ం 10గీ3 ). ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి నిదర్శనం.

మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి,




ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వాడు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

15ఏళ్ళకే రామానుజన్‌లోని తెలివితేటలను ప్రపంచానికి చాటడానికి దోహదం చేసిన గ్రంథం జార్జ్ స్కూచ్‌సిడ్జ్‌కార్ రాసిన 'సినాప్సిస్'. అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్దపెద్ద ప్రొఫెసర్‌లు సైతం అర్థం చేసుకోలేకపోయిన ఈ సిద్ధాంతాలను, సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. 3,500 గణిత ఫలితాలను సమీకరించిన రికార్డును సొంతం చేసుకున్న మేధావి.

1903లో మద్రాసు విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది. లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజం తండ్రి ఆయనకు పెళ్ళి చేశాడు. సంసారం గడవటం కోసం 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా చేరాడు. చిత్తు కాగితాలను కూడా బహుజాగ్రత్తగా వాడుకుంటూ గణితమే లోకంగా బతికేవాడు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వవిద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా.వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్యర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డీ (1877-1947)కి పంపారు.

ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించాడు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. 33 ఏళ్ళకే ఆయన 1926, ఏప్రిల్ 26న మరణించాడు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండో భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కాడు.

రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజసిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వాడు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విదేశీ ప్రొఫెసర్ హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## పొత్తాల జాతర

చలన నైజం
విజ్ఞాన కల్పవృక్షం
గ్రంథ కుటీరం

దివ్య భావన
జగన్నాటకజి
సూత్రాలుజి
విశ్వ వీక్షణం

కొత్త దారులు

సర్వకాంతి వాహినీ
వివేక నిధి

బహు భాషలు
ఒకటే జ్ఞాన కేంద్రం
పొత్తాల జాతర

రేడియమ్
9291527757
(పుస్తక ప్రదర్శన సందర్భంగా..)

# రాజ నీతిజ్ఞుడు పి.వి

**తన దేశాన్ని చూచి గర్వించే వ్యక్తులు చాలామంది ఉండవచ్చు. కానీ తన దేశానికే గర్వకారణంగా నిలిచే వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి విశిష్ట వ్యక్తులలో పూర్వ ప్రధాని పీ.వీ నరసింహారావు గారు ముఖ్యులు. తెలంగాణ తేనె మాగాణంగా చెప్పుకునే కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో తేదీ 28.6.1921 న జన్మించిన పీ.వీ అంచెలంచలుగా ఎదుగుతూ నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నందున ఇక్కడి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకోరాదని ఆంక్షలు విధించడంతో పూణేలో బీఎస్సీని, నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టభద్రులయ్యారు. సంపన్న కుటుంబంలో జన్మించిన సామాన్య మానవుని గానే కడదాకా జీవించారు.**



1952లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఓటమిపాలైన తిరిగి 1957లో మంథని శాసనసభ నియోజకవర్గ నుండి ఎన్నికై తదనంతర కాలంలో వివిధ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ముఖ్యంగా ఆయన రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో గురుకుల విద్యాలయాలను స్థాపించారు. అందులో భాగంగా నల్లగొండ జిల్లాలోని సర్వేలు,గుంటూరు జిల్లాలోని తాడికొండ, అనంతపురం జిల్లాలోని కోడిగిన హళ్లి లో వీటిని తొలిసారిగా ఏర్పాటు చేశారు. అదే స్ఫూర్తితో ఆయన కేంద్రంలో మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జాతీయస్థాయిలో జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాలను స్థాపించాడు. ఆయన ఏ బాధ్యతలు నిర్వహించిన అందులో సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఆయన దార్శనికత, సైదాంతికత చాలా గొప్పవి. వంగరలో చిన్న నాడు తనతో చదువుకున్న అనేకమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద పిల్లలు ఆర్థిక కారణాలవల్ల ఉన్నత చదువులు చదువుకోలేకపోయారనే తపనతో ఆయన రాష్ట్రంలోనూ దేశంలోనూ ఆశ్రమ విద్యాలయాల స్థాపనకు కృషి చేశాడు .అది మూలంగా ఈనాడు దేశంలోని వివిధ రాష్ట్రాలు తమ తమ ప్రాంతాలలో వేరు వేరు పేర్లతో గురుకుల విద్యాలయాలను స్థాపించాయి. పీ.వీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో భూసంస్కరణలు అమలుపరిచేందుకు చర్యలు చేపట్టడంతో అన్ని ప్రాంతాలలోని భూస్వాములు పెట్టుబడిదారులు ఏకమై ఆయన అధికార పీఠానికి ముప్పు తెచ్చారు. ఈ సందర్భంలో భూస్వాములు చట్టానికి చిక్కకుండా ఉండేందుకు "పిల్లుల పేర కుక్కల పేర పుట్టబోయే పిల్లల పేర ముని మనుమల పేర తమ భూముల్ని ఎలా బదలాయించాలో తెలియకపోతే కదా"అని వ్యాఖ్యానించారు. అలాగే సంతోషంగా జీవించే హక్కు అత్యంత పవిత్రమైన మానవ హక్కుగా భావిస్తాను. దానిని తప్పించేది ఏదైనా సరే అది ఆస్తి గాని ఆచారంగానీ అధికారం గాని ప్రతిష్ట గాని అంత మందించదగినవే.. అలా జరగడానికే అవకాశాలు ఉన్నాయి"అని ఉన్నది ఉన్నట్లుగా చెప్పిన రాజనీతిజ్ఞుడు ఆయన.1977లో కేంద్ర రాజకీయాలలోకి వెళ్లిన పీ.వీ అక్కడ హెూమ్, విదేశాంగ, మానవ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. 1991లో రాజకీయాల నుంచి తప్పుకొని కుర్తాళం పీఠాధిపతిగా ఆధ్యాత్మిక రంగానికి తరలి రావాల్సిన తరుణంలో రాజీవ్ మరణం అనివార్యంగా అత్యంత కీలక దశలో ఒక చారిత్రాత్మక కర్తవ్యాన్ని నిర్వహించేందుకు ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించవలసి వచ్చింది. మైనార్టీ ప్రభుత్వాన్ని తన రాజకీయ చతురతతో చైతన్యంతో సమర్థవంతంగా ఐదేళ్లపాటు నిర్విఘ్నంగా కొనసాగించారు. దేశంలో ఆర్థిక నిలువలు కొరవడి పరిస్థితి చేయి జారిపోతున్న తరుణంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశాన్ని సంక్షోభాల సుడి గుండం నుంచి సంక్షేమ తీరం వైపు చేర్చాడు. పి.వి తెచ్చిన ఆర్థిక సంస్కరణల పునాదులు బలమైనవి కావడంతో తర్వాత వచ్చిన అధికార పక్షాలు అనివార్యంగా అదే మార్గాన్ని అనుసరిస్తున్నాయి. కాకపోతే సంస్కరణల విషయమై ఆయన కిటికీలు తెరిస్తే వీళ్లు తలుపులు తెరిచారని అంటారు.

పి.వి ఎంత గొప్ప రాజనీతిజ్ఞుడో అంత గొప్ప సాహితీవేత్త. అనేక భాషలు ఆయనకు కరతలామలకం. ఆయన రాసిన "గొల్ల రామవ్వ" కథ సాయుధ పోరాటం నాటి పరిస్థితులను సహజాతి సహజంగా వర్ణించింది.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచించిన వేయి పడగలు నవలను సహస్రఫన్ పేరుతో హిందీలోకి అనువదించారు. వివిధ భాషలలో ఆయనకు ఉన్న పరిచయం ఆయన భావ వికాసానికి తోడ్పడిందని చెప్పవచ్చు. కాకతీయ పత్రిక ద్వారా అనేక వ్యాసాలు రాశారు. కోరుట్లలో జరిగిన వానమామలై వరదాచార్యుల సన్మానోత్సవంలో ఆయనకు గండపెండేరంను తొడిగి గంభీ రో పన్యాసం చేశారు. అలాగే 1982లో వరంగల్లో జరిగిన పోతన పంచశతి జయంతి ఉత్సవాలలో భాగవతంపై అద్భుతమైన ప్రసంగం చేశారు. ముఖ్యంగా హైదరాబాదు నగరంలో జరిగిన మాడుగుల నాగఫణి శర్మ గారి సహస్రావధాన సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం సభి కుల్ని ఆకట్టుకుంది. తెలుగు పండితులు భావ సౌందర్యం తో పాటు శబ్ద సౌందర్యాన్ని ఆదరించారన్నారు. అవధానిని ప్రశ్న వేయమని అడిగినప్పుడు అది గడ్డివాములో నుండి సూదిని బయటకు తీసినట్లు అవుతుందని చెప్పారు. ఇలా ఎన్నో అంశాలు ఆయన గురించి చెప్పుకొనవచ్చు. వివిధ భాష సంస్కృతుల విషయమై ఆయన చేసిన ప్రసంగాలన్నింటినీ ఒక సంపుటిగా తెస్తే భాషాభిమానులకు బాగుంటుంది. ముఖ్యంగా ఆయన రాసిన "లోపలి మనిషి" అనేది ఆత్మకథాత్మక చారిత్రక నవల అని చెప్పవచ్చు. ఇందులో ఆనంద్ పాత్రలో అంతర్గతంగా ఉన్నది. పీ.వీ నరసింహారావే." ఈ నిద్రాణ నిశీధి, మహిత జాగృతి పుంజముగా, వెలుగుటయే నా తపస్సు, వెలిగించుటయే నా ప్రతిజ్ఞ" అని స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో ఆయన వెల్లడించిన కవితోక్తులు ఆయన త్రికరణశుద్ధిని నిరూపిస్తాయి. నిజాయితీ గల ఆయన వ్యక్తిత్వాన్ని గురించి పలువురు ప్రముఖులు తమ ఆత్మ కథలలో వివరించారు. అందుకు ఉదాహరణగా అన్నట్లు వరంగల్ జిల్లాలో కలెక్టర్గా పనిచేసి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజాభిమానం పొందిన కాకి మాధవరావును జిల్లా నుంచి బదిలీ చేయమని నాయకులు ఆయనపై ఒత్తిడి తెస్తే"పేదల పక్షాన నిలిచిన ఓ అధికారిని బదిలీ చేసి "పాపం"మూటగట్టుకోలేను"అని తెగేసి చెప్పిన మాటలు సంకెళ్లను తెంచుకుంటూ అన్న తమ ఆత్మ కథలో మాధవరావు గారు చెప్పుకున్నారు. ఇది ఆయన వ్యక్తిత్వానికి ఒక మచ్చు తునక. అలాగే చాలామంది రాజకీయ దురుద్దేశంతో ఆయనపై అనేక కేసులు మోపిన చివరకు పులు కడిగిన ముత్యంలా బయటపడ్డారు. ఈ నేపథ్యంలో తన తరఫున వాదించిన వకీళ్లకు ఫీజు చెల్లించేందుకు జూబ్లీహిల్స్ లో ఉన్న తన ఇంటిని అమ్మి పెట్టమని తన దగ్గర పని చేసిన సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి పి.వి.ఆర్. కే. ప్రసాదును అడిగారట. అంతేకాదు పదవీ విరమణ అనంతరం తను రాసిన "ఇన్సైడర్" పుస్తకానికి పబ్లిషర్లు ఇచ్చిన రాయల్టీని కూడా పి.వీ వాళ్ళకే చెల్లించాడట. ఈ విషయాలన్నింటినీ పి .వి. ఆర్. కె.ప్రసాద్ ఎమ్మెస్కో వారు ప్రచురించిన "అసలేం జరిగిందంటే" అనే పుస్తకంలో కూలంకషంగా వివరించారు. దీనిని బట్టి పి.వి జీవితం పూల పాన్పు ఏమీ కాదని తెలుస్తుంది.పి.వి. రాసిన ది ఇన్సైడర్ నవలను కల్లూరి భాస్కరం తెలుగులో 752 పుటలలో లోపలి మనిషి పేరుతో అనువదించారు. ఇందులోని అనేక వాక్యాలు సమకాలీనతను వ్యాఖ్యానిస్తూనే సార్వకాలి కంగా సార్వ జనీనంగా నిలుస్తున్నాయి. నేడు ప్రతి రాజకీయ పక్షం ఏ కార్యక్రమాన్ని చేపట్టిన అది ప్రజల కోసమే అంటుంటారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని"తామందరూ అభిలషించే ఒకానొక వ్యవస్థను అజ్ఞాతంగా మోస్తున్న పునాదిరాళ్లు వారు"అంటారు.అలాగే "రాజకీయరంగంలో పార్టీ విధేయతకు కాలం చెల్లిపోతుంది. ప్రతి చోట డబ్బు దే పై చేయి అవుతుంది" అన్న మాటలు నేటి రాజకీయాలకు చక్కగా అన్వయిస్తాయి."పనిచేయడానికి పరిస్థితులు అనుకూలించాలనుకుని ఎదురుచూస్తూ కూర్చుంటే నువ్వు ఎప్పుడూ ఏ పని చేయలేవు" అంటాడు. స్వాతంత్రోద్యమంలో కృష్ణార్జునలుగా పనిచేసిన గాంధీ నెహ్రూల చరిత్రను తుడిచివేయాలనుకుంటున్న రాజకీయ పక్షాలకు కనువిప్పు కలిగేలా పి.వి నెహ్రూ గురించి చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమైనవి. అందులో"సంప్రదాయ బద్ధమైన వాతావరణంలో ఆధునికతను ప్రవేశపెట్టి రెంటిమధ్య ప్రయోజనకరమైన సామరస్యాన్ని సాధించడానికి ఆయన చేసిన ప్రయత్నం ఆదర్శమని"వ్యాఖ్యానించారు.

ఇలా స్థిత ప్రజ్ఞుడిగా, సంస్కరణ శీలిగా, బహుభాషా వేత్తగా, రాజ నీతిజ్ఞుడిగా అంతర్జాతీయంగా గొప్ప మేధావిగా పేరు తెచ్చుకున్న పీ.వీ. నరసింహారావు 23.12.2004న అస్తమించారు. "రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికలను గురించి ఆలోచిస్తే రాజ నీతిజ్ఞులు వచ్చే తరాన్ని గురించి ఆలోచిస్తారు"అని పెద్దలు చెప్పిన మాటలు పి.వి. నరసింహారావు విషయంలో అక్షరసత్యాలు.

డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
9989148305

వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు

# చట్టం, పరిపక్వత, సామాజిక బాధ్యత

వివాహం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగ బంధం మాత్రమే కాదుబీ ఇది చట్టపరంగా గుర్తింపు పొందిన సామాజిక వ్యవస్థ, బాధ్యతలతో కూడిన జీవిత ఒప్పందం. భారతదేశంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, తక్కువ వయస్సులో జరిగే వివాహాల కారణంగా అనేక కుటుంబాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. యువ దంపతుల మధ్య పెరుగుతున్న విభేదాలు, కుటుంబ కలహాలు, విడాకులువివాహ వయస్సుపై చట్టపరమైన పునఃపరిశీలన అత్యవసరమని సూచిస్తున్నాయి.

ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం, 2006 ప్రకారం, సెక్షన్ 2(a) కింద 21 సంవత్సరాలు పూర్తికాని పురుషుడు, సెక్షన్ 2(b) కింద 18 సంవత్సరాలు పూర్తికాని మహిళను "బాలుడు / బాలిక"గా నిర్వచించారు. ఈ చట్టం బాల్యవివాహాలను నిరోధించడానికి ఉద్దేశించబడ నప్పటికీ, పురుషులు-మహిళలకు వేర్వేరు వయస్సు పరిమితులు ఉండటం వల్ల సామాజికంగా, చట్టపరంగా అసమానతలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా, సెక్షన్ 3 ప్రకారం ఇలాంటి వివాహాలు స్వయంచాలకంగా చెల్లవు కాకుండా, బాధితుడి అభ్యర్థన మేరకు మాత్రమే రద్దు చేయగలిగేవిగా ఉండటం వల్ల అనేక న్యాయ, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి.

18 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న అనేక మంది యువత భావోద్వేగాలకు లోనై, సరైన పరిపక్వత లేకుండానే వివాహ నిర్ణయాలు తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో చర్చ లేకుండా, భవిష్యత్ బాధ్యత లపై అవగాహన లేకుండా జరిగే అనేక ప్రేమ వివాహాలు చివరకు అపార్థాలు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ ఘర్షణలకు దారితీస్తున్నాయి. దీని ప్రభావం కేవలం దంపతులకే కాకుండా, రెండు కుటుంబాలపై తీవ్రంగా పడుతోంది.

ఈ చట్టం బాధ్యతను కూడా స్పష్టంగా నిర్దేశిస్తుంది. సెక్షన్ 9 ప్రకారం బాల్యవివాహం చేసుకున్న వయోజన పురుషుడికి శిక్ష విధించబడుతుంది. సెక్షన్ 10 ప్రకారం అలాంటి వివాహాలను నిర్వహించిన వ్యక్తులు శిక్షార్హులు. అలాగే సెక్షన్ 11 కింద బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన లేదా అనుమతించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, ఇతరులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారు. అయినప్పటికీ, ఈ నిబంధనల అమలు ఆశించిన స్థాయిలో జరగకపోవడం వల్ల చట్ట ఆత్మ పూర్తిగా అమలుకావడం లేదు.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాల్యవివాహాల నిషేధ (సవరణ) బిల్లు, 2021 మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని, పురుషులతో సమానంగా చేయాలని సూచిస్తోంది. భావోద్వేగ స్థిరత్వం, ఆర్థిక స్వావలంబన, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం సాధారణంగా 21 ఏళ్ల తర్వాతనే బలపడుతాయన్న వాస్తవాన్ని ఈ ప్రతిపాదన ప్రతిబింబిస్తుంది.

పురుషులు-మహిళలు ఇద్దరికీ వివాహ వయస్సును 21 సంవత్సరాలుగా సమానంగా నిర్ణయించడం ద్వారా లింగ సమానత్వం బలపడుతుంది, తొందరపాటు వివాహాలు తగ్గుతాయి, బాధ్యతాయుత పౌరులు రూపుదిద్దుకుంటారు. యువత విద్య పూర్తి చేసి, జీవన అనుభవం సంపాదించి, వివాహ జీవితం యొక్క నిజమైన అర్థాన్ని గ్రహించేందుకు ఇది తోడ్పడుతుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చర్య కాదుబీ దీర్ఘకాలిక కుటుంబ శ్రేయస్సును కాపాడే అవసరమైన సామాజిక సంస్కరణ.

వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకుండా, పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన ఫలితంగా ఉండాలి. వివాహ వయస్సు పెంపు దిశగా స్పష్టమైన చట్టాలు, కఠిన అమలు, సామాజిక అవగాహన ద్వారా మాత్రమే స్థిరమైన కుటుంబ వ్యవస్థను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. ఈ లక్ష్య సాధనలో చట్టసభలు, పౌర సమాజం, మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది.



డా. జితేందర్ రావు తనుగుల
సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ
యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్
అధ్యక్షుడు

# ధ్యానం ప్రపంచశాంతికి దీప స్తంభం

ఉరుకుల పరుగుల జీవితంలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం. ప్రపంచశాంతి అంతర్గత ప్రశాంతత మానసిక స్థిరత్వం కోసం ధ్యాన ప్రక్రియ దోహదపడుతుందని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2024 నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ప్రపంచ దేశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచ దేశాల్లో నిర్వహిస్తుంది. 2025 సం" ప్రపంచ ధ్యాన దినోత్సం థీమ్ అంతర్గత శాంతి ప్రపంచ సామరస్యం (ఇన్నర్ పీస్ గ్లోబల్ హార్మోని) ధ్యానం వలన అనేక ప్రయోజనాలు కలుగుతాయి శాంతి సుస్థిరత మానవ ప్రగతికి మనుగడకు ధ్యానం సాధనంగా ఉపకరిస్తుంది ధ్యానం యుద్ధాల నివారణ ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాల నివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ధ్యానం మనసుకు స్పష్టత భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తిపెరుగుతుంది. సామాజిక సామరస్యం ఆత్రుత ఆందోళనకు ధ్యానము దివ్య ఔషధం. మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. ధ్యానంతో సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్రశక్తినిపెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం ను పాఠ్యాంశంగా చేర్చి యువతలో మనో నిబ్బరం ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే విధ్య ప్రణాళికలు అమలు చెయ్యాలి. ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో స్వచ్ఛంధ సంస్థలు మహిళా సంఘాలు మీడియా క్రియా శీలక పాత్ర పోషించాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం

# ప్రజలతో మమేకమై పాలన సాగించాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్

**కోహెడ, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** ప్రజలతో మమేకమై పరి పాలన సాగించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి ని కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో కలిసిన సందర్భంగా మండలంలో బిజెపి తరుపున గెలిచిన తీగలకుంటపల్లి, మైసంపల్లి, విజయ్ నగర్ కాలని, బత్తులవానిపల్లి గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు వరికోలు గ్రామ ఉపసర్పంచ్, తీగల కుంట పల్లి గ్రామాల సర్పంచ్ లు మంత్రి ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో నూతన సర్పంచ్ లు తీగలకుంట పల్లి సర్పంచ్ మ్యాకల స్వర?లత -సురేందర్ రెడ్డి, మైసం పల్లి గ్రామ సర్పంచ్ పి సంపత్, కాతం సాదుల అమూల్య -రాజశేఖర్ రెడ్డి,బత్తుల రాములు, ఉపసర్పంచ్ లు రాగుల మహేష్, ఎల్లబోయిన రాజ్ కుమార్, మ్యాదరవేని తిరుపతి, మారెల్లి శిరీష -కరుణాకర్,ఆలేటి కిష్టారెడ్డి లను కేంద్రమంత్రి బండి సంజయన్న శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నమ్మకంతో గెలిపించిన మీ గ్రామాల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు అందిస్తానని ప్రజలతో మమేకమై ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖమ్మం వేంకటేశం, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు జాలిగం రమేష్, మాజీ సర్పంచ్ లు మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి,పొన్నాల శంకర్, పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల రజినీకాంత్ రెడ్డి, బొమ్మగాని రంజిత్, కత్తెర శ్రీనివాస్, నరేష్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యను అందించడమే సర్కారు లక్ష్యం

- మంత్రి శ్రీధర్ బాబు
- ఘనంగా మెరిడియన్ వార్షికోత్సవ వేడుకలు

**బోడుప్పల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడంతో పాటు మానవ విలువలు,సమాజిక చైతన్యం కలిగే విద్యను అందించేందుకు పాఠశాలలు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం బోడుప్పల్ కార్పొరేషన్ సర్కిల్ లోని మెరిడియన్ స్కూల్ అస్థిత్వ 4.0 పేరుతో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందరరేగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా ప్రైవేట్ విద్యాసంస్థల స్థాయిలోనే నాణ్యమైన విద్యను పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది" అని తెలిపారు. విలువలతో కూడుకున్న విద్యను అందించడంలో మెరిడియన్ స్కూల్ యాజమాన్యం కృషి ప్రశంసనీయమని అన్నారు.విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు చేసి ఆహూతులను అలరించారు. ఈ సందరరేగా స్కూల్ డైరెక్టర్లు మాధురి, రాంగోపాల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు, క్రీడలు, స్వీయరక్షణ, క్రమశిక్షణ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ శైలజా రెడ్డి కూడా తమ విద్యాసంస్థ యొక్క విద్యా విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మేధస్సుకు చెస్ ఉత్తమ ఆయుధం

- చెస్ విజేతలకు ప్రశంస పత్రంతో బహుమతులు
- ఆర్బిఓఎల్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** తాండూర్‌లో నిర్వహించిన తాండూర్ చెస్ చాంపియన్‌షిప్ 2025 పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి అభినందించి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందరరేగా సరళ రెడ్డి మాట్లాడుతూ,చెస్ ఆట మేధస్సు వికాసానికి,ఏకాగ్రత పెంపొందిం చేందుకు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్,హిందూ ధార్మిక పరిషత్ సంయుక్తంగా నిర్వహించారు.

## కోళ్ల పడకల్ గ్రామ అభివృద్ధే లక్ష్యం



**మహేశ్వరం, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** కోళ్ల పడకల్ గ్రామ అభివృద్దే తన లక్ష్యమని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ అన్నారు.ఆదివారం కోళ్ల పడకల్ గ్రామంలో శిథిలావస్థకు చేరిన పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల కోసం తనవంతు సహాయంగా 50 వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ మాట్లాడుతూ...గ్రామస్థులందరి సహకారంతో కోళ్ల పడకల్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తామన్నారు.పోచమ్మ గుడి నిర్మాణానానికి ఎర్రపాండు 100 సిమెంట్ బస్తాలు,భాస్కర్, పుల్లమోల్ల ప్రమీల ఇసుక,కట్టెల రాజశేఖర్ ఐదు వేలు,ఆవుల శ్రీకాంత్ ఐదు వేలు, కడిగాల్ల రాజు ఐదు వేల రూపాయలు విరాళాలు ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల దర్శనం చేసుకున్న అయ్యప్ప స్వాములు



**మొయినాబాద్, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** నియమ నిష'లతో అయ్యప్ప స్వామి 41 రోజుల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల అయ్యప్పను దర్శించుకుని అరుణాచల శివయ్యను దర్శించుకున్న అయ్యప్ప స్వాములు.. మొయినాబాద్ మండల పరిధిలోని అమ్దపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు 41 రోజుల మండల దీక్ష పూర్తి చేసుకుని శబరిమల శబరిశుని దర్శనాంతరం హరుణాచల శివయ్యను గురుస్వాములు మహిపాల్ రెడ్డి, రమేష్ చారి, రామ్మోహన్ రెడ్డి, చిరంజీవి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్ స్వాములు కలసి స్వామివారిని దర్శించుకున్నారు.

# ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ప్రారంభం

**మల్కాజిగిరి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ప్రజలకు కలుషితం లేని, స్వఛమైన మంచినీరు అందించాలనే సంకల్పంతో వినాయక నగర్ డివిజన్‌లో ఆదివారం ఒక గొప్ప సేవా కార్యక్రమం ప్రారంభమైంది. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ తన ఉదారతను చాటుకుంటూ, తన సొంత ఇంట్లోనే మినరల్ వాటర్ ప్లాంట్‌ను స్థాపించారు.ఈ ప్లాంట్‌ను స్థానిక శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించి, బస్తీ వాసులకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని షేక్ ఫరీద్ తన సొంత ఖర్చుతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వినాయక నగర్ బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ ఉచిత మినరల్ వాటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధుల నుండి బస్తీ ప్రజలను కాపాడేందుకు ఇటువంటి స్వఛరేద కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం పరశురాం రెడ్డి, సూరి, బాలకృష్ణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# కేసుల సత్వర పరిష్కారం దిశగా లోక్ అదాలత్

- జిల్లా అదనపు న్యాయమూర్తి బృంగి శ్రీనివాసులు

**చేవెళ్ల, డిసెంబరు 21 (జనంసాక్షి) :** కేసుల సత్వర పరిష్కారం దిశగా లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా అదనపు న్యాయమూర్తి బృంగి శ్రీనివాసులు తెలిపారు. చేవెళ్ల కోర్టులో ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా 1019 కేసులను పరిష్కరించి రూ.24,57,200 లు జరిమానావిధించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ...కేసుల సత్వర పరిష్కారమే రాజీమార్గమే రాజ మార్గమని సూచించారు. కోర్టులు కల్పిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కాట్రగడ్డ దశరథరామయ్య, జూనియర్ సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్, జేసీజే, జేఎఫ్‌సీఎంలు, రిటైర్డ్ న్యాయమూర్తి సాంబశివ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సి.మహేష్ గౌడ్, ప్రభుత్వ అభియోక్త గీతా వాణిజాక్షి (జీపీ),లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. కుమార్, ఏపీపీ అలేపా రాణి, ప్రధాన ఏపీపీ పాటు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, పోలీసులు, తదితరులు ఉన్నారు.




# జగన్‌గూడ మైనరిటీ పాఠశాలలో జోష్ ముగింపు వేడుకలు

**శామీర్‌పేట్, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** జగన్ గూడలో గల మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో 3వ జోష్ వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు వేడుకలకు మేడ్చల్ జిల్లా డిస్ట్రిక్ట్ మైనరిటీ వెలేరే ఆఫీసర్ కాంతమ్మ, రంగారెడ్డి ఆర్ ఎల్ సి శ్రీనివాస్ రెడ్డి, డిఈ స్ఫూర్తి, మునిసిపల్ మేనేజర్- ఉషారాణి, శానిటీషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, ఏడిఈ శ్రీధర్, రంగారెడ్డి జిల్లాలోని బాలికల పాఠశాలల ప్రిన్సిపాల్ లు, పిఈటిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ.. బాలురతో పాటు బాలికలు కూడా అన్ని రంగాలలో ముందుండాలనీ మైనారిటీ పిల్లల అభివృద్ధికి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు.రంగారెడ్డి ఆర్ ఎల్ సి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం అని, ఓడిపోయిన వారు కృంగిపోకుండా తిరిగి రెట్టించిన ఉత్సాహంతో వచ్చే సంవత్సరం పాల్గొనాలని తెలిపారు. గెలు పొందిన జట్లు అండర్ -14 ఛాంపియన్‌గా వికారాబాద్, అండర్-17 ఛాంపియన్‌గా కుత్బుల్లాపూర్, అండర్ -19 ఛాంపియన్ కుత్బుల్లాపూర్‌లు నిలిచారు. వివిధ క్రీడలలో గెలిచిన విజేతలకు అతిథులచే బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వచ్చిన అతిథులను, పాఠశాలను పరి శుభ్రంగా ఉంచడంలో ప్రముఖ పాత్ర వహించిన మున్సిపల్ కార్మిములను, అ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. కృష్ణలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజల సమస్యలే ప్రాధాన్యం అభివృద్ధే లక్ష్యం



**హయత్‌నగర్, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు కర్మాన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ దిండు ప్రవీణ్ గౌడ్ తన బృందంతో కలిసి ఇంటింటికీ వెళ్లి విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందరరేగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్ల దుస్థితి, వీధి దీపాలు, పారిశుధ్యం, పెన్షన్లు తదితర అనేక సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకున్నారు. ప్రజల మాటలను శ్రద్ధగా విని ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆస్పిరెంట్‌గా కాకుండా ప్రజా ప్రతినిధిలా కాలనీలో తిరుగుతూ సమస్యలను నమోదు చేయడం పట్ల స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. కర్మాన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రవీణ్ గౌడ్ ఇప్పుడు లెక్చరర్స్ కాలనీ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ంకుంటలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**శామీర్‌పేట్, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తూంకుంట డివిజన్ డబుల్ బెడ్ రూం ప్రాంతంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆర్.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డబుల్ బెడ్ రూం కాలనీలో నివసిస్తున్న క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు.ఆర్.అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన క్రైస్తవ సోదర సోదరీమణు లకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ ప్రేమ,శాంతి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించుకోవా లని ఆయన పిలుపునిచ్చారు.అన్ని మతాలు శాంతి,మానవత్వాన్ని బోధిస్తాయని,అలాంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన అన్నారు.ఈ సందరరేగా పాస్టర్ సంజీవ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు,యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం,క్షమాగుణాల గురించి సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ ,డబుల్ బెడ్ రూం కాలనీ వాసులు సోములు ,చంద్రశేఖర్ , సంపత్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు పాలుపంచుకోవాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మొయినాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** విద్యుత్ పాటు విద్యార్థులు అన్ని రంగాలలో పాలుపంచుకున్నప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని విజ్ఞానవంతులుగా అవుతారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా లోని ఎల్ఎన్ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో విద్యార్థులు అధ్యాపకులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను నిర్వహిస్తారని సూచించారు విద్యుత్ తో పాటు విద్యార్థులు అన్ని రంగాలలో పాల్గొన్నప్పుడే విద్యావంతులుగా విజ్ఞానవంతులుగా ఎదుగుతారని పేర్కొన్నారు ఎల్ ఎన్ ఆర్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎంతో అభినందనీయంగా ఉందని సూచించారు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి విద్యార్థులను గుర్తించడం మంచి అవకాశం అని పేర్కొన్నారు విద్యాసంస్థలు విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసినప్పుడే ఆ విద్యా సంస్థలను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు గుర్తిస్తూ అభినందిస్తారని సూచించారు ఎల్ఎన్ఆర్ కాన్సెప్ట్ పాఠశాల మంచి పేరందుతుందని ఇలాంటి పాఠశాల అభివృద్ధిలో కరెస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి సునీత విద్యాధికారి సునీల్ కుమార్ స్థానిక మాది కార్పొరేటర్ సాగర్ గౌడ్ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత ప్రయత్నాలే విజయాలకు బాటలు

- ఆర్కిడ్స్ స్కూల్ వార్షికోత్సవంలో గ్రూప్ కెప్టెన్ ఎం.బాపిరాజు

**అల్వాల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** వ్యక్తిగత ప్రయత్నాలు సమిష్టి శక్తిగా మారినప్పుడే అసాధారణ విజయాలు సాధ్యమవుతాయని సర్వీస్ సెలక్షన్ బోర్డు మాజీ సభ్యుడు, వ్యక్తిత్వ వికాస శిక్షకుడు గ్రూప్ కెప్టెన్ ఎం.బాపిరాజు అన్నారు. మచ్చ బొల్లారంలోని ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ 4వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. "సినర్జీ సమయం – కలిసి ఉండటం" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఒకే వేదికపై కలిసి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రూప్ కెప్టెన్ బాపిరాజు తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో కలిసి పనిచేయడంలో ఉన్న శక్తిని వివరించారు. "కలిసి ఉండటం మన బలాలను గుణిస్తుంది" అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ జోనల్ బిజినెస్ హెడ్ ఎన్.రవినాయక్, బొలారం బ్రాంచ్ ప్రిన్సిపాల్ ఎం.కవితా కుమారి, స్కూల్ మేనేజర్ నేహాలు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కవితా కుమారి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవం విద్యార్థుల ప్రతిభకు, తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనమని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యావేత్తలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థుల నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి
- వనపర్తి జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ చౌరస్తాలో ధర్నా

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడటం అంటే, దేశంలోని పేదల హక్కులను కాపాడటమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చైర్పర్సన్‌గా ఉన్న యూపీఏ ప్రభుత్వం, దేశంలోని పేద, గ్రామీణ, శ్రమజీవి ప్రజలకు ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో తీసుకువచ్చిన, అత్యంత ప్రజాప్రయోజనకరమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని స్పష్టం చేశారు.ఎఐసిసి పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పట్టణం గాంధీ చౌక్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివ శివారెడ్డి అధ్యక్షత భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2005లో పార్లమెంటులో చట్టరూపం దాల్చిన ఈ పథకం 2006 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చి, ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 5 వేల కోట్ల పని దినాలను కల్పించిన ఏకైక పథకంగా చరిత్ర సృష్టించిందని తెలిపారు. సుమారు 14 కోట్ల మంది కూలీలు, పేదకుటుంబాలు ఈ పథకం కింద నమోదు చేసుకుని ఉపాధి పొందుతున్నారని, ఇప్పటివరకు



గ్రామీణ భారతదేశానికి 11 లక్షల 75 వేల కోట్ల రూపాయలకు పైగా వేతనాలు నేరుగా కూలీల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు. ఈ పథకం వల్ల దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు గణనీయంగా తగ్గాయని పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కలిగిందని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని ఆయన చెప్పారు ఈ పథకం ద్వారా గ్రామాలలో జరిగిన అభివృద్ధి చెరువులు, కుంటలు, కాలువలు, రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి లక్షలాది శాశ్వత ఆస్తులు నిర్మించబడ్డాయని ఆయన తెలిపారు. ప్రత్యేకించి కరువు, మహమ్మారి, ఆర్థిక సంక్షోభ సమయాల్లో ఈ పథకం దేశంలోని పేదలకు రక్షణ కవచంలా నిలిచిందని ఆయన చెప్పారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా మారిందని జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి గుర్తు చేశారు. ఇలాంటి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కు అర్హమైన, పేదల జీవన రేఖగా నిలిచిన పథకాన్ని మారుస్తాం మెరుగుపరుస్తాం అనే నినాదాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం, వాస్తవంగా మాత్రం నిధులు తగ్గించడం, పనిదినాలు తగ్గించడం, చెల్లింపుల్లో ఆలస్యం చేయడం ద్వారా క్రమంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రకు పాల్పడుతోందని ఆరోపించారు అంతేకాకుండా, ఈ పథకానికి ప్రాణప్రతిష్ఠ చేసిన మహాత్మా గాంధీ, పేరును తొలగించే ప్రయత్నం చేయడం అనేది కేవలం పేరు మార్పు కాదని, పేదల హక్కులను, సామాజిక న్యాయ భావనను, గాంధేయ ఆలోచనలను సమూలంగా తొలగించే రాజకీయ దురుద్దేశమని ఆయన మండిపడ్డారు. ఇది దేశంలోని పేద ప్రజలపై, గ్రామీణ శ్రమజీవులపై నేరుగా చేసిన దాడిగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, ఈ రోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఏకమై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా మిత్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, కేవలం ఒకరోజు వార్తలతో సరిపెట్టకుండా, ఈ పథకం వల్ల ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, ఎన్ని కుటుంబాలకు ఉపాధి లభించిందో, ఎన్ని వలసలు ఆగాయో ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని సూచించారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడటం అంటే దేశంలోని పేదల హక్కులను కాపాడటమేనని, గాంధేయ విలువలను రక్షించడమేనని, పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శులు మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ ఐఎన్టియుసి వికలాంగుల మత్స్యకార కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు



**మద్దూరు, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** తమతో చదివిన బాల్య స్నేహితురాలు జయమ్మ భర్త బోయిని దేవేందర్ గత వారము అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు భర్తను కోల్పోయిన స్నేహితురాలికి అండగా ఉండాలని అప్పట్లో చదువుకున్న తోటి విద్యార్థులు కలిసి 36,251 నగదును మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో గల రేణివట్లలోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఆమెను పరామర్శించి ఆనారోగ్యంతో మరణించడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. స్నేహితులు వెంకటేష్, రవి, యాదయ్య, భాగ్యమ్మ, గంగావతి, సంగీత, కవిత, నవనీత, ఏ రవి, మహేష్ కుమార్, కమ్రుద్దీన్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ మహేష్‌ను సన్మానించిన శ్రీలక్ష్మీ శ్రీనివాస జిన్నింగ్ మిల్ ఎంప్లాయిస్



**మానవపాడు, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. ఇటిక్యాల మండలం ఉదండపురం గ్రామం లో.. ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ బలపరిచిన..సర్పంచ్ అభ్యర్థి గా గొల్ల మహేష్ 70 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా, ఆదివారం గద్వాల్ జిల్లా శ్రీలక్ష్మి శ్రీనివాస జిన్నింగ్ మిల్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ మహేష్ ను శాలువ పూలమాలతో సన్మానం చేయడం జరిగింది. గ్రామ అభివ ృద్ధికి నిరంతరం ప్రజాసేవకుడిగా సేవలు అందిస్తానని తెలిపారు.

## రాజీమార్గమే రాజమార్గం కేసుల రాజితో ఒక్కటైన "బలగం"




**చేర్యాల, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన వలబోజు నామదేవులు భార్య, కుమారుడు, కుమార్తెలు గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబంలో వివాదాలు రావడం కారణంగా దూరమై కుటుంబం కేసులపాలై కోర్టు మెట్లు ఎక్కారు. అందరూ ఒకటై సమిష్టిగా ఉండాలని లక్ష్యంతో రాజీ మార్గమే రాజా మార్గమని భావించి గ్రామ పెద్దలు, పోలీసుల సహకారంతో ఆదివారం చేర్యాల కోర్టు ఎదుట హాజరై రాజీపడి ఆ కుటుంబం ఒక్కటయ్యారు. ఒకరికొకరు అలాయ్ బలాయి తీసుకుని ఆనందం వ్యక్తం చేశారు.

## సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీ



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా లో జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలతో జిల్లా కేంద్రములోని గద్వాల పట్టణములో సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి ఏ.ఓ. భూపాల్, డివైఎస్ఓ ఎం.క్రిష్ణయ్య ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ డాక్టర్.టి.శ్రీనివాసులు, స్టేడియం పి.డి. సహాయాధికారి బషీర్ అహ్మద్, తైక్వాండో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి వారి శిష్య బృందం, సీనియర్ ఫుట్బాల్ కోచ్ విజయ్ కుమార్, పి.డి.నర్సింహా రాజు, పి.డి.రజినీకాంత్ క్రీడా అసోసియేషన్ సభ్యులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ దాదాపు 5 కె.ఎం.ల దాదాపుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని జోగులాంబ గద్వాల జిల్లా డివైఎస్ఓ ఎం.కృష్ణయ్య తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**మక్తల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ మెన్, ఉమెన్ ఎంపికలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు బి. కొండయ్య, మహబూబ్నగర్ సీనియర్ అడ్వకేట్ ఎ. ఆడమ్స్ హజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ఉల్లాసము సమాజంలో గౌరవము స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. బి.గోపాలం రిటైర్మెంట్ తర్వాత కూడా చాలామంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపుతున్నారని అన్నారు. ఈ క్రీడలలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని ఎంపిక చేసి ఈ నెల 24 నుండి 26 వరకు వరంగల్ జిల్లా చెన్నారం గ్రామంలో



జరుగు రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, బిజెపి నాయకులు బి. కొండయ్య, మాద్వార్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, మహబూబ్‌నగర్ సీనియర్ అడ్వకేట్ ఏ. అడమ్స్, రాజు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, రమేష్ కుమార్ ,పిఈటిలు ఝాన్సీ, అనిత, వరలక్ష్మి, శ్రీజ, స్రవంతి, కీర్తి, శ్రీనిధి, సమత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో క్రిస్మస్ సెలబ్రేషన్ జరపొద్దు

**నారాయణపేట, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలల్లో కృష్మస్ వేడుకలు జరపొద్దని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శివకుమార్,పట్టణ అధ్యక్షుడు మురళీ,కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు.ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ ఉపాధ్యాయులు హిందూ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో క్రిస్మస్ పేరుతో పిల్లలకు జోకర్ వేషాలు వేయించడం కేకులు కట్ చేయించడం సరైనది కాదని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఏ పాఠశాలలో నైనా జరిపితే వీఎచ్‌పి, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ప్రశ్నిస్తామని అన్నారు. హిందూ విద్యార్థులు మెజారిటీ ఉన్న పాఠశాలల్లో దేశభక్తిని నింపే కార్యక్రమాలు చేయాలి తప్ప ఒక మతాన్ని ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు చేయడం సరైనది కాదని అన్నారు. ఒకవేళ కాదని ఇటువంటి కార్యక్రమాలు జరిపితే విశ్వ హిందూ



పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో దీనిని కచ్చితంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు.

## రైతు పండించిన ప్రతి గింజ కొనాలే..!

- రైతులతో మాట్లాడుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**మానవపాడు, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలంలో నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కలుకుంట్లలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సందర్శించి, రైతులతో ముచ్చటించారు. తేమశాతం అధికంగా ఉందని నేపంతో తమను రోజుల తరబడి సెంటర్లోనే ఉంచుతున్నారని రైతులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె స్పందిస్తూ.. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే కొనుగోలు జరపాలని అధికారులను కోరారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె.. దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. అన్నదాతల పక్షాన తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

## ఆదిశిలా క్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**మల్దకల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా జాగ ృతి జనం బాట కార్యక్రమంలోమల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు మధుసూదనాచారి స్వాధరంగా స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దేవాలయ చరిత్రను వివరించారు. నడిగడ్డ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయం అపర తిరుపతిగా పేదల దేవుడిగా నమ్ముతారు. కవితకు అనంతరం శేష వస్త్రంతో చైర్మన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ళ రంజిత్ కుమార్, నాయకులు విష్ణు, మీసాల కిష్టన్న, లవన్న, గోపాలు, ప్రేమ్ రాజ్, నాగర్ దొడ్డి కృష్ణ, నెట్టెంపాడు గోవిందు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దళిత బహుజనులు బానిసత్వం వదలాలి

- బోడుప్పల్లో 357వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత స్థానానికి ఎదగాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య



**బోడుప్పల్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 357వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందరరేగా నత్తి మైసయ్య మాట్లాడుతూ దళిత, బహుజనులు స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడచిన అనుకున్న స్థాయిలో అభివ ృద్ధి చెందకపోవడం విచారకరమని, దీనికి ప్రధాన కారణం కొన్ని ఉన్నత వర్గాల గుప్పెట్లో బానిసలుగానే ఉండడం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సూర్తితో బానిసత్వాన్ని విడనాడి,ఉన్నత విద్యను అభ్యసించి, అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ వ్యాపార రంగాలలో దళిత, బహుజనులు రాణించినప్పుడే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలు, ఆశయాలు, ఆకాంక్షల నెరవేరుతాయని, ఆ దిశగా భారత దేశంలోని దళిత, బహుజన, పీడిత వర్గాలు రాజ్యాంగబద్ధమైన హక్కులను వినియోగించుకుని ఉన్నత విద్య ద్వారా విజ్ఞానాన్ని పొంది తమ బానిస సంకెళ్లను విడిపించుకోవాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, గుంటి శ్రీనివాస్, చిల్ల అంజయ్య, బెక్కం శివ, కంచి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమే..

- ప్రజాతీర్పును అంగీకరిస్తాం..

**రేగోడు, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమేనని, మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల కేంద్రమైన రేగోడు గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి అనితరామా గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రేగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గెలిచిన వార్డు మెంబర్ దత్తుతో పాటు మిగతా వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా అనిత రామ గౌడ్ 11న జరిగిన ఎన్నికలలో ఓటమి జరిగిన సందర్భంగా మాట్లాడుతూ గెలుపోటములు సహజమేనని కావున ప్రజల తీర్పును అంగీకరిస్తానని ఆమె



సూచించారు. నన్ను నమ్ముకున్న ఓటర్లకు కార్యకర్తలకు, నాయకులకు నేను ఎల్లప్పుడూ వారి సేవ కొరకు ముందుండి పోరాడుతానని ఆమె తెలిపారు.సర్పంచ్ అభ్యర్థి ప్యానల్ లో వార్డు మెంబర్లకు ముదిరాజు కులంతో పాటు అన్ని కులాలకు వార్డు మెంబర్‌గా పోటీకి అవకాశం కల్పించామని ఆమె సూచించారు.వార్డు మెంబర్లలో ఒకరు గెలుపొందిన బోయిని దత్తు,అభ్యర్థితో పాటు మిగతా వార్డ్ మెంబర్లను ఘనంగా ఆమె సన్మానించారు.రేగోడు గ్రామంలో ఎలాంటి గ్రామ అభివృద్ధిలో అవకతవకలు జరిగిన, రేగోడు గ్రామ అభివృద్ధి కొరకై పోరాడి అభివృద్ధికి పాటు పడతానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ రావు కులకర్ణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోపనపల్లి శంకరప్ప,మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, మాజీ సర్పంచ్ కుమ్మరి నారాయణ, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాలచెరువు రాధా కిషన్,మాజీ వార్డు మెంబర్లు వడ్డే ఎల్లేష్, జెగిర్యాల అంజా గౌడ్, చాకలి విట్టల్, శంకర్ రెడ్డి, వడ్డేపల్లి సిద్దు, వడగామ నగేష్, గువ్వల రమేష్, తుల్జారామ్ గౌడ్, చాంద్ పాషా, బోయిని సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో దేశంలో స్వర్ణయుగం

- పేద ప్రజల పాలిట కల్పవృక్షం ఉపాధి హామీ పథకం..
- పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన..
- నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దేశంలో స్వర్ణయుగం ఉన్నదని,అట్టడుగు వర్గాల ప్రజలకు మెరుగైన పాలన అందించామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలని బిల్లు ప్రవేశపెట్టిన క్రమంలో ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు.తొలుత పబ్లిక్ గార్డెన్స్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక సంక్షేమ పథకం కాదని,ఇది చట్టబద్ధమైన హక్కు అని, ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గాయని, స్థానికంగా ఉపాధి కల్పన జరిగిందని అన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించిన పథకంగా ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు ఈ పథకం ఒక రక్షణ కవచంలా పనిచేసిందన్నారు. పనిదినాలు తగ్గించి, కూలీలకు చెల్లింపులు ఆలస్యం చేయడం ద్వారా పేదల జీవనాన్ని దెబ్బతీసిందని, పేదలకు పని కల్పించాల్సిన పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త పేర్లు, కొత్త మిషన్లు తెస్తోందన్నారు. మరోవైపు ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు నలిగిపోతుంటే కేంద్రం స్పందించడంలేదని, ప్రజా సంక్షేమానికి సంబంధించిన చట్టాలను రద్దు చేయడం లేదా బలహీనపరచడం బీజేపీ పాలనలో అలవాటుగా మారిందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈ.వి శ్రీనివాస్ రావు,టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోక వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో 'సర్పంచ్ అను నేను..'

- నేడు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్‌ల ప్రమాణ స్వీకారం
- నేటి నుంచి సర్పంచ్ ల చేతిలోకి గ్రామపాలన
- అభివృద్ధి పనులకు కొత్త నాంది




**ములుగు బ్యూరో, డిసెంబర్21(జనం సాక్షి):** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగిశాయి.మొత్తం మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియను సజావుగా ముగించారు. కొత్త సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యుల ఎన్నిక పూర్తి కావటంతో వీరంతా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇందుకోసం పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు సిద్ధం చేసింది.

సోమవారం డిసెంబర్ 22 రోజున కొత్త సర్పంచ్ ల చేతుల్లోకి గ్రామ పాలన పగ్గాలు వెళ్లనున్నాయి.సర్పంచులతో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులతో కూడా ప్రమాణస్వీకారం చేస్తారు.దీంతో ప్రత్యేకాధికారుల పాలన ముగుస్తుంది.వీరి ప్రమాణస్వీకారాలకు సంబంధించి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఈ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.డిసెంబర్ 22 సోమవారం రోజున పంచాయతీరాజ్ పెట్టిన ముహూర్తానికి కొత్త పాలకవర్గాలతో మొదటి సమావేశం జరగనుంది. ప్రమాణపత్రంపై సంతకం చేసిన అనంతరం గెలిచినవాళ్లు బాధ్యతలను చేపడతారు. ఈ నెల 17 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.మరోవైపు కొత్త పాలకవర్గం రావటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వార్డుల్లో నెలకొన్న సమస్యలకు సరైన పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు.మొత్తం 31 జిల్లాల్లోని 564 మండలాల్లో గల 12,728 పంచాయతీలు, 1,12,242 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు.ఇప్పటికే వీటిలో ఫలితాలు తేలిపోయాయి.కొన్నిచోట్ల ఏకగ్రీవాలు కూడా అయ్యాయి.కోర్టు కేసుల నేపథ్యంలో రాష్ట్రంలోని 32 గ్రామపంచాయతీలు, 292 వార్డుల్లో ఎన్నికల నిర్వహణను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది.వీటిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటారు.2024 ఫిబ్రవరిలో పంచాయతీల పాలకవర్గాల గడువు ముగియగా అప్పట్నుంచే ప్రత్యేకాధికారుల పాలనే కొనసాగుతోంది. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి మూడు విడతల్లో ఈ ఎన్నికలను పూర్తి చేసింది.రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు.వాటికి 2024 జనవరిలో పదవీకాలం పూర్తయింది.ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారుల పాలనే కొనసాగుతోంది.ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు రావటంతో ఎన్నికల నిర్వహణ కుదరలేదు.ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లను 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. కుల గణన కూడా నిర్వహించింది.ఈ ఏడాది సెప్టెంబరు 29న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది.కానీ వేర్వేరు పిటిషన్లు దాఖలు కావటంతో అక్టోబరు 9న రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులతో ఎన్నికలు నిలిచిపోయాయి. రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకుండా రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సుప్రీంతో పాటు హైకోర్టు స్పష్టం చేసిది.సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల పరిమితి మేరకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆ వెంటనే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసింది.కొత్త సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు వారి వారి గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# మోదీ, అమిత్ షాలు ప్రమాదకరశక్తులు



- ఈజీఎస్ నుండి మహాత్మాగాంధీ పేరు తీసేయడం మంచి పద్ధతి కాదు
- స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీ తాత స్ఫూర్తిదాయకం
- రాబోయే రోజుల్లో ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- భూపాలపల్లిలో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** దేశంలో నరేంద్ర మోదీ, అమిత్ షాలు ప్రమాదకర శక్తులుగా మారారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో గాంధీ తాత పేరు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ, ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు ఆదివారం ఉదయం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ముందు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపాధి కల్పించి ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ప్రవేశపెట్టగా, పథకాలపై రాజకీయం చేస్తూ, పేరు మార్చడం వారి అవివేకానికి నదర్శనమన్నారు. ఒక స్వాతంత్ర్య సమర యోధుడు అయినటువంటి గాంధీ తాత పేరు తొలగించడం దారుణమన్నారు. ఇలాంటి మతతత్వ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని, పథకాల నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదని అన్నారు. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కుట్ర జరుగుతోం దన్నారు. పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచం లో ఏ దేశంలో లేదన్నారు. గాంధీ ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ నిరసన ధర్నాలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఐఎన్టీయుసీ నాయకులు, సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రంగయపల్లిలో బతుకమ్మ బండకు స్థలం కేటాయింపు

- ఆదర్శ గ్రామమే లక్ష్యంగా ముందుకు సాగుతాం: లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి





**భీమదేవరపల్లి డిసెంబర్ 21(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయపల్లి గ్రామంలో బతుకమ్మ ఆడుకునేందుకు స్థలం లేక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి గ్రామస్తుల చిరకాల కోరికను నెరవేర్చుతూ తన సొంత భూమిలో సుమారు ఎకరం స్థలాన్ని గ్రామపంచాయతీకి అప్పగించారు.ఈ భూమి విలువ సుమారు రూ.30 లక్షల వరకు ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. అంతేకాకుండా బతుకమ్మ బండ అభివృద్ధికి మరో రూ.10 లక్షలు స్వయంగా ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆదివారం బతుకమ్మ బండ స్థలం వద్ద గ్రామస్తుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొబ్బరి కాయ కొట్టి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గత అనేక సంవత్సరాలుగా బతుకమ్మ బండ లేక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామసభలో వ్యక్తమైన అభిప్రాయాల మేరకు తిరుపతిరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం, బతుకమ్మ పర్వదినం నాటికి ఈ స్థలాన్ని సుందరీకరించి మహిళలు ఆనందంగా బతుకమ్మ ఆడుకునేలా అభివృద్ధి చేస్తామని తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు.ఆహ్లాదకర వాతావరణంలో తోటలు సౌకర్యాలతో బతుకమ్మ ఆట స్థలాన్ని తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గ్రామస్తుల ఐక్యతతో కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి రంగయపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. గ్రామపంచాయతీకి భూమి అప్పగించడంపై మహిళలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఈ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా క్రికెట్ టర్నోమెంట్



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్21, (జనంసాక్షి) :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో శూర జిమ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను యువతకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు డా,చితికేశి శ్రీనివాస్, డాక్టర్ ప్రమోద్ చందర్ రెడ్డి లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో శాతకర్ణి యోధస్, శివాజీ సురస్, పృథ్వీరాజ్ వీరాస్, మహారాణ ప్రతాప్ ధీరస్ అనే నాలుగు జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. ప్రారంభ మ్యాచ్ నుంచే హోరాహోరీగా సాగిన పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లకు ప్రోత్సాహం అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శాతకర్ణి యోధస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 89 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య చేధనకు దిగిన మహారాణ ప్రతాప్ ధీరస్ జట్టు అద్భుత ఆటతీరుతో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. దీంతో మహారాణ ప్రతాప్ ధీరస్ జట్టు ట్రోఫీని చేజిక్కించుకొని విజేతగా నిలిచింది. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో డాక్టర్లు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొని విజేతలు, రన్నరప్ జట్లను అభినందించారు. యువత క్రీడల్లో ముందుకు రావాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని వారు సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని క్రీడోత్సవంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు.



## సర్పంచ్‌ను సన్మానించిన పదో తరగతి మిత్రులు

**కాళేశ్వరం, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం సర్పంచ్ గా వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి నూతనంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కాళేశ్వరం లోని మోహన్ రెడ్డి నివాసంలో హన్మకొండ రెడ్డి కాలనీ లోని చంద్ర మెమోరియల్ పాఠశాలలో ఆయనతో 1993 లో పదవ తరగతి చదివిన మిత్రులు మనోహర్ రావు, శరత్ బాబు, వెంకట్రావు, విజేందర్రెడ్డి ,ప్రవీణ్, శిరీష, అనురాధ, మాధవి ,వరప్రసాద్ భాస్కర్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానం చేశారు.అలాగే తమ చిన్ననాటి స్కూల్ జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం 22న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలనాపరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసిన విషయాన్న జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## గుంతలను పూడ్చారు.. ప్రమాదాలు నివారించారు..



**బోథ్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** రహదారి మీదుండే గుంత చిన్నదే కావచ్చు..ఆది పెద్ద ప్రమాదానికి దారి తీయచు.చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా ముందస్తు మేల్కొంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టిన వారవుతాం ఇదే సంకల్పంతో సామాజిక బాధ్యతగా బోథ్ మండల కనుగుట్ట గ్రామానికి చెందిన వివేకానంద యువకులు ముందుకు వచ్చారు.. పోచర ఫ్యాక్టరీ నుండి సొనల వైపు వెళ్ళే రహదారి గుండా ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి.దీంతో నిత్యం వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. మరికొందరు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలయ్యారు.యువకులు స్పందించి సామాజిక బాధ్యతగా గుంతలను పూడ్చి స్థానికుల ప్రశంసలకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో శ్రీకాంత్,వినోద్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్నా

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్
- అన్ని పార్టీలకు కావాల్సిన నాయకుడు ఒకే ఒక్క మగాడు కడియం శ్రీహరి
- గత ఎమ్మెల్యే అభివృద్ధి చేసింది ఏమీ లేదు
- రెండు సంవత్సరాల్లో 1400 కోట్ల నిధులు తెచ్చా
- నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే, ఎంపీ




**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచినా నియోజకవర్గం అభివృద్ధి కొరకు నేను బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎంఎల్ఏ కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవ రణలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పం చులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యుడు కడియం శ్రీహరితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం శాలువాలు, బొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కడియం శ్రీహరి మాట్లాడుతూ మొన్న ఓడిపోయిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు నిరుత్సాహ పడవద్దని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక సర్పంచులను గెలుచుకున్నామని, నియోజకవర్గం లో 1,25,000 ఓట్లు వచ్చా యని గతంలో కంటే ఎక్కువ బలపడ్డామని అన్నారు.

అధికారం శాశ్వతం కాదని, అవకాశం వచ్చినప్పుడు నిజాయితీ గా పని చేస్తే ప్రజలు గుర్తు పెట్టకుంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున మన సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధి కి తొడ్పడాలని, నేను మాట ఇచ్చిన మాట ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ప్రతీ గ్రామా నికి 25 లక్షలు నిధులు, గెలిచినా సర్పంచ్ లకు 10 లక్షలు ప్రభుత్వం నుంచి ఇస్తానని,మీరు నిజాయితీగా, నీతిగా,ఎక్కడ అవినీతి లేకుండా పనిచేయాలని,ఇంది రమ్మఇండ్లకొరకు చైర్మన్ గా సర్పంచులనే పెడతామని, గ్రామాలలో ఎక్కువ తక్కువ హామీలిచ్చి ఆగం కావొద్ద ని అన్నారు. బీఆర్ఎస్ కు పెద్ద పెద్ద గ్రామాలలో ఉనికి లేకుండా పోయిందని, అనేక సంవత్సరాలు పార్టీ ఫిరాయింపులు జరుగుతున్న ఎంత మంది అనర్హత కు లోనయ్యారని ప్రశ్నించారు.కొందరు సిగ్గు లేని మాటలు మాట్లాడుతున్నారని,నియోజకవర్గం అభివృద్ధికి1400 కోట్లు నిధులు తెచ్చానని, ప్రతీ గ్రామానికి సాగు నీరు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నానని, 24 గంటల కరెంట్ కొరకు సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నానని, 100 పడకల హాస్పిటల్, యంగ్ ఇండియా ఇంటిగ్రాటె డ్ స్కూల్ కడుతున్నామని అన్నారు.15 సంవత్సరాల నుండి అధికారం చెలయించిన అతను ఏనాడు అభి వృద్ధి చేయలేదని, గోకుడు గీకుడుతప్ప ఏంపని చేయ లేదని, దళిత బంధు పథకంలో 2 లక్షలు లంచం తీసుకున్నాడని, నియోజక వర్గంలో నీకే గుర్తింపు లేదు నాకేం ఘోర్రకడతావని మాజీ ఎమ్మెల్యే రాజయ్య ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడారు. నా స్టేజీ ముందున్న ఆడబిడ్డలను నా బిడ్డల్లాగే చూసుకుంటున్నానని, కేటీఆర్ మతి స్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని, నన్ను,పోచారంను ఆడ,మొగ అని మాట్లాడుతున్నాడని, నీ తండ్రి కంటే ఎక్కువ వయసు ఉంది,మీ అయ్య 10 సంవత్సరాలు సీఎం గా చేస్తే, నేను 14 సంవత్సరా లు మంత్రిగా పనిచేసానని,నువ్వు అవినీతిల కూరుకు పోయి ఈరోజు కోర్ట్ ల చుట్టూ తిరుగుతున్నావని, బలుపు అహంకారం తో మాట్లాడుతున్నావని కేటీఆర్ ను ఉద్దేశించి అన్నారు. కొందరు నా బొమ్మను పెట్టుకు ని ఊరేగుతున్నారని, అన్ని పార్టీ లకు కావాల్సిన నాయకుడు ఒకే ఒక్క మగాడు కడియం శ్రీహరి అని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బీజేపీ బలహీనపరుస్తుందని, కేంద్రం 90 శాతం నిధులను కేవలం 60 శాతం మాత్రమే చేయడం సరికాదని అన్నారు. నూతన సర్పంచులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. తాను ఎంపీగా గెలిచినప్పుడు ఎంత సంతోషంగా ఉందో,మీరు గెలిచినప్పుడు కూడా అంతే సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇంటిని చక్కదిద్దే మహిళలు గ్రామాన్ని కూడా చక్కగా అభివృద్ధి చేయగ లరని అన్నారు. మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని,తక్కువ కాకూడదని నిరూపించేలా పని చేయాలని మహిళా ప్రజాప్రతినిధులకు ఎంపీ పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి పై ఉన్న నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తున్నారని తెలిపారు. తాను కూడా తన ఎంపీ నిధుల నుంచి నియోజకవర్గ అభివృ ద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, చిల్పూర్ గుట్ట శ్రీబుగ్గులు వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,సర్పంచ్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకు లు బెలిదె వెంకన్న, బూర్ల శంకర్ ముదిరాజ్, రజాక్ యాదవ్, రాజేష్ నాయక్, కొలిపాక సతీష్, పోగుల సారంగపాణి, శివకుమార్, వెంకటయ్య, నూతనంగా గెలిచిన సర్పంచులు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో స్టెల్లా మేరీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**బూర్గంపహాడ్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర స్టెల్లా మేరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరాటే, కుంగ్ ఫు పోటీలలో అత్యధిక ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ సుమలత మాట్లాడుతూ కరాటే అంటే కాళీ చేతులను అని అర్థం. కరాటే శారీర దారుఢ్యం పెంచుకోవడానికి, శత్రువుల నుండి కాపాడుకోవడానికి, కాళీ చేతులను ఆయుధాలుగా మార్చుకోవడమే కరాటే ముఖ్య ఉద్దేశమన్నారు. గణేష్ సాయి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ కరాటే పోటీలలో స్టెల్లా మేరిస్కూల్ విద్యార్థులు 13 మంది పోటీలో పాల్గొనగా గోల్డ్ మెడల్స్ 5. బాలికలు 2, బాలురు 3, సిల్వర్ మెడల్స్ 5 బాలికలు 2. బాలురు మూడు, బ్రౌన్స్ 5. బాలికలు 1, బాలురు 4.అత్యధిక ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ పోటీలలో స్టెల్లా మేరీ స్కూల్ సత్తా చాటినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. చదువుతోపాటు కరాటే విద్యను కూడా స్టెల్లా మేరీ స్కూల్లో మాస్టర్ కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఇటీవలే జరుగుతున్న శత్రువుల దాడులను విద్యార్థులు ఎదుర్కోవాలంటే బాల్యం నుంచె కరాటే శిక్షణ తరగతులు విద్యార్థులకు తప్పనిసరి అని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్న విద్య కరాటే అని కొనియాడారు.

## లోక్ అదాలత్‌లో 10618 కేసులు పరిష్కారం



**దేవరకొండ, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** జాతీయ లోక్ అదాలత్‌లో చిన్న చిన్న తగాదాలను స్నేహ పూర్వక వాతావరణంలో రాజీచేసుకుంటే కుటుంబాల శ్రేయస్సుతోపాటు,ఆర్థిక ప్రగతి కలుగుతుందనీ దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కమ్,మండలం న్యాయ సేవా సంస్థ అధికారి చైర్మన్ కె.అనిత పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయవాదులు, పోలీసు శాఖ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితోపాటు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి స్నేహ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కెవిఎస్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందరేగా సీనియర్ సివిల్ జడ్జ్ కె.అనిత మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో ఇరువర్గాల ఆమోదం ఉంటుందనీ,కాబట్టి ఇద్దరూ గెలిచినట్లుగా భావించాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ తో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు డబ్బుతో పాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు.ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ లలో కలిపి మొత్తం 10618 కేసులు పరిష్కరించి డి డి,జరిమానాల ద్వారా రూపాయలు సమకూరాయని పేర్కొన్నారు. ఈ సందరేగా మిగతా జడ్జిలు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మాట్లాడుతూ వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య,అన్నదమ్ముల మధ్య జరిగిన అభివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. కేసులతో గొడవలు పెట్టుకోవద్దని, పంథాలకు పోకుండా కేవలం రాజీమార్గమే ఉత్తమమైందని సూచించారు. న్యాయవాదులు, పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజల్లో అవగాహన కల్పించి ఎక్కువ కేసులు పరిష్కరించే దిశగా అవగాహన కల్పించారు. రెట్టింపు ఉత్సాహంతో కేసులను పరిష్కరించు కోవడంపై వర్షం వ్యక్తం చేశారు. ఏపిపిలు, బార్ అధ్యక్షులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు అధికారులు, కాక్షిదారులు పాల్గొన్నారు.

## రాజీ పడటం వల్ల ఇరుపక్షాలకు గెలుపు లభిస్తుంది



**చౌటుప్పల్, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజీ పడటం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని,ఇరుపక్షాలకు గెలుపు లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జ్ మహతి వైష?వి అన్నారు. పట్టణ కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అదాలత్‌లో పెద్ద ఎత్తున కక్షిదారులు పాల్గొని తమ వివాదాలను పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోనే చౌటుప్పల్ కోర్టు పరిధిలో అత్యధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే తీర్పుపై మళ్ళీ అప్పీలు ఉండదని, వివాదానికి ఇక్కడితోనే ముగింపు పడుతుందన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, తడక మోహన్, తాడూరి పరమేష్, బడుగు శ్రీకాంత్, గంగాదేవి రవీందర్, ఏజీపీ మక్తాల నరసింహ, ఏపీపీ ఖాజా నిజాముద్దీన్, కోర్టు సూపరింటెండెంట్ చంద్రిక, సిబ్బంది ఉమర్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణకు ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను పటిష్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**బూర్గంపహాడ్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** విపత్తుల నిర్వహణకు ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (ఈఓసి)ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రం ప్రభుత్వ కళాశాలలో ఆదివారం మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందనతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు అప్రమత్తత అత్యంత అవసరమన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 22వ తేదీన విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మ ృణాల్ శ్రేష్ట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి విపత్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (ఈ ఓ సి)ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ, విపత్తుల సమయంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో ఈ ఓ సి కీలక పాత్ర పోషిస్తుందని, ఇందులో జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, ఫైర్, పోలీస్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ తదితర విభాగాలు సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఈ ఓ సి ద్వారా విపత్కర పరిస్థితుల్లో చేపట్టవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సామాగ్రి, వనరులు, పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

- మాజీ శాసన మండలి సభ్యులు, అలుగుబెల్లి నర్సిరెడ్డి

**తుంగతుర్తి, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై ఉపాధ్యాయులు తీసుకోవాలని పూర్వ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ విస్త ృత సమావేశాలు తుంగతుర్తి మండల శాఖ ఆతిథ్యం తో తుంగతుర్తి మండల కేంద్రంలోని షేక్ సయ్యద్ ప్రాంగణం (బండారు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో) లోటీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా మాత్రమే విద్యార్థులలో విద్యాభ్యాసము సరియైన రీతిలో జరుగుతున్నదని ప్రతి తరగతికి కనీస విద్యార్థుల సంఖ్య ఉండేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటీకరణ , సరళీకరణ, ప్రపంచీకరణకు ప్రభావితం కాబడి ఆర్థిక పరంగా మధ్యతరగతి లో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉద్యమాలే శరణ్యమని తెలిపారు, 2023 జూలై నుంచి అమలు కావలసిన పే రివిజన్ కమిషన్ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను,దీరకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సరెండర్ బిల్లులు, టిఎస్జిఎల్ఐ బిల్లులు ,మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని కేజీబీవీ ఉద్యోగులకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ జిల్లా కమిటీ విస్త ృత సమావేశాల్లో భాగంగా ముందుగా జాతీయ జెండా, ఎస్టిఎఫ్ఐ పతాకము, టీఎస్ యుటిఎఫ్ పతాకాలను సీనియర్ నాయకులు భీమిరెడ్డి సోమిరెడ్డి, జోగునూరి దేవరాజు ,ఓరుగంటి అంతయ్యలు ఆవిష్కరించారు అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు. అంతకుముందు మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ ,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేశం, కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కే అరుణ, భారతి ,జిల్లా కోశాధికారి వెంకటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జె కమల, టాప్రాజిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఏ మంగ , పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, సిఐటియు బాధ్యులు బుర్ర శ్రీనివాస్ కెవిపిఎస్ బాధ్యులు టి యాదగిరి ,జిల్లా



కార్యదర్శిలు ఆర్ దామోదర్ ,ఎన్ నాగేశ్వరరావు ,ఎస్ సోమయ్య, విరమేష్ ,బి ఆడం, సిహెచ్ రమేష్, డిలాలు ,ఎం రవీందర్, కే బాల సైదిరెడ్డి ,కే పాండురంగ చారి, కే జ్యోతి ,ఎన్ సాంబయ్య ,టి.ఏ జనార్ధన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు ,డి శ్రీనివాస చారి , ఆర్ శ్రీను,ఆర్ శ్రీనయ్య, పి అభినవ్ , పి ఆనంద్ తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ మండల బాధ్యులు బి నవీన్ కుమార్ బి శ్రీనివాస్ పి ఎల్లయ్య జి ఆంజనేయులు పి ప్రేమయ్య సిహెచ్ కలమ్మ జి సుధాకర్ , స్రవంతి ఎన్ సైదా ఎం యాదయ్య,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు,సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంగన్న కుంటపై నిర్మాణాలు పక్కా కబ్జాలే..!

- నిర్ధారించిన ఇరిగేషన్ అధికారులు
- రెవెన్యూ కార్యాలయానికి, మున్సిపల్‌కు నివేదిక
- గతంలోనే వెలికితీసిన జనంసాక్షి
- దుండిగల్ రెవెన్యూ అధికారులు మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి..?



**నిజాంపేట్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు ప్రభుత్వ స్థలాలు కాపాడాలనే లక్ష్యంతో ఎన్ని ఒడిదుడుకులు ఆరోపణలు వచ్చిన ప్రతిష్టాత్మకంగా తీసుకొని హైడ్రా ద్వారా ఇప్పటికే ఎన్నో ప్రభుత్వ స్థలాలను ద్వారా నియంత్రించి కాపాడుతున్న తరుణంలో సైతం కుంటలను కబ్జా చేసేందుకు పట్టు వదలని అక్రమణదారులు రెవెన్యూ అధికారులకు ఇరిగేషన్ అధికారులకు సవాలు విసిరుతోనే కబ్జాలు చేపడుతున్నారు. 'కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండల రెవెన్యూ పరిధిలోని లోని సారెగూడెం గంగన్నకుంట సర్వేనెంబర్ 276 బఫర్ జోన్లో గతంలో ఆక్రమణదారులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడంతో రెవెన్యూ అధికారుల ద ృష్టికి తీసుకురావడంతో చర్యలు తీసుకొని నియంత్రించారు. గత రెండు సంవత్సరాల కాలంగా స్తబ్దతగా ఉన్న అక్రమనాధారులు మరల ఏకంగా రూములను నిర్మించడంతో నియంత్రించవలసిన రెవెన్యూ మండల మౌనం దాల్చడంతో ఈ కబ్జా వ్యవహారం మరల అక్రమ నిర్మాణాలపై జనం సాక్షి పత్రిక ద్వారా రెవెన్యూ అధికారుల, ఇరిగేషన్ శాఖ అధికారులకు సైతం ద ృష్టికి తీసుకురావడంతో సర్వే నిర్వహించి చర్యలు చేపడతామన్న ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎట్టకేలకు పూర్తి నిజనిర్ధారణతో సర్వే నిర్వహించి బఫర్ జోన్ లో కబ్జా చేసి రెండు వైపులా తొమ్మిది మీటర్ల తో కలిపి అక్రమ నిర్మాణాలను చేపట్టారని నిర్ధారించి వారి నివేదికను రెవెన్యూ అధికారులకు పంపించడం జరిగింది. ఈ కుంట కబ్జా వ్యవహారం పై కొత్తగా ఇటీవలే బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్న మండల తాహసిల్దార్ స్పందిస్తూ, ఇరిగేషన్ అధికారుల సర్వే రిపోర్ట్ ఆధారంగా ఆర్ ఐ కి తెలిపి చర్యలు తీసుకుంటామని తెలిపినా, ఇప్పటివరకు అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామన్న ఆర్ ఐ గంగన్న కుంట పై మౌనందాల్చడం గమనార్హం. తహసిల్దార్ లు మారిన దుండిగల్ మండలంలో భూకబ్జాలు ఆగడం లేదని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారుల నివేదిక ప్రకారం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, పదేపదే కుంటలో కబ్జాలకు పాల్పడుతున్న అక్రమణాదార్లపై మండల తాసిల్దార్ చర్యలు తీసుకోవాలని అట్టి స్థలాన్ని ప్రజాప్రయోజనాలు ఉపయోగపడే విధంగా కాపాడాలని స్థానికులు కోరుచున్నారు.

## కారులో చెలరేగిన మంటలు

- తృటిలో తప్పిన ప్రమాదం



**టేకులపల్లి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగి కాసేపట్లో నడిరోడ్డుపై కాలి బూడిదైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలో లాలు తండా గ్రామ సమీపంలో ఆదివారం జరిగింది. పాల్వంచ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు లాకావత్ కిషన్, తన భార్య లక్ష్మితో కామేపల్లి మండలంలోని గోవిందరాలలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి కారులో బయలుదేరారు. కారుకొండ రామవరం క్రాస్ రోడ్డు దాటిన తర్వాత లాలు తండా సమీపంలో అకస్మాత్తుగా కారులో కాలుతున్న వాసనతో పాటు పొగలు రావడంతో కారును ఆపి దిగి పరుగెత్తారు. వెంటనే కారులో మంటలు చెలరేగి కాసేపట్లో కారు పూర్తిగా దగ్ధమైంది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కారులో నడిరోడ్డుపై మంటలు చెలరేగడంతో ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. బాధితులు టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి




**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడటానికి యువత ముందుకు రావాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర్ రావు పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ అండ్ ఎస్ఏసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్‌ల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర్ రావు మాట్లాడుతూ మానవత్వమే మతమని, ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలన్నారు. యువత రక్తదానంపై ఉన్న మూఢనమ్మకాలను విడనాడి స్వఛ్ఛందంగా పాల్గొనాలని సూచించారు. అన్ని దానాలలో రక్తదానమే మిన్న అని, రక్తదానం ప్రాణదానంతో సమానమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్

- ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్




**భద్రాచలం, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** భద్రాచలం నుంచి చర్ల వెళ్లే రహదారిలోని తిరుమల వైన్స్ షాప్ దగ్గరలో మద్యం మత్తులో కొందరు యువకుల మధ్య ఘర్షణ జరిగి కొంత మంది యువకులు డిసెంబర్ 17వ తేదీన సజ్జ రవి అనే వ్యక్తిపై మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి కత్తులతో పొడిచి హత్య చేసిన కేసు కు సంబంధించి ప్రధాన నిందితులను భద్రాచలం సీఐ ఎం నాగరాజు ఆదివారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ సమక్షంలో పేర్కొన్నారు. మిగిలిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన పట్టుబడిన నిందితుల వివరాలు.. భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ పంగి శివ (24), భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన రాడ్ బెండింగ్ వర్కర్ బోయిన దుర్గా ప్రసాద్ (24), భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీకి చెందిన కార్ డ్రైవర్ జలకం నాగరాజు (24) లతో పాటు మరొక 6 గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరిచినట్లు తెలిపారు. మిగిలిన ముద్దాయిల వివరాలు.. భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీ కి చెందిన కూలీ పని చేసే బొడ్డు అఖిల్ (21), భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీకి చెందిన తాపీ పని చేసే లంకపల్లి వెంకటేష్ (24), భద్రాచలం టెంపుల్ రోడ్డు కు చెందిన విద్యార్థి ముత్యాల జయరాం (23), భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన తాపీ పని చేసే రిక్కా వీర శివ శంకర్ రెడ్డి (25), భద్రాచలం ఎంపీ కాలనీకి చెందిన రాడ్ బెండింగ్ వర్కర్ కాపుల శివ అలియాస్ శివప్రసాద్ (35), భద్రాచలం ఎంపి కాలనీకి చెందిన రాడ్ బెండింగ్ వర్కర్ కాపుల కృష్ణ ముద్దాయిల కోసం పోలీస్ బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తూన్నాయని భద్రాచలం సిఐ ఎం. నాగరాజు తెలిపారు.

# సామాన్యుల పాలిట వరం లోక్ అదాలత్

- జూనియర్ సివిల్ జడ్జి, మొహమ్మద్ గౌస్ పాషా

**తుంగతుర్తి, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** ఒక్కసారి కోర్టు మెట్లు ఎక్కితే ఏళ్లు తిరగవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అందుకే రాజీమార్గం పెంచుకొని రాజీ పడటానికి లోక్ అదాలత్ సామాన్యుల పాలిట వరమని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన జాతీయ మెగా అదాలతో పాల్గొని మాట్లాడారు, సుదీరికాలంగా సివిల్, క్రిమినల్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్న కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించవచ్చు అని అన్నారు, క్షణికావేశంలో జరిగే తప్పుల వల్ల కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు, దీనివల్ల అనేకమంది కక్షిదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవడంతో సంతోషపడుతున్నారని అన్నారు, దీనివల్ల ఇబ్బందులు తప్పుతున్నాయని అన్నారు, కేసుల పేరుతో సంవత్సరాలపాటు కోర్టుల చుట్టూ తిరగడం వల్ల కక్షిదారులకు ఇబ్బందులు తప్పవని అన్నారు, దీనివల్ల రెండు వర్గాలకు రాజీ కుదిర్చి శాశ్వత పరిష్కారం చూపెడుతుందన్నారు. చిన్న చిన్న గొడవలు నుండి ఆర్థిక లావాదేవీలు, భీమ, భూ వివాదాలు, అత్తింటి వేధింపులు, మనోవర్తి, చట్టరీత్య రాజికి అర్హమైన కేసుల్లో పైసా ఖర్చు లేకుండా రెండు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు, దీంతో కేసుల నుంచి బయటపడుతూ కక్షిదారులు ఊపిరి పీల్చుకుంటున్నారని అన్నారు, రెండు వర్గాల పరస్పర అంగీకారంతో కేసుల సమస్య పరిష్కారమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నపర్తి జ్ఞాన సుందర్, ఉపాధ్యక్షుడు కారింగుల వెంకటేశ్వర్లు, సభ్యులు వజీర్, బానోతు ప్రతాప్, సతీష్, వంగాల నాగరాజు, మల్లెపాక రవికుమార్, ఓర్సు రాజు, సర్కిల్ సిఐలు నరసింహారావు,



నాగేశ్వరరావు, ఎస్సైలు క్రాంతి కుమార్, నాగరాజు, వీరన్న, సైదులు, మహేష్, వెంకట్ రెడ్డితోపాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞాన సుందర్, ఉపాధ్యక్షుడు కా రింగుల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# విపణి

## వీధి దీపాల కింద చదువుకుని..

**ప్రపంచ గుర్తింపు పొందిన రఘునాథ్ అనంత్ మషేల్కర్ దిగ్గజ శాస్త్రవేత్తకు ముఖేశ్ అంబానీ ఘన నివాళులు**




**ముంబై:** శాస్త్రీయ రంగంలో ప్రతిభను "నవ భారత్" స్ఫూర్తిని కొనియాడుతూ జరిగిన ఒక ప్రత్యేక సాయంత్రం వేళ, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ..దిగ్గజ శాస్త్రవేత్త డాక్టర్ రఘునాథ్ అనంత్ మషేల్కర్‌కు ఘన నివాళులర్పించారు. డాక్టర్ మషేల్కర్ రికార్డు స్థాయిలో 54 గౌరవ డాక్టరేట్లు పొందిన అసాధారణ విద్యా మైలురాయిని పురస్కరించుకుని, ఒక ప్రత్యేక సన్మాన కార్యక్రమం, పుస్తకావిష్కరణ నిర్వహించారు.ఈ వేడుకలో ప్రొఫెసర్ ఎం.ఎం. శర్మ, మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి చంద్రకాంత్ పాటిల్, శాస్త్రీయ రంగానికి చెందిన ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొన్నారు. సభికులను ఉద్దేశించి అంబానీ మాట్లాడుతూ, ముంబై వీధి దీపాల కింద చదువుకున్న ఒక సామాన్య బాలుడు ప్రపంచ స్థాయి శాస్త్రీయ ఐకాన్‌గా ఎదిగిన డాక్టర్ మషేల్కర్ ప్రయాణాన్ని వివరించారు."డాక్టర్ మషేల్కర్ జీవిత ప్రయాణంలో నేను ఆధునిక భారతదేశ ప్రయాణాన్ని చూస్తున్నాను," అని అంబానీ పేర్కొన్నారు. "అతను పేదరికం నుంచి ప్రపంచ స్థాయి గౌరవం వరకు ఎదిగారు. దీనికి కారణం వారి తల్లి అంజనీ గారి ప్రేమ, ఆయన ఉక్కు సంకల్పమే."చాలామంది జీవితంలో ఒక డిగ్రీ పొందడానికే కష్టపడతారని, కానీ మషేల్కర్ గారు 54 డాక్టరేట్లు సాధించారని అంబానీ కొనియాడారు. అంత ఎదిగినా ఆయన ఎంతో వినయంగా ఉంటారని, "పండ్లతో నిండిన చెట్టు ఎప్పుడూ కిందకే వంగి ఉంటుంది" అనే సామెత ఆయనకు సరిగ్గా సరిపోతుందని అన్నారు.రిలయన్స్ ఇండస్ట్రీస్‌పై డాక్టర్ మషేల్కర్ చూపిన ప్రభావం ఈ ప్రసంగంలో ప్రధానాంశంగా నిలిచింది. రిలయన్స్‌ను కేవలం ప్రాజెక్టులను అమలు చేసే సంస్థ నుంచి సైన్స్ ఆధారిత ఆవిష్కరణల దిశగా మళ్లించడంలో మషేల్కర్, ప్రొఫెసర్ ఎం.ఎం. శర్మల పాత్ర కీలకమని అంబానీ అంగీకరించారు. 2000వ సంవత్సరంలో మషేల్కర్ సూచన మేరకు స్థాపించబడిన రిలయన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కంపెనీ సంస్కృతినే మార్చివేసిందని ఆయన వెల్లడించారు.

# వారంలోనే రూ.16వేలు

## బంగారాన్ని మించి వెండి ధరలు ఇంతలా పెరగడానికి కారణమేంటి?



**బంగారం ధరలు మాదిరిగా కాకుండా.. వెండి ధరలు ఊహకందని రీతిలో పెరిగిపోతున్నాయి. వారం రోజుల్లో (డిసెంబర్ 14 నుంచి 20 వరకు) సిల్వర్ రేటు ఏకంగా రూ. 16,000 పెరిగింది.దీన్ని బట్టి చూస్తే వెండి రేటు ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.**

**ముంబై:** బంగారం ధరలు మాదిరిగా కాకుండా.. వెండి ధరలు ఊహకందని రీతిలో పెరిగిపోతున్నాయి. వారం రోజుల్లో (డిసెంబర్ 14 నుంచి 20 వరకు) సిల్వర్ రేటు ఏకంగా రూ. 16,000 పెరిగింది.దీన్ని బట్టి చూస్తే వెండి రేటు ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.2025 డిసెంబర్ 14న రూ. 2,10,000 వద్ద ఉన్న కేజీ వెండి రేటు.. 20వ తేదీ నాటికి రూ. 2,26,000లకు చేరుకుంది. దీన్నిబట్టి చూస్తే.. ఒక గ్రామ్ సిల్వర్ రేటు 226 రూపాయలకు చేరిందన్న మాట. వారం రోజుల్లో రెండు రోజులు మాత్రమే తగ్గిన రేట్లు, మిగిలిన నాలుగు రోజులు పెరుగుదల దిశగానే వెళ్లాయి.వెండిని కేవలం.. ఆభరణాల రూపంలో మాత్రమే కాకుండా, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి, టెలికాం, వైద్య సాంకేతికత, బయోఫార్మా వంటి పరిశ్రమలలో విరివిగా ఉపయోగిస్తున్నారు. సౌర ఫలకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ భాగాలలో కూడా సిల్వర్ కీలకంగా మారింది. ఇవన్నీ వెండి డిమాండును అమాంతం పెంచడంలో దోహదపడ్డాయి. ఇది ధరల పెరుగుదలకు కారణమైంది.

### మారిన బంగారం ధరలు

దేశంలో బంగారం ధరలు రోజురోజుకీ మారిపోతున్నాయి. తీవ్రమైన హెచ్చుతగ్గులు, బలమైన రికవరీతో గత వారం రోజుల్లో (డిసెంబర్ 14 – డిసెంబర్ 21) హైదరాబాద్ సహా తెలుగురాష్ట్రాల్లో బంగారం ధరలు గణనీయ మార్పులు నమోదు చేశాయి. 24 క్యారెట్ల మేలిమి బంగారంతోపాటు ఆభరణాలకు వినియోగించే 22 క్యారెట్ల పసిడి లోహం ధరలు మొత్తంగా చూస్తే స్వల్పంగా పెరిగాయి. డిసెంబర్ 14న రూ.1,33,910గా ఉన్న 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర.. పెరుగుతూ.. తగ్గుతూ డిసెంబర్ 21 నాటికి రూ.1,34,180 వద్దకు చేరింది. అంటే ఏడు రోజుల అనంతరం నికరంగా రూ.270 పెరిగింది. ఇక 22 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే డిసెంబర్ 14న రూ.1,22,750తో ప్రారంభమై, డిసెంబర్ 21న రూ.1,23,000 వద్ద కొనసాగుతోంది. నిరకంగా చూస్తే వారం రోజుల్లో రూ.250 ఎగిసింది. బంగారాన్ని ప్రస్తుతం గ్లోబల్ ఇన్వెస్టర్లు 'సేఫ్-హేవెన్'గా కొనుగోలు చేస్తున్నారు. ఆర్థిక అనిశ్చితుల సమయంలో బంగారం డిమాండ్.. ధరలు పెరుగుతున్నాయి.అంతర్జాతీయ బంగారం ధరలు యూఎస్ డాలర్ బలం, అంతర్జాతీయ వడ్డీ రేట్ల నిర్ణయాలపై ఆధారపడి ఉంటాయి. డాలర్ బలంగా మారితే బంగారం ఫ్యూచర్స్‌పై ప్రభావం పడుతుంది. ఇది స్థానిక ధరలను ప్రభావితం చేస్తుంది. డిసెంబర్‌లో పండుగలు, శుభదినాలు, పెళ్లి సీజన్ మొదలైన సందర్భాల నేపథ్యంలో బంగారం కొనుగోలు ఎక్కువగా ఉంటుంది. ఈ డిమాండ్ కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తోంది.ఇక స్థానికంగా ఉన్న పన్నులు, సరఫరా, డిమాండ్ కూడా రోజువారీ పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. సీజనల్ డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు ధరలు పెరిగే అవకాశం ఉంది.

## జనవరి 1 నుంచి ఎంజీ కార్ల ధరల పెంపు

**ముంబై:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ ఇండియా తమ వాహన ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయి.వాహన మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు 2% వరకు ఉంటుందని వివరించింది. ముడిసరకు ధరలు పెరగడం, ఉత్పత్తి వ్యయాలు భారం కావడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ పేర్కొంది. మెర్సిడెస్ బెంజ్ ఇండియా, బీఎమ్‌డబ్ల్యూ వాహన ధరలు సైతం జనవరి 1 నుంచి పెరుగనున్న సంగతి తెలిసిందే. అటు బీఎండబ్ల్యూ మోటోరాడ్ కూడా తమ బైక్‌ల ధరలను 6 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెంపు జనవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. డాలరు, యూరోలతో పోలిస్తే రూపాయి మారకం కొద్ది నెలలుగా గణనీయంగా పడిపోతుండటం, ముడి పదార్థాలు .. లాజిస్టిక్స్ వ్యయాలు పెరిగిపోతుండటం రేట్ల పెంపునకు కారణమని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ హర్‌దీప్ సింగ్ బ్రార్ తెలిపారు.




### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 6.60 | ₹ 6.62 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,23,000 (22 క్యారెట్లు) | ₹ 1,34,180 (24 క్యారెట్లు) |
| --- | --- |

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్


₹ 2,26,000

## ఫుడ్ డెలివరీ యాప్‌లు వద్దు బాబోయ్..

**న్యూఢిల్లీ:** దేశంలో ఫుడ్ డెలివరి యాప్‌లు విస్తృతంగా పెరిగిపోయాయి. వాస్తవంగా ఈ యాప్‌లు రెస్టారెంట్ పరిశ్రమకు కస్టమర్లను, ఆదాయాన్ని అందిస్తున్నాయి. ఈ యాప్స్‌ను నమ్ముకుని హోటళ్లు, రెస్టారెంట్లు నడుస్తున్నాయా..లేక రెస్టారెంట్లపై ఆధారపడి ఫుడ్ డెలివరి యాప్‌లు పనిచేస్తున్నాయా అంటే చెప్పడం కష్టం.అయితే ఇవే ఫుడ్ డెలివరి యాప్‌లు రెస్టారెంట్లకు ఆర్థికంగా, కార్యాచరణపరంగా ఒత్తిళ్లను కూడా తెస్తున్నాయి.

**రెస్టారెంట్ల బేజారుకు కారణాలివే..**

అధిక కమీషన్లు:ఫుడ్ డెలివరీ యాప్‌లపై రెస్టారెంట్ల అసంతృప్తికి ప్రధాన కారణం ప్రతి ఆర్డర్‌పై అవి వసూలు చేపసే కమీషన్. నివేదిక ప్రకారం.. ప్లాట్ ఫామ్ కమీషన్లు కొన్నాళ్లుగా పెరిగిపోయాయి. బిల్లు మొత్తంలో వాటి వాటా గణనీయంగా ఉంటోంది. చాలా మంది రెస్టారెంట్ యజమానులకు, ఆర్డర్ వాల్యూమ్‌లు బలంగా ఉన్నప్పటికీ, కమీషన్ల కారణంగా ఆర్డర్‌కు వచ్చే నికర ఆదాయాలు తగ్గిపోయాయి. "సగటు 'పర్ ఆర్డర్' కమిషన్ 2019లో 9.6 శాతం ఉండగా 2023 వచ్చేసరికి అది 24.6 శాతానికి పెరిగింది.సొంత డెలివరీ యాప్‌ల వైపు రెస్టారెంట్లు:అధిక కమిషన్లు, నియంత్రణల కారణంగా అనేక రెస్టారెంట్లు ఇప్పుడు తమ సొంత డెలివరీ యాప్‌లు, వెబ్‌సైట్లను అభివృద్ధి చేసుకుంటున్నాయి. దీనివల్ల మధ్యవర్తుల అవసరం తగ్గుతుంది. కమిషన్ల భారం ఉండదు. కస్టమర్ డేటాపై పూర్తి నియంత్రణ ఉంటుంది. లాభాల మార్జిన్ మెరుగుపడుతుందని రెస్టారెంట్ల నిర్వాహకులు భావిస్తున్నారు. పెద్ద చైన్ రెస్టారెంట్లు మాత్రమే కాకుండా, మధ్యస్థ స్థాయి హోటళ్లు కూడా వాట్సాప్ ఆర్డర్లు, లోకల్ డెలివరీ బాయ్స్ సహాయంతో ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నాయి.



బ్రాండ్ విలువకు దెబ్బ:ఫుడ్ డెలివరీ యాప్‌లు తరచూ భారీ డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, ఫెస్టివ్ డీల్స్ వంటి వాటిని రెస్టారెంట్లపై ఒత్తిడి చేసి అమలు చేయిస్తున్నాయి. దీని వల్ల రెస్టారెంట్ ధరల స్వతంత్రత కోల్పోతుంది. బ్రాండ్ విలువ తగ్గుతోంది.



**ఎప్‌స్టీన్‌ఫైల్స్ నుంచి**

# ట్రంప్ డాటా మాయం

**అమెరికాలో ఎప్‌స్టీన్ ఫైల్స్ కలకలం కొనసాగుతోంది. డెడ్‌లైన్ గడువు దగ్గర పడుతుండడంతో కీచకుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధం ఉన్న ఫొటోలను, కీలక పత్రాలను బయట పెడుతున్నారు. ఈ క్రమంలో.. అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన కొన్ని ఫైల్స్ మాయం కావడం సంచలనంగా మారింది**

**వాషింగ్టన్:** అమెరికాలో ఎప్‌స్టీన్ ఫైల్స్ కలకలం కొనసాగుతోంది. డెడ్‌లైన్ గడువు దగ్గర పడుతుండడంతో కీచకుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధం ఉన్న ఫొటోలను, కీలక పత్రాలను బయట పెడుతున్నారు.ఈ క్రమంలో.. అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన కొన్ని ఫైల్స్ మాయం కావడం సంచలనంగా మారింది.జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధిం తాజాగా.. 24 గంటల్లోనే కనీసం 16 ఫైళు అదృశ్యమయ్యాయి. అందులో ఒక ఫోటోలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎప్‌స్టీన్‌లతో పాటు ట్రంప్ భార్య మెలానియా, ఎప్‌స్టీన్ క్రైమ్ పార్ట్‌నర్ గిస్లేన్ మ్యాక్స్‌వెల్ ఉన్నట్లు తెలుస్తోంది. మాయమైన ఫైల్స్‌లో ట్రంప్‌కు సంబంధించిన కీలక సమాచారం ఉందనేది హౌజ్ ఓవర్‌సైట్ కమిటీలోని డెమొక్రట్ల ప్రధాన ఆరోపణ. మరోవైపు..ఆ ఫైల్స్‌ను ఎందుకు తొలగించాల్సి వచ్చిందనేదానిపై అధ్యక్ష భవనం వైట్‌హౌజ్ ఇప్పటిదాకా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. పొరపాటున జరిగిందా?.. ఏదైనా కారణంతో చేశారా? అనేదానిపై ప్రకటన వెలువడాల్సి ఉంది. అయితే.. ఇప్పటికే విడుదలైన ఆ డాక్యుమెంట్లలో.. బాధితులను దర్యాప్తు ఏజెన్సీ ఎఫ్‌బీఐ చేసిన ఇంటర్వ్యూలు, అంతర్గత మెమోలు వంటి కీలక పత్రాలు కనిపించకపోవడం కూడా తీవ్ర విమర్శలకు తావిస్తోంది.అమెరికాలో సంచలనం సృష్టించింది జెఫ్రీ ఎప్‌స్టీన్ హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణం. అమెరికన్ ఫైనాన్షియర్, ప్రముఖ ఇన్వెస్టర్ అయిన జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల కేసులో 2004లో తొలిసారి అరెస్ట్ అయ్యి.. కొంత కాలం తర్వాత విడుదలయ్యారు. ఆపై మీటూ ఉద్యమ సమయంలోనూ మరోసారి అరెస్ట్ అయ్యాడు. 2019లో జైల్లో అనుమానాస్పద స్థితిలో మరణించగా.. ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు ప్రకటించారు.ఎప్‌స్టీన్ తనకు సంబంధించిన లిటిల్ సెయింట్ గేమ్స్, గ్రేట్ సెయింట్ గేమ్స్ అనే రెండు దీవుల్లో(ప్రైవేట్ ఐల్యాండ్)లో.. చాలా ఏళ్లపాటు మైనర్ బాలికలు, యువతులపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్నది ప్రధాన ఆరోపణ. అంతేకాదు.. 90వ దశకం నుంచి అమెరికాలో ప్రముఖ ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలకు ఎప్‌స్టీన్ అమ్మాయిలను సప్లై చేశాడని, ఈ వ్యవహారంలో అతని సన్నిహితురాలు గిస్లేన్ మాక్స్‌వెల్ సహకరించారన్న అభియోగాలు ఉన్నాయి(ప్రస్తుతం ఆమె జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు).

### ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో..

మీటూ ఉద్యమం తారాస్థాయిలో నడుస్తున్న టైంలో ఎప్‌స్టీన్ ఫైల్స్ అనేది ప్రధానంగా తెర మీదకు వచ్చింది. ఇది ఈ స్కామ్‌కు సంబంధించిన కీలక పత్రాల వ్యవహారం. ఈ ఫైల్స్‌లో ఎప్‌స్టీన్ టోటల్ కాంటాక్ట్ లిస్ట్, ఫ్లైట్ లాగ్‌లు, అతనికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయని గతంలో దర్యాప్తు సంస్థలు ప్రకటించాయి. వీటిని బయటపెట్టాలని చాలా ఏళ్లుగా డిమాండ్ నడుస్తోంది అక్కడ. అయితే ట్రంప్ అధికారంలోకి వచ్చాక ఆ ఫైల్స్ వివరాలు బహిర్గతం అవుతాయని అంతా భావించారు. అయితే.. అలా జరగలేదు.ఎప్‌స్టీన్ కస్టమర్ల జాబితాలో ట్రంప్ కూడా ఉన్నారని విపక్ష డెమొక్రటిక్ పార్టీ ఆరోపణలు చేస్తూ వస్తోంది. అయితే.. ఒకప్పుడు అతనితో స్నేహం ఉండేదని, అరెస్ట్ తర్వాత అతన్నొక మానవ మృగంగా భావించి దూరం పెట్టానని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఆ ఫైల్స్‌ను పారదర్శకంగా రిలీజ్ చేయించేందుకు తాను సిద్ధమని అంటూనే.. జాప్యం చేస్తూ వచ్చారాయన. ఈ క్రమంలో.. సొంత రిపబ్లికన్ పార్టీ నేతలు కూడా డిమాండ్ చేస్తుండటంతో ట్రంప్ ఇరకాటంలో పడ్డారు. వాటిని బయట పెట్టాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ కూడా బిల్లును ఆమోదించడంతో ఇటీవలే దానిపై సంతకం పెట్టారు. డిసెంబర్ 19 నాటికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ అన్ని ఫైళ్లను విడుదల చేయాల్సి ఉంది.

### లేటెస్ట్ రిలీజ్‌లో..

మొత్తం 3 లక్షలకు పైగా డాక్యుమెంట్లు, 3,500 ఫైల్స్, భారీగా ఫోటోలను ఇప్పటిదాకా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ విడుదల చేసింది. ఇందులో.. ఆయుర్వేదం, అందులో పేర్కొన్న పలు మసాజ్ పద్ధతుల గురించిన ప్రస్తావన ఉండటం విశేషం. అలాగే.. ట్రంప్ సహా పలువురు రాజకీయ, సినీ, ఇతర రంగాల ప్రముఖులు ఎప్‌స్టీన్‌తో సన్నిహితంగా ఉన్న ఫోజులు, ఆయన ఐల్యాండ్‌లో సేదతీరిన దృశ్యాలు బయటకు వచ్చాయి. ఐల్యాండ్స్‌లోని విలాసాలు.. అలాగే కొన్ని నగ్న ఫొటోలు కూడా అందులో ఉన్నాయి. డెమొక్రటిక్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు డెమొక్రటిక్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కుసంబంధించి మాత్రం చాలా ఫొటోలు ఉండటం విశేషం. వాటిలో ఆయన హాట్ టబ్‌లో, పూల్‌లో పలువురు మహిళలతో సేదదీరుతూ కనిపిస్తున్నారు. ఆయనేగాక పాప్ స్టార్ మైకేల్ జాక్సన్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, నాటి పలువురు హాలీవుడ్ హీరోలు ఎప్ స్టీన్ పార్టీలకు హాజరైన ఫొటోలు కూడా విడుదలైన ఫైల్స్‌లో ఉన్నాయి. ఇప్పటిదాకా రిలీజ్ అయిన ఫొటోల్లో.. ఫైల్స్‌లో డొనాల్డ్ ట్రంప్‌కు ఇబ్బంది కలిగించే అంశాలేవీ పెద్దగా లేవు. ఆయనకు సంబంధించి అభ్యంతరకరంగా లేని కొన్ని ఫొటోలు మాత్రమే ఉన్నాయి.




## 'ఘోస్ట్ పేయిరింగ్'తో జాగ్రత్త!

### వాట్సాప్‌లో కొత్త తరహా మోసం..

**హైదరాబాద్:** టెక్నాలజీ పెరుగుతున్న వేళ.. రోజుకో కొత్త స్కామ్ పుట్టుకొస్తోంది. ఇప్పుడు తాజాగా 'ఘోస్ట్‌పెయిరింగ్' పేరుతో వాట్సాప్ స్కామ్ వెలుగులోకి వచ్చింది.దీని గురించి పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. వాట్సప్‌లోని డివైజ్ లింక్ ఫీచర్ ద్వారా.. ఓటీపీ, పాస్‌వర్డ్స్, వెరిఫికేషన్స్ వంటి వివరాలతో సంబంధం లేకుండానే స్కామర్లు.. యూజర్స్ ఖాతాల్లోకి చొరబడతున్నారు. దీనినే టెక్ నిపుణులు ఘోస్ట్‌పెయిరింగ్ అంటున్నారు.సోషల్ ఇంజినీరింగ్ ద్వారా.. సైబర్ నేరగాళ్లు ఘోస్ట్‌పెయిరింగ్ మోసాలకు పాల్పడుతున్నారు. స్కామర్లు.. యూజర్ల వాట్సప్‌కు తెలిసిన కాంటాక్టుల ద్వారా లేదా అనే మోసపూరిత మెసేజ్ వస్తుంది. ఇలాంటి మెసేజ్‌లో ఇంటర్నల్‌గా వేరే లింక్ ఉంటుంది. కాబట్టి యూజర్లు తమకు వచ్చిన లింక్ క్లిక్ చేయగానే.. ఒక ఫేక్ వెబ్‌పేజ్ ఓపెన్ అవుతుంది.ఓటీపీ గానీ, స్కానింగ్ లేకుండా.. మీకు తెలియకుండా మీ వాట్సాప్ ఖాతా హ్యాకర్ల డివైజ్‌కు కనెక్ట్ అవుతుంది. ఒక్కసారి వారి చేతికి చిక్కితే.. మీ వ్యక్తిగత చాటింగ్స్, ఫోటోలు, వీడియోలు అన్నీ చూస్తారు. మీ కాంటాక్ట్స్ లిస్ట్ దొంగిలిస్తారు. మీ పేరుతో ఇతరులకు సందేశాలు పంపి మోసాలకు పాల్పడతారు. చివరికి మీ ఖాతాను మీరే వాడుకోలేక లాక్ చేస్తారు.

ఘోస్ట్‌పెయిరింగ్ స్కామ్ నుంచి తప్పించుకోవడం ఎలా

మీకు తెలియని లేదా.. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు. వాట్సాప్ సెట్టింగ్స్‌లో ఆప్షన్‌ను తరచూ పరిశీలించండి. తెలియని డివైజ్‌లు ఉంటే వెంటనే రిమూవ్ చేయండి.

వీసీ సజ్జనార్ ట్వీట్

వాట్సాప్ ఘోస్ట్‌పెయిరింగ్ ఫీచర్ గురించి.. వీసీ సజ్జనార్ ట్వీట్ చేసారు. ఇందులో.. "హేయ్.. మీ ఫొటో చూశారా? అంటూ ఏదైనా లింక్ వచ్చిందా? తెలిసిన వారి నుంచి వచ్చినా సరే.. పొరపాటున కూడా క్లిక్ చేయకండి" అని వెల్లడించారు.

# ఎవరి ముందూ తలవంచం

- ప్రపంచం ముందు సగర్వంగా నిలుస్తాం
- రాడికల్ నేత ఒస్మాన్ హాది అంత్యక్రియల్లో యూనస్ ప్రతిజ్ఞ

**ఢాకా(జనంసాక్షి):** బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ ముహమ్మద్ యూనస్ శనివారం రాడికల్ నేతగా పేరున్న షరీఫ్ ఒస్మాన్ హాది అంత్యక్రియల్లో పాల్గొన్నారు. హాది ఆలోచనలు, సిద్ధాంతాలను తరతరాలకు కొనసాగిస్తామని ఆయన ప్రతిజ్ఞ చేశారు.గత వారం గుర్తుతెలియని దుండగుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడి మరణించిన హాదికి వేలాది మంది నివాళులు అర్పించారు. అంత్యక్రియల సందర్భంగా యూనస్ మాట్లాడుతూ.. ఇది వీడ్కోలు కాదు, ఒక ప్రతిజ్ఞ. హాది మాకు చెప్పిన మాటలను మేం నెరవేరుస్తాం. మా తరాలే కాదు, రాబోయే తరాలూ ఈ వాగ్దానాన్ని కొనసాగిస్తాయి. హాది ప్రజలతో మమేకమయ్యే తీరును, రాజకీయ దృక్పథాన్ని యూనస్ ప్రశంసించారు. ఆయన మానవత్వం, జీవన విధానం, రాజకీయ ఆలోచనలను దేశం ఎప్పటికీ మర్చిపోదని పేర్కొన్నారు.ప్రపంచం ముందు తల



ఎత్తుకుని నడుస్తాం. ఎవరి ముందూ తలవంచం అని యూనస్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో పాల్గొనాలన్న హాది ఆశయాన్ని యూనస్ గుర్తుచేశారు.ఎన్నికల ప్రచారం ఎలా ఉండాలో ఆయన చూపిన మార్గాన్ని తాము స్వీకరించామని తెలిపారు. హాది ఇచ్చిన స్ఫూర్తి ప్రజాజీవితంలో సజీవంగా కొనసాగుతుందని చెప్పారు.32 ఏళ్ల హాది బంగ్లాదేశ్‌లో 2024 విద్యార్థి ఉద్యమ సమయంలో వెలుగులోకి వచ్చాడు. అప్పటి ప్రధాని షేక్ హసీనా అధికారం కోల్పోవడానికి దారితీసిన ఆ ఉద్యమంలో ఆయన కీలకంగా వ్యవహరించారని చెబుతారు. ఇండియా వ్యతిరేక వ్యాఖ్యలతో హాది గుర్తింపు పొందాడు. ఢాకాలో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సమయంలో ఆయనపై జరిగిన కాల్పులకు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో సింగపూర్‌లో చికిత్స పొందుతూ హాది మృతి చెందాడు.ఈ ఘటనలో అనుమానితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో అనుమానితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారు భారత్‌కు పారిపోయి ఉండవచ్చని ఆరోపణలు వచ్చాయి. దాంతో న్యూఢిల్లీ-ఢాకా మధ్య దౌత్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. హాది మరణం తర్వాత ఢాకా సహా పలు నగరాల్లో భారీ నిరసనలు చెలరేగాయి. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. కొన్ని చోట్ల భవనాలకు నిప్పు పెట్టడంతో అక్కడి సిబ్బంది చిక్కుకుపోయిన ఘటనలు కూడా జరిగాయి.

## కొటక్ బ్యాంక్‌పై కొరడా..

### – ఆర్బీఐ భారీ జరిమానా

ప్రముఖ ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థ కొటక్ మహీంద్రా బ్యాంక్‌పై కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ కొరడా ఝుళిపించింది. నిబంధనలు పాటించడంలో విఫలమైనందుకు భారీ మొత్తంలో జరిమానా విధించింది.బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ నిబంధనలు పాటించనందుకు గానూ రూ.61.95 లక్షలు జరిమానా చెల్లించాలని కొటక్ మహీంద్రా బ్యాంకుకు ఆర్బీఐ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఇదే విషయాన్ని బ్యాంక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది.

**జరిమానా ఇందుకే..**

'బ్యాంకింగ్ సేవలు అందించడం – బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా' 'బిజినెస్ కరస్పాండెంట్లు (బీసీ) చేపట్టాల్సిన కార్యకలాపాల పరిధి'పై ఆదేశాలను పాటించనందుకు అలాగే క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రూల్స్, 2006 నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ జరిమానా విధించినట్లు ఆర్బీఐ తెలిపింది.2024 మార్చి 31 నాటికి బ్యాంకు ఆర్థిక స్థితికి సంబంధించి బ్యాంక్ సూపర్వైజరీ మూల్యాంకనాన్ని (%×రాజు% 2024) తనిఖీ చేసిన ఆర్బీఐ.. ఇప్పటికే కనీస సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న కొంతమంది కస్టమర్లకు అలాంటి మరో ఖాతాను తెరిచినట్లు గుర్తించింది. అలాగే అనుమతించిన పరిధికి మించిన కార్యకలాపాలను చేపట్టడానికి బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్లకు అవకాశం కల్పించినట్లు కూడా గమనించింది. అంతేకాకుండా కొంతమంది రుణగ్రహీతలకు సంబంధించి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు (సిఐసి) తప్పుడు సమాచారాన్ని అందించినట్లు తేల్చింది.

## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో విపక్షాల నిరసనల నడుమే ఈ బిల్లు ఉభయసభల ఆమోదం పొందింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమంటూ విపక్షాలు ఉభయసభల్లోనూ నిరసన తెలిపాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (ఎంజీనరేగా) చట్టాన్ని రద్దుచేయడం సరికాదంటూ ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. రూ.10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని కేంద్ర మంత్రి చౌహాన్ విపక్షాలకు వివరణ ఇచ్చారు.

# అంజయ్య హత్యకు తండ్రి, భార్యే సుపారీ

**రామడుగు మండలంలో హత్య కేసు ఛేదన**

**ఐదుగురు నిందితుల అరెస్ట్ : కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21(జనంసాక్షి):** రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ఏసీపీ మాట్లాడుతూ... అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలిందని, ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని, 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య , 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి , భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలిం చాడని దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి , భార్య పథకం వేశారని వారు తెలిపారు. నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్ ను సంప్రదించాదాని, రవి తన బంధువైన ఉప్పర పల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ.3 లక్షల ఒప్పందం కుదుర్చుకుని, అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారని, ఈ నెల 02వ తేదీన మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచారు. అక్కడ అతనికి అమితంగా మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని డి-8 కెనాల్‌లోకి తోసేశారని తెలిపారు. ఈ నెల 5న కాలువలో శవం దొరకడం తో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మిం చేందుకు నిందితులు ప్రయత్నించారని, అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపు లోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటప డిందని తెలిపారు. గాదె లచ్చయ్య (మృతుడి తండ్రి) , గాదె శిరీష (మృతుడి భార్య), ఉప్పరపల్లి కోటేశ్వర్ (సుపారీ హంతకుడు), మహమ్మద్ అబ్రార్ (సుపారీ హంతకుడు), కొలిపాక రవి (మధ్యవర్తి) లను పోలీసులు అరెస్ట్ చేసారు. నేరానికి ఉపయోగించిన ఫోన్లు , బైక్ (టిఎస్ 02ఎల్1367), నిందితుల వద్ద నుండి సుమారు రూ. 40,000 నగదు (మిగతా మొత్తం రికవరీ చేయాల్సి ఉంది). కేసును చాకచక్య ంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధి కారులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సిఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ దుకాణాల ఇష్టారాజ్యం

- నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు
- ఏ సమస్యకైనా వైద్యుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు
- మెడికల్ షాపులకు వెళ్లితే చాలు.. మందులిస్తున్నారు
- మేడ్చల్ జిల్లాలో 3,576 పైగా మెడికల్ దుకాణాలు
- 3 ఏడీలు ,15 మంది డీఐలు ఉన్నా..తనఖీలు మొక్కబడే..
- నెలకు రూ.5 వేల నుంచి రూ.10వేల అమ్యమ్యాలతో వదిలేస్తున్నారని ఆరోపణ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (జనంసాక్షి) :** మీకు తలనొప్పా.. కడుపు లేదా ఒళ్లు నొప్పులా.. జ్వరమా.. నిద్ర పట్టట్లేదా.. ఏ సమస్య అయినా సరే.. వైద్యుల వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. నగర శివారు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని మెడికల్ దుకాణాలకు వెళితే ఇట్టే మందులు ఇచ్చేస్తారు. వాస్తవానికి వైద్యుడి చీటీ (ప్రిస్క్రిప్షన్) లేకుండా మందులు ఇవ్వకూడదనేది నిబంధన, కానీ కొందరు మెడికల్ దుకాణాల నిర్వాహకులు దీనికి తిలోదకాలిచ్చి, యాంటీబయాటిక్స్ సహా అన్ని మందులూ ఇచ్చేస్తున్నారు. గర్భవిచ్ఛిత్తి మాత్రలు, అబార్షన్ కిట్లను సైతం అమ్ముతున్నారనే ఆరోపణలున్నాయి. కనీసం ఆయా దుకాణాల్లో ఫార్మాసిస్టుల జాడ కూడా కన్పించదు. కొద్ది రోజులుగా ఔషధ నియంత్రణ అధికారులు నిర్వహిస్తున్న తనిఖీల్లో ఈ విషయాలు బహిర్గతమయ్యాయి.
విక్రయించిన, ఏజెన్సీల నుంచి కొనుగోలు చేసి వాటికి బిల్లులు, రికార్డులు తప్పనిసరిగాఉండాలి. కానీ చాలా దుకాణాల్లో లేవు. ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులకు అనుసంధానంగా ఉన్న ఫార్మసీల్లో తనిఖీలు చేశారు. పలు రకాల మందులతో సహా గర్భవిచ్ఛిత్తి మాత్రలు, అబార్షన్ కిట్లకు రికార్డులు లేవని తెలిసింది. అనుమతి ఉన్న మెడికల్ దుకాణాలకే ఏజెన్సీలు మందులను విక్రయించాల్సి ఉండగా.. ఆర్ఎంపీలు, అనుమతి దుకాణాలకు కూడా విక్రయిస్తున్నారని తేలింది.

**ముగ్గురు ఏడీలు...15 మంది డీఐలు ఉన్నా..**

గ్రేటర్‌తోసహా శివారు మేడ్చల్-మల్కాజిగిరి మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో ముగ్గురు ఏడీలు , 15 మంది డీఐలు పని చేస్తున్నారు. వీళ్ల పరిధిలోకి ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీలు, మెడికల్ దుకాణాలు వస్తాయి. మెడికల్ దుకాణాలలో ఫార్మాసిస్టు లేకున్నా, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మినా ఔషధ నియంత్రణ అధికారులు( డ్రగ్ కంట్రోల్ ఏడీలు,డీఐలు) చర్యలు తీసుకోవాల్సి ఉంటోంది. లైసెన్సు లేకుండా మెడికల్ ఏజెన్సీ గాని, మెడికల్ దుకాణాలను నిర్వహించినా... మందులను విక్రయించినా.. చర్యలు తీసుకుంటారు. మందుల క్రయవిక్రయాలకు సంబంధించి బిల్లులు, రికార్డులు తప్పనిసరిగా నిర్వహించని పక్షంలో చట్టపరంగా కేసులు నమోదు చేసేందుకు వీలుఉంటోంది.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్సు సస్పెండ్ చేస్తారు. ఒకటిరెండు సార్లు అదే తీరుగా వ్యవహరిస్తే లైసెన్సు పూర్తిగా రద్దు చేసేందుకు అవకాశముంటోంది.

**మొక్కుబడిగా తనిఖీలు..**

నగర శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 3,576 మెడికల్ దుకాణాలు ఉన్నాయి. ప్రతీ నెల 20 నుంచి 25 మెడికల్ షాపులకు నోటీసులను జారీ చేస్తున్న సంబంధిత అధికారులు.. రెండు నుంచి ఐదు షాపులను సీజ్ చేస్తున్నట్లు చెబుతున్నప్పటికిని,ఇదంతా మొక్కబడిగానే కొనసాగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పైగా ప్రతీ మెడికల్ షాపు నుంచి నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు అమ్యమ్యాల రూపేణా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు మెడికల్ దుకాణాలకు తూతూ మంత్రంగా నోటీసులిచ్చి సంబంధిత అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (జనంసాక్షి):** క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ద్రుఢత్వం వస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని రెడ్డి కాలనీలో నిర్వహిస్తున్న శాంతి నగర్ ప్యారిస్ క్రికెట్ లీగ్ 2025 క్రికెట్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు.మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకా రులకు నిలయంగా మారిందన్నారు. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకా రులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహి ంచినట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కరీంనగర్ "కిసాన్ గ్రామీణ మేళా"



- ప్రారంభకులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ
- కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి.సుగుణాకర్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21(జనంసాక్షి):** రైతులు, మహిళా సంఘాలు, గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ, 'కిసాన్ జాగరణ్' ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా మరోసారి భారీ ఎత్తున "కిసాన్ గ్రామీణ మేళా"ను నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత 2022 , 2023 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేకపోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు.

**మేళా విశేషాలు**

లాభదాయక ప్రత్యామ్నాయ పంటలు కేవలం వరి సాగుకే పరిమితం కాకుండా.. పామాయిల్, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి మార్గాల ద్వారా ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఎలా పొందాలనే అంశంపై రైతులకు దిశానిర్దేశం చేయనున్నారు.

**నీరు నిలిచే పొలాల్లో మత్స్య సాగు**

ఎస్ఆర్ఎస్.పి కెనాల్ పరివాహక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి వరి పంట దెబ్బతింటున్న పొలాల్లో చేపలు, రొయ్యల పెంపకం ద్వారా అధిక లాభాలు గడించే విధానాలను వివరిస్తారు.

**ఎఫ్‌పిఓల బలోపేతం**

చింతకుంట ఎఫ్‌పిఓ (శంకరయ్య ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల టర్నోవర్), కోనరావుపేట ఎఫ్‌పిఓ (పురుషోత్తం రావు - తేనెటీగల ప్రాజెక్ట్), బోయినపల్లి ఎఫ్‌పిఓ (వేణుగోపాల్ రావు) సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా తీసుకుని ఇతర రైతులను చైతన్య పరచనున్నారు.

**నూతన సాంకేతికత**

యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ వినియోగం, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు తెచ్చే తేనెటీగల పెంపకం, గీత కార్మికుల కోసం చెట్లు ఎక్కే ఆధునిక పరికరాలపై అవగాహన కల్పిస్తారు. ఈ మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన ప్రగతి శీల రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పీవీ సేవలు దేశానికి చిరస్థాయిగా నిలుస్తాయి

**అట్టహాసంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణ**



**హుజురాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చరిత్ర భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు వారు చూపెట్టిన సంస్కరణలు దేశానికి మార్గదర్శమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో పీవీ విగ్రహావిష్కరణకు ఆయన హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ మా కుటుంబానికి అత్యంత దగ్గరి వ్యక్తి పీవీ అని,దేశ ఆర్థిక వ్యవస్థలో నూతన సంస్కరలను తీసుకొచ్చారని, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నవోదయ పాఠశాలలను స్థాపించి అనేక పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని అలాంటి మహా నాయకుడి గురించి మాట్లాడే అవకాశం నాకు రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు.గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతం వారు హుజురాబాద్ ను పీవీ జిల్లాగా చేయాలని కోరారని,నా వంతుగా పునర్విభజన జరిగే కార్యక్రమంలో పీవీ జిల్లాకు కృషి చేస్తాననీ తెలిపారు.

# పేదల ఉపాధిని దెబ్బ కొట్టేందుకు పేరు మార్పు

- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర
- రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్




**మొయినాబాద్ డిసెంబర్ 21, (జనంసాక్షి):** పేదల ఉపాధిని దెబ్బకొట్టేందుకే పేరు మారుస్తూ.. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఏఐసీసీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పులను వ్యతిరేకిస్తూ.. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బొంతు రామ్మోహన్ రావు, బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీంభరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ తదితర నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పేదల ఉపాధిని దెబ్బకొట్టేందుకే పేరు మారుస్తూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరు తొలగించడం చాలా హేయమైన చర్య దీనిని దేశ ప్రజలు ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశంలో 12 సంవత్సరాల నుంచి అరాచక పాలన నడుస్తుందని దేశంలో గాంధీ వారసత్వం లేకుండా గాడ్సే వారసత్వాన్ని తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలకు 100 రోజుల ఉపాధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. 60 రూపాయల నుంచి మొదలైన ఈ పథకం రాష్ట్రాలలో 400 నుండి 450 రూపాయలు ఇస్తున్నారని దీని ద్వారా పేదవాడికి మూడు పూటల భోజనం దొరుకుతుందన్నారు. బిజెపి 2014 నుంచి దేశంలో కులమతాల పేరిట చిచ్చుపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని దేశ ప్రజలను మోసం చేశారని తెలిపారు. దేశంలో లాభాల్లో ఉన్న ఎల్ఐసి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ దేశ ప్రజలే కనువిప్పు కలగాలని ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. దేశం కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లు చేసిన త్యాగాల వలన దేశం ఇంత సౌభాగ్యంగా ఉందన్నారు. ఈ దేశం ఎవరి త్యాగాల వల్ల వచ్చిందో ప్రజలు తెలుసుకునే ప్రయత్నం చెయ్యట్లేదని దానివలన ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు.

**చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీంభరత్ మాట్లాడుతూ..**

దేశ స్వాతంత్ర ఉద్యమం నాటి నుంచి నేటి వరకు భారతీయుల గుండెల్లో జాతీయపిత పేరు చిరస్మరణీయమని తెలిపారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వ ం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గాంధీజీ పేరును చరిత్ర పుట్టల్లో కలిపే కుట్రలు చేస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరు మార్చడం అంతర్జాతీయ స్థాయిలో బాపూజీని అవమాన పర్చటమేనని భీంభరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ వంశీచంద్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి రామ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్నయ్య, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, దిశ్యత్ ముదిరాజ్ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చౌక్‌లో నిరసన సెగలు

- దేశంలో గాంధీ పేరును రూపుమాపే బీజేపీ కుట్ర
- గాంధీ దేశానికి చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు



**నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 21 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చినందుకు నిరసనగా ఈరోజు ఏఐసీసీ పిలుపు, పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహా నికి పాలాభిషేకం చేసి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గాంధీ విగ్రహం ముందు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, రాష్ట్ర సహకార యూని యన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్.. మహాత్మా గాంధీ శాంతియుతంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వ్యక్తి అని బిజెపి కోసం ప్రాణాలు అర్పించిన గాంధీని కాకుండా గాడ్సే ను దేవుడుగా పూజిస్తున్నారని ,జాతీయ జెండాను స్వాతంత్రం వచ్చినంక కూడా అంగీకరించని ఆర్ఎస్ఎస్ బాబాజాలాలు ఉన్న బిజెపి దేశానికే ప్రమాదం అని, బిజెపి ఎల్లప్పుడు మతం పేరుతో దేశం విభజించే ప్రయత్నం మాత్ర మే చేస్తున్నారని ఆయన అన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ అంశాలకు గాంధీ పేరు వింటేనే భయం మొదలవుతుంది అని, భారత స్వాతంత్ర పోరాటంలో గాంధీ గారు కీలకపాత్ర పోషించడం జరిగిందని, గాంధీ పేరును దేశంలో రూపుమాపడానికి బీజేపీ ఎన్నో కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకం పేరు మార్చి దాన్ని విధానాలను మార్చే ప్రయత్నం చేస్తుందని, కానీ ఈ దేశానికి గాంధీ చేసిన సేవలు ఎన్నటికీ దేశ ప్రజలు మరువలేరు అని, దేశ ప్రజల గుండెల్లో గాంధీ గారి పేరు ఎన్నటికి చిరస్థాయిలో నిలచిపోతుందని నగేష్ రెడ్డి అన్నారు. బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ.. స్పష్టంగా చెప్పాలంటే ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకే గ్రామీణ బిల్ ఉందన్నారు. ఈ బిల్లులో తెచ్చిన కొత్త నిబంధనల కారణంగా రాష్ట్రంపై ఏటా రూ.1,737 కోట్ల వరకు అదనపు భారం పడనున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా ఫిషరీస్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, వేల్పూరు నర్సారెడ్డి, పాల్గొన్నారు.

### కొలువుదీరనున్న గ్రామ పెద్దలు

# నేడు సర్పంచుల ప్రమాణస్వీకారం

- సమస్యలతో స్వాగతం పలుకుతున్న గ్రామాలు
- నేటితో స్పెషల్ ఆఫీసర్ పాలన రద్దు
- పాత సర్పంచుల బకాయిల సంగతేంటి



**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 21 (జనంసాక్షి):** ప్రయాసపడి గెలుపొందిన గ్రామ సర్పంచులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికా రి నూతన సర్పంచులను ప్రమాణ స్వీకారం చేయి ంచానున్నారు. అదే రోజు గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ పాలన రద్దు అవుతుంది. నూతన సర్పంచులకు గ్రామాలు సమస్యలతో స్వాగతం పలకలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 594 గ్రామపంచాయతీల సర్పం చులు ప్రమాణస్వీకారం అనంతరం పదవి బాధ్య తలు చేపట్టనున్నారు. డిసెంబర్ 11.14.17 తేదీల లో మూడు విడతలుగా గ్రామపంచా యతీల కు ఎన్నికలు జరిగాయి. ఈసారి జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో చాలావరకు ఓటర్లు యువత వైపు మొగ్గు చెప్పారు. ఎంతోకాలంగా చెప్పు చేతుల్లో పెట్టుకున్న పెత్తందారులకు చెక్ పెట్టి గ్రామానికి కావలసిన యువ నాయకులను ఈసారి ఓటర్లు ఎన్నుకున్నారు. వారంతా సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇకపోతే సమస్యలతో గ్రామాలు నూతన సర్పంచులకు స్వాగతం పలకలు ఉన్నాయి. ఇప్పటివరకు గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన సాగింది. గ్రామాల అభివృద్ధి బాధ్యత గ్రామ పంచాయతీ సెక్రెటరీ మోశారు. పెద్ద గ్రామపంచాయతీలో కొంత మేరకు నిధుల సమస్య లేదు. ఇతర రాబడిలతో గ్రామాల్లో కనీస సదుపాయాలు కల్పించడానికి గ్రామ సెక్రటరీలు ప్రయత్నం చేశారు. నిధుల రాబడి లేని చోట పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి తిప్పలు పడుతూ గ్రామ పంచాయతీలోని కొన్ని మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రయత్నం చేశారు. ప్రతినెల గ్రామపంచాయతీ నిర్వాణ కోసం 50 వేల నుంచి లక్ష రూపాయలకు పైబడి ఖర్చు ఉంటుంది. రెండేళ్లుగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగ ని కారణంగా కేంద్ర నిధులు రాలేదు. గ్రామాల్లో పాలకమండలి లేనప్పుడు కేంద్రం నిధుల విడుదలను నిలిపివేసింది. దీంతో గ్రామ పంచాయతీలు అద్వానస్థితికి చేరి పంచాయతీ సెకరెటరీలకు శాపంగా మారాయి. కొన్ని పంచాయతీల్లో మంచి నీరు విద్యుత్ డ్రైనేజీ వ్యవస్థ పారిశుభ్రత ఆఫీస్ నిర్వహణ పంచాయతీ కార్మికులకు జీతాల చెల్లింపు వంటి సమస్యలను పంచాయతీ సెక్రట రీలు పరిష్కరించలేని పరిస్థితిలో పంచాయితీల్లో పాలనను నెట్టుకొచ్చారు. ప్రస్తుతం గ్రామ పంచా యతీలకు కొత్త పాలక మండలి ఏర్పడబోతుంది. కొత్త పాలకమండలి ఏర్పడుతున్నందుకు గ్రామస్తులు సంతోషించిన మాజీ సర్పంచులు గ్రామ పంచాయతీ సెక్రటరీలకు ఆందోళన మొదలయ్యింది. గత ప్రభుత్వ హాయంలో పనిచేసిన మాజీ సర్పంచులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంది. అలాగే రెండేళ్లుగా గ్రామపంచాయతీ సెక్రటరీలు పాలన బాధ్యతను నెట్టుకొచ్చిన కారణంగా వారికి బకాయిలు రావాల్సి ఉంది. కొత్త పాలక మండలి బాధ్యతలు చేపట్టగానే కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధుల విడుదల చేస్తుంది. అప్పుడు కొత్త పాలకమండలి మాజీ సర్పంచులు సెక్రెటరీల పెండింగ్ బిల్లులు చెల్లిస్తారా లేక ఏమన్నా సమస్యను తలెత్తుతుందా అనే విషయమై వారు ఆందోళన చెందుతున్నారు. గతంలో కొన్నిచోట్ల అధికార పార్టీకి చెందిన నాయకులు సర్పంచులు గా ఉన్నారు. మరికొన్నిచోట్ల ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు సర్పంచులు గా ఉన్నారు. అప్పుడు సర్పంచ్ గా ఉన్నచోట ఇప్పుడు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు. అప్పుడు ఇప్పుడు ఒకే పార్టీకి చెందిన అభ్యర్థి గెలిచి సర్పంచిగా బాధ్యత చేపడితే సమస్య లేదు. కానీ ఇతర పార్టీలకు చెందిన నాయకులు సర్పంచిగా గెలుపొంది బాధ్యతలు చేపడితే సమస్యలు తలెత్తుతాయని అధికారులు భావిస్తున్నారు. మాజీ సర్పంచులు సెక్రెటరీలకు పాత బకాయిల చెల్లింపు లో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర నిధులు విడుదల జరిగితే నూతన ఉత్తేజంతో కొత్త సర్పంచులు ఆ నిధులతో ఇతర అభివృద్ధి పనులు చేపట్టడానికి ఆసక్తి చూపిస్తారు. ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీల్లో సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థి ప్రమాణస్వీకారం చేయకముందే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీంతో పాతబకాయల సమస్య అధికారులకు తలపోటుగా మారనుంది. ఇదిలా ఉంటే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వాడు వీడు తనకు ఓటు వేయలేదని భావనతో నూతనంగా ఎన్నుకోబడిన పాలకమండలి సభ్యులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఓటేయలేదని ఊర్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా రాజకీయ నాయకులు నూతన పాలక మండలి సభ్యులు ఆలోచించకుండా గ్రామ అభివృద్ధి కోసం సమన్వయంతో కలిసి శాంతి స్థాపన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తారని ఆశిద్దాం.

# 24/7 ఆఫీస్ కల్చర్

### ఉద్యోగుల ఆరోగ్యంపై మోగుతున్న ప్రమాద ఘంటికలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (జనంసాక్షి):** నేటి కార్పొరేట్, ఐటీ ఆధారిత ఉద్యోగ వ్యవస్థలో పని గంటలకు అర్థం లేకుండా పోతోంది. ఉదయం ఆఫీస్‌తో మొదలయ్యే పని, రాత్రివరకు ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌ల మధ్య కొనసాగుతోంది. 'వర్క్ ఫ్రమ్ హోమ్' పేరుతో ఇంటినే కార్యాలయంగా మార్చిన పరిస్థితి ఉద్యోగుల వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది. 24 గంటలూ అందుబాటులో ఉండాలన్న అప్రకటిత ఒత్తిడి ఉద్యోగులను శారీరకంగా మాత్రమే కాదు. ..మాన సికంగా కూడా కుంగదీస్తోంది. తాజా గణాంకాల ప్రకారం దేశంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో సుమారు 62 శాతం మంది దీరికాల పని ఒత్తిడితో బాధపడుతున్నారు. ఐటీ, ఫైనాన్స్, కార్పొరేట్ రంగాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. నిరంతర టార్గెట్లు, డెడ్‌లైన్లు, పనితీరు అంచనాల మధ్య ఉద్యోగులు నిద్రలేమి, ఆందోళన, చిరాకు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. మానసిక వైద్య నిపుణుల అంచనా ప్రకారం, ప్రతి 3 మంది యువ ఉద్యోగుల్లో ఒకరికి స్ట్రెస్, డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయి. అయితే చాలామంది దీన్ని 'సాధారణ పని ఒత్తిడి'గా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే నిర్లక్ష్యం భవిష్యత్తులో గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వంటి దీరికాలిక వ్యాధులకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. వైద్య నిపుణుడు డాక్టర్ రమేష్ (మానసిక ఆరోగ్య నిపుణుడు) మాట్లాడుతూ,"రోజుకు 10-12 గంటలకు మించి పని చేయడం వల్ల మెదడుపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. దీరికాలంగా ఇదే పరిస్థితి కొనసాగితే మానసిక కుంగుబాటు తప్పదు. పని-జీవితం మధ్య సమతుల్యత లేకపోవడమే ప్రధాన కారణం" అని తెలిపారు. ఈ సమస్య వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా సంస్థల పనితీరుపై కూడా ప్రభావం చూపుతోంది. అలసటతో పని చేసే ఉద్యోగుల వల్ల తప్పిదాలు పెరుగుతున్నాయి. ఉత్పాదకత తగ్గుతోంది. దీరికాలంలో ఇది సంస్థలకే నష్టం గా మారుతుందని పరిశ్రమ వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. నిపుణుల సూచన ప్రకారం, ఉద్యోగ వ్యవస్థలో స్పష్టమైన పని గంటలు, ఉద్యోగులకు సరైన విశ్రాంతి, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు తప్పనిసరి కావాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ఉద్యోగులు కూడా తమ ఆరోగ్యాన్ని తాము కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని సూచిస్తున్నారు.

**పరిష్కార మార్గాలు**

- రోజుకు కనీసం 7 - 8 గంటల నిద్ర
- పని మధ్యలో చిన్న విరామాలు
- యోగా, ధ్యానం, వ్యాయామం
- కుటుంబంతో, స్నేహితులతో సమయం
- అవసరమైతే నిపుణుల సలహా

**పని ఒత్తిడి లక్షణాలు**

- నిద్రలేమి, తరచూ అలసట
- చిన్న విషయానికే చిరాకు
- ఏకాగ్రత లోపం
- తలనొప్పి, ఛాతి బరువు
- ఆందోళన, నిరుత్సాహం

# రాయితీ రుణాలకు ఎదురుచూపులు

- ఉపాధి లక్ష్యంగా నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- నిరుద్యోగ యువత నుంచి భారీగా స్పందన
- రాష్ట్ర అవతరణ రోజున చేయాల్సిన మంజూరు పత్రాల వాయిదా
- నెలలు గడుస్తున్నా.. అందని మంజూరు పత్రాలు
- ఉపాధి కల్పన రాయితీ రుణం కోసం ఎదురు చూస్తున్న యువత
- జిల్లాలో అన్నీ సామాజికవర్గాల నుంచి వచ్చిన దరఖాస్తులు 66,648

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 21 (జనంసాక్షి) :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ ,మైనార్టీ శాఖల అధికారులు రాజీవ్ యువ వికాసం పేరిట దరఖాస్తులు స్వీకరించారు. యువత నుంచి ఊహించిన దాని కంటే భారీ స్పందన వచ్చింది. ప్రభుత్వపరంగా ఉద్యోగాలు అంతంతమాత్రంగా ఉండటంతో ఈ పథకంతో స్వయం ఉపాధికి బాటలు వేసుకోవచ్చన్న ఉద్దేశంతో ఎక్కువ మంది నిరుద్యోగ యువతీ,యువకులు ముందుకు వచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైన జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికిని,వాయిదా వేసింది. దాదాపు ఏడు నెలలు కావస్తున్నా... ఇప్పటి వరకు ఆ ఊసే లేకపో వడంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసిన వారికి నిరీక్షణే మిగులుతోంది.

**భారీగా దరఖాస్తులు**

రాజీవ్ యువ వికాసం పథకానికి నగర శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 66,648 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అత్యధిక దరఖాస్తులు బీసీ సామాజిక వర్గం నుంచి బీసీ కార్పొరేషన్ కింద 13,400 యూనిట్ల లక్ష్యం కాగా, 37,935 మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.50వేల యూనిట్‌కు బ్యాంకు రుణంతో సంబంధం లేకుండా వంద శాతం రాయితీ ఉండనుంది. మిగతా యూనిట్లకు గరిష్టంగా రూ. 4లక్షల వరకు ఎంచుకునే అవకాశం కల్పించారు. రాయితీ 70శాతం ఉంటోంది.

**కమిటీలు ఏర్పాటు చేసినా..**

శాఖల వారీగా అందిన దరఖాస్తులను మండల, మున్సిపల్ స్థాయి కమిటీలు పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉంది. కమిటీల్లో ఎంపీడీవోలు, మున్సిపల్ సర్కిళ్ల కమిషనర్లు, మండల, పట్టణ ప్రత్యేకాధికారులు, ఐకేపీ ఏపీఎం, సంక్షేమ శాఖల తరపున సిబ్బంది, బ్యాంకు అధికారులకు చోటు కల్పించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో కమిటీలు నిస్సహాయ స్థితిలో ఉన్నాయి.ఇదిలా ఉండగా, ఉపాధి కల్పన లక్ష్యంగా రాయితీ రుణం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ,యువకులు మాత్రం ఏడు నెలలుగా ప్రభుత్వం తీసుకునే నిరయం కోసం ఎదురు చూస్తున్నారు.

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సామాజికవర్గాల వారీగా వచ్చిన దరఖాస్తులు**

| సామాజిక వర్గం | దరఖాస్తులు | యూనిట్లలక్ష్యం |
|---|---|---|
| ఎస్సీ | 16,300 | 6,201 |
| ఎస్టీ | 2,196 | 1,594 |
| బీసీ సంక్షేమ శాఖ | 37,935 | 13,400 |
| ముస్లీం-క్రిస్టియన్ మైనార్టీ | 10,217 | 3,415 |

# ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ సంకల్పం కీలకం





- జస్టిస్ సుబ్రహ్మణ్య వెంకటరమణ భట్టి,ప్రశాంత్ కుమార్ మిశ్రా
- ఘనంగా ఆర్కా గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

**బోడుప్పల్- (జనంసాక్షి):** ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ సంకల్పం ఎంతో కీలకమని జస్టిస్ సుబ్రహ్మణ్య వెంకటరమణ భట్టి అన్నారు. పీర్జాదిగూడ పరిదిలోని ఆర్కా గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలు రెండవరోజు ఘనంగా నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమలోని ప్రతిభను చాటి ప్రజల మన్నలను పొందారు.సృష్టి అనే శీర్షికతో అంగరంగ వైభవంగా విద్యార్థులనృత్యాలు, నాట్యరూపకాలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఒకరిని మించి ఒకరు తమ ప్రతిభను చాటుతూ, సభాసదులను ఆశ్చర్యానికి గురిచేశారు. అనంతరం ప్రత్యేక అతిథులు దీపాలంకరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, సంస్క ృతి-జాతీయతలకు ప్రతీకగా నిలిచే న ృత్య ప్రదర్శనలతో ఆకర్శించాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వారంలో ఆరు రోజులు అపారమైన ఓర్పుతో విద్యార్థులకు జ్ఞానం అందిస్తున్నారు.కాబట్టి తల్లిదండ్రులు ఉపాధ్యాయులను గౌరవించాలని పిలుపునిచ్చారు.పాఠశాల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మాగంటి నరసింహ మూర్తి మాట్లాడుతూ, వార్షికోత్సవాల నిర్వహణ వెనుక ఉన్న లక్ష్యాలు, పాఠశాల ప్రత్యేకత,ఉపాధ్యాయుల ప్రతిభ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుపై విశదీకరించారు. ద్వితీయార్థంలో పాఠశాలకు ప్రాతినిధ్యం వహించి మన్ననలు పొందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పన్నూరు ప్రభాకర్, కోఆర్డినేటర్ శ్రీమతి ఎస్తర్,సీనియర్ కోఆర్డినేటర్ విజయ్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):** హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆంధ్రాకేసరి నగర్‌లో కాలనీవాసులతో కలిసి పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, హరిత వాతావరణంలో జీవించేలా పార్కులు కీలక పాత్ర పోషిస్తాయి అని వారు అన్నారు. ఈ పార్క్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివ ృద్ధి చేసి పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ సురక్షితంగా వినియోగిం చుకునేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.కాలనీవాసులు సూచించిన సమస్యలను కూడా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామాని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవి శంకర్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సత్య మూర్తి, శ్రీనివాసులు, నర్సింహా, నీలాకాంటేశ్వరా రావు, బీజేపీ నాయకులు, కాలనీవాసులు, యువకులు, పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో ఆకాశాన్నంటిన కళా సంబరం

- హైడ్.ఆర్ట్ 2025లో శంకర్ పామర్తి 'మహాత్మా, ఇలస్ట్రేటెడ్' పుస్తకావిష్కరణ
- బాపూజీ జీవన తత్వానికి చిత్ర రూపంలో నీరాజనం



**హైదరాబాద్ డిసెంబర్ 21 (జనంసాక్షి):** నగరంలో కళా వసంతం వికసించింది. భాగ్యనగరాన్ని అంతర్జాతీయ కళా కేంద్రంగా మారుస్తూ నార్సింగ్‌లోని నవనామి ఈయాన్ వేదికగా ప్రారంభమైన 'హైడ్. ఆర్ట్ 2025' మహా సాంస్కృతిక వేడుక రెండోరోజు అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. మొదటి రోజు ఎంతో వేడుకగా జరిగిన ఈ ప్రదర్శన రెండో రోజున ఒక చారిత్రక ఘట్టానికి వేదికైంది. ప్రఖ్యాత కార్టూనిస్ట్ శంకర్ పామర్తి రూపొందించిన 'మహాత్మా, ఇలస్ట్రేటెడ్' పుస్తకావిష్కరణ ఈరోజు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 'మాస్టర్స్ ఆఫ్ ఇండియా' గ్యాలరీలో ఎంఎఫ్ హుస్సేన్, ఎస్హెచ్ రజా వంటి దిగ్గజాల కళాఖండాలను వీక్షించేందుకు కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 200 మందికి పైగా కళాకారుల సృజనాత్మకతతో ఈ వేదిక ఒక మినీ ఇండియాను తలపించింది. ఈ చిత్రాలు మహాత్మా గాంధీ ప్రయాణాన్ని ఆవిష్కరించాయి. ఈ పుస్తకంలో భావోద్వేగాలతో నిండిన పెన్-అండ్-ఇంక్ స్కెచ్‌లు, డ్రాయింగ్‌లు, విశిష్ట చిత్రణలు ఉన్నాయి. దండి యాత్ర వంటి చారిత్రక సంఘటనలతో పాటు గాంధీజీ జీవితానికి కేంద్రా బిందువైన ఆశ, హాస్యం, బాధ, ఆనందం, శాంతి వంటి అంశాలను కళాత్మకంగా ప్రతిబింబిస్తుంది. ప్రత్యేకమైన కారికేచర్, ఇలస్ట్రేషన్ శైలితో శంకర్ పామర్తి విస్తృత గుర్తింపును పొందారు. యథార్థ లక్షణాలను స్వప్నాత్మక వక్రీకరణతో సూక్ష్మ హాస్యంతో వ్యక్తుల అంతర్మనసును వారి 'ఆత్మను' ఆవిష్కరించడం ఆయన ప్రత్యేకత. గాంధీజీ 150వ జయంతి సందర్భంగా 2019లో గాంధీజీపై 150 కళాఖండాలను రూపొందించి ప్రదర్శించాలన్న ద ృష్టి ఈ రచనకు ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా శంకర్ పామర్తి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన అపార త్యాగాలకు ఇది నా వినమ్ర నివాళి అన్నారు. కళ ద్వారా గాంధీజీ జీవన తత్వాన్ని సజీవంగా నిలుపుతూ, యువతను మాత్రమే కాకుండా రాబోయే తరాలను కూడా ప్రేరేపించాలన్న లక్ష్యంతో రూపొందించానని చెప్పారు. చిన్న నాటి నుంచే గాంధీజీపై ఆసక్తి ఉండేదన్నారు. గాంధీజీ చిత్రాన్ని గీయడం ఎంతగానో ఆకర్షించేదన్నారు. కార్టూనిస్టుగా మారాలన్న కల తనను హైదరాబాద్‌కు తీసుకొచ్చిందని తెలిపారు. సాధారణ కార్టూన్ సిరీస్‌తో పాటు మహాత్మా గాంధీకి అంకితమైన ప్రత్యేక కార్టూన్ సిరీస్‌ను ప్రారంభించానని చెప్పారు. పాఠశాల రోజులలో స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల సమయంలో మహాత్మా గాంధీ రూపం తన మనస్సులో ప్రత్యేకంగా నిలిచిపోయిందన్నారు. ఇతర రాజకీయ నాయకుల కంటే భిన్నంగా, సన్నగా, సాదాసీదా వస్త్రధారణతో కనిపించే ఆయన్ను చూసి ఇంత సాధారణంగా కనిపించే వ్యక్తి ఎలా అంతటి బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి ఒక దేశాన్ని స్వాతంత్ర్య దిశగా నడిపించగలిగారు? అని చిన్నప్పుడే ఆశ్చర్యపోయే వాడినని తెలిపారు. ఆ కుతూహలం మనస్సులో ఉండిపోయిందన్నారు. కాలక్రమేణా గాంధీజీకి సంబంధించిన పుస్తకాలు ఇతరత్రా సేకరించడం ప్రారంభించానన్నారు. అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో ఆయనకు ఉన్న ప్రపంచవ్యాప్త గౌరవాన్ని మరింత స్పష్టంగా తెలుసుకున్నానని పేర్కొన్నారు. ప్రపంచానికి బుద్ధుడు, మహాత్మా గాంధీ వంటి మహానుభావులను అందించిన దేశంలో జన్మించడం గొప్ప అద ృష్టమని విదేశీయులు చెప్పిన సందరాలేు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ అనుభవాలన్నీ నా కళ ద్వారా గాంధీజీని నిరంతరం చిత్రీకరిస్తూ ఉండాలన్న నా సంకల్పాన్ని మరింత బలపరిచాయన్నారు. ఈ కాలంలో గాంధీజీపై దృష్టి సారించడం ఎంత వరకు సముచితమని కొందరు ప్రశ్నించారన్నారు. ఆయన సత్యం, అహింస, కరుణ వంటి ఆదర్శాలు ప్రపంచానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. ఈ దృఢ విశ్వాసమే కళ ద్వారా గాంధీజీతో సాగుతున్న ఈ ప్రయాణానికి ప్రేరణగా నిలుస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లోని అతిపెద్ద కళా ప్రదర్శన హైడ్.ఆర్ట్ వేదికపై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అదుతేమైన వేదికను అందించిన వారికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడ్.ఆర్ట్ క్యూరేటర్, షో డైరెక్టర్ అన్నపూరం మడిపడిగ, హైడ్.ఆర్ట్ వ్యవస్థాపకుడు హసన్, నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ నవీన్ గద్దె, నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కృషం కాంత్ కోటగిరి తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల నమ్మకమే...

# బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాది

- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్
- ఘనంగా సీబీఐ బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకులు



**హైదరాబాద్, డిసెంబర్ 21 (జనంసాక్షి):** వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురో గాభివృద్ధికి పునాది అని, ఇందుకు ఉద్యోగు లు పారదర్శకతతో సేవలను అందించాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్ అన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఆధ్వర్యంలో బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకులు హైదరాబాద్ కోఠిలో ఘనంగా జరిగాయి. జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా రిటైర్డ్ ఎండి, సిఈఓ ఎం.వి.రావు మాట్లాడుతూ.. 1911లో సర్ సోరాబ్జీ పోచ్ ఖానావాలా స్థాపించిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేక ఒడుదుడుకులను ఎదుర్కొన్నదని, అయినా మొక్కవోని దీక్షతో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని బ్యాంక్ కార్యకలాపాలను విస్తరించుకుంటూ పురోగాభివ ృద్ధి సాధించడంతో పాటు దేశ అభివృద్ధిలో సైతం కీలక పాత్రను పోషిస్తున్నదన్నారు. వినియోగదారులకు అవసరమైన సేవలను అందిస్తూ వారి అభివ ృద్ధికి సైతం బాటలు వేసిందన్నారు. ప్రస్తుతం మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా బ్యాంక్ సైతం మార్పులతో ముందుకు సాగాలని సూచించారు. వినియోగదారులు ఏమి కోరుకుంటున్నారో ఎప్పటికప్పుడు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పారదర్శకత, బాధ్యతయుత జవాబుదారితనంతో కూడిన సేవలను అందించాలని సూచించారు. ఇది బ్యాంక్ పురోగాభివ ృద్ధికి బాటలు వేయడమే కాకుండా ఉద్యోగులకు సైతం వ్యక్తిగత జీవితానికి ఎంతో ఉపయోగపడుతాయని ఎం.వి.రావు తెలిపారు. హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ జోనల్ పరిధిలో రూ.50 వేల కోట్ల లావాదేవీలను లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ఈ గమ్యాన్ని అతిత్వరలో అందుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 15 నుంచి వివిధ సేవ కార్యక్రమాలు "గ్రో ఏ ప్లాంట్ - సేవ్ ది ప్లానెట్ " నినాదంతో నాగోల్ బండ్లగూడ సహభావన టౌన్ షిప్ లో, జిఎస్ఐ లో 115 మొక్కలను నాటామని, నాగోల్ లో స్టే ఫిట్ - స్టే హెల్తీ వాక్తన్ నిర్వహించామని, స్వఛతే అభియాన్ కార్యక్రమ ంలో భాగంగా గాంధీ భవన్ హై స్కూల్ లో స్వఛ్ భారత్, స్వస్థ్ భారత్ పేరుతో శ్రమదానం నిర్వహించామని, సేవాహి సంకల్ప్ అనే పేరుతో హయత్ నగర్ హెల్ప్ ఫర్ గుడ్ అనాథ ఆశ్రమంలో సిఎస్ఆర్ ద్వారా ఫ్రిడ్జ్, రైస్ బాగ్స్, వాటర్ డిస్పెన్సర్ లను దానం చేశామని, సైదాబాద్, ప్రిన్స్ టాన్ హై స్కూల్ లో క్విజ్ పోటీ ఏర్పాటు చేసి గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశామని, అలాగే జోనల్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురుని ఘనంగా సన్మానించారు.

ఇందులో భాగంగా బ్యాంక్ వివిధ విభాగాలలోని ఉత్తమ వినియోగదా రులతో పాటు బ్యాంక్ ఉన్నతికి క ృషి చేసిన పలువురు రిటైర్డ్ అధికారులను, ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన వివిధ శాఖల అధికారులను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ ఘనంగా సన్మానిం చారు. ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన పలువురికి బహుమతులను అందజేశారు.

# మేడారం మహాజాతరకు రండి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను రాష్ట్ర మంత్రు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతరకు సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను రాష్ట్రపతికి అందజేసి, జాతరకు హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు. మేడారం మహా జాతర సంప్రదాయాలకు అనుగుణంగా, సమ్మక్క తల్లి చీర, కంకణం, కండువ బంగారాన్ని రాష్ట్రపతికి అందచేశారు. అనంతరం మంత్రి సీతక్క మేడారం జాతర ఘనత, ఆదివాసీ సంస్కృతిలో దాని అపూర్వ స్థానం, సమ్మక్క సారలమ్మ తల్లుల పోరాట చరిత్ర, వారి త్యాగం, ప్రజల విశ్వాసం, భక్తి, మేడారం అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్రపతి వివరించారు. మేడారం జాతర విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అత్యంత ఆసక్తితో విని, ఈ మహా జాతరకు హాజరయ్యేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తానని తెలిపారు. మేడారం మహా జాతరకు ఆహ్వాన పత్రికను అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రులకు ఆప్యాయంగా నూతన వస్త్రాలను బహూకరించి, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని రాష్ట్రపతి అభినందించారు.

# న్యాయం జరిగే వరకు రైతుల వెంటే ఉంటా

- రాజోలి మండలంలో జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటన
- ప్రభుత్వాలు మారిన రైతుల కష్టాలు పోలేదు
- పెద్ద ధన్వాడ రైతులపై కేసులు ఎత్తివేయాలి



**రాజోలి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :** ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడిన రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రక్కన రైతులతో బైఠాయించి మాట్లాడారు. ఇథనాల్ ఫ్యాక్టరీ ఇతర ప్రాంతానికి తరలించకపోతే జాగృతి తరపున తానే వచ్చి దీక్ష చేస్తానని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా అక్కడికి వెళ్లి పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. పెద్ద ధన్వాడ గ్రామానికి రోడ్ల పరిస్థితి ప్రస్తుతం బాగాలేదని, రాత్రిపూట ప్రయాణించడం కష్టమవుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేండ్లయినా రోడ్ల నిర్వహణ అధ్వానంగా మార్చేసిందని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రైతన్నలకి ఎకరాకి రూ.50వేల పరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాజోలి మండలంలోని తుమ్మిళ్ల, పెద్ద ధన్వాడ గ్రామాల్లో జాగృతి జనం బాటలో ఆమె పర్యటించారు. తుమ్మిళ్ల గ్రామంలో రైతులతో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిశీలించారు. పంటలకు సాగునీరు అందక సమస్యలను ఎదుర్కొంటున్నామని రైతులు ఆమెతో మొరపెట్టుకున్నారు. మూడు మోటార్లకు గాను ఒక్కటే పనిచేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శన మని ఆమె విమర్శిం చారు. కాలువల ఆధునీకరణ లేకపోవడం వల్ల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం వినియో గంలోకి రావడంలేదని ఆమె మండిపడ్డారు. తక్షణమే రైతన్నకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడారు.

# గుడికన్నా బడే మిన్న..!

- సేవ్ ఆర్‌హెచ్ఎస్ పేరిట ఉద్యమించాలి
- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో జనంసాక్షి ఎడిటర్ ముజిబుర్ రహమాన్ పిలుపు



**శాంతినగర్/గద్వాల (జనంసాక్షి) :** ఊరిలో గుడికన్నా బడే మిన్న అని, అది భావిపౌరులను అందించే విజ్ఞాన గని అని జనంసాక్షి ఎడిటర్ ముజిబుర్ రహమాన్ అభివర్ణించారు. గద్వాల జిల్లా శాంతినగర్‌లోని రవీంద్ర ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భవాని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ముజిబుర్ రహమాన్ మాట్లాడుతూ.. యాభై ఏండ్ల పాటు గుడి లేని ఊరిలో గ్రామస్తులు, పెద్దలు పరితపించి ఎయిడెడ్ పాఠశాలను ఏర్పాటు చేసుకున్నట్టు గుర్తుచేశారు. 1968లో స్థాపించిన రవీంద్ర ఉన్నత పాఠశాల (ఆర్‌హెచ్ఎస్) ఎయిడెడ్‌గానే ఉండటం వల్ల క్షీణదశకు చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. 20 మంది విద్యార్థులు, ఒక్క పర్మినెంట్ ఉపాధ్యాయుడూ లేక గతే చరిత్రే మిగిలే ప్రమాదంగా ఏర్పడిర దన్నారు. ఈ తరుణంలో సేవ్ ఆర్‌హెచ్ఎస్ పేరుతో ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. పాఠశాలకు పూర్వవైభవం కల్పించడానికి జిల్లా పరిషత్‌లో పాఠశాలను విలీనం చేయడమే ఏకైక మార్గమని, ఇందుకోసం పాత కమిటీ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వానికి అప్పజెప్పాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎన్ రమేష్ మాట్లాడుతూ.. తమ పాఠశాల నుంచి చదివి రాష్ట్రస్థాయిలో ఎదిగిన ముజిబుర్ రహమాన్‌ను ఇప్పుడు సన్మానించడం తమకు గర్వకారణంగా ఉందని హర్షం వెలిబుచ్చారు. కీలక జర్నలిస్టుగా మెరుగైన సమాజం కోసం తనవంతు పాత్ర పోషించడం ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. అనంతరం పూర్వ తెలుగు మాష్టార్ రాధాకృష్ణమూర్తిని, రహమాన్‌ను శాలువా మాలలతో ఘనంగా సన్మానిం చారు. హాజరైన విద్యార్థులు, ఉపాధ్యా యులకు మెమోంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దొండె కృష్ణమూర్తి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఖలీల్ రహమాన్, నాగరాజు, లక్ష్మినారాయణ, సుమన్, టిజి వెంకటేష్, కె శ్రీను, కోటేశ్వరి, సరిత, అనిత గౌడ్, సుధారాణి, వీరమణి, కృష్ణవేణి, సూర్యప్రకాశ్ శెట్టి, బ్రహ్మానంద రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, కృష్ణవర్ధన్, సురేంద్ర చౌదరి, ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.











# గ్రామ పాలనలో బాధ్యతాయుతంగా పనిచేయాలి

- గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**కోదాడ (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, నూతనంగా ఏర్పడ్డ సర్పంచులు గ్రామ పాలనలో బాధ్యతాయుతంగా పనిచేయాలని,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్‌లో నూతనంగా గెలుపొందిన నియోజకవర్గ వ్యాప్త సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గ్రామ పాలనలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను కాపాడుతూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని నూతన ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. నూతనంగా గెలిచిన సర్పంచ్‌ల గ్రామాలకు ఒక్కో గ్రామానికి 30 ఇండ్లు మంజూరు చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్‌తో పాల్గొన్నారు.







# మాడుగుల నాగఫణి శర్మ తెలుగు భాషకు దక్కిన వరం

- సాహితీ మణిదీపం నాగఫణి శర్మ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ద్విశతావధానం, సహస్రావధానం చేసి కేంద్ర ప్రభుత్వం చేత పద్మశ్రీ అవార్డు పొంది దేశం నలుమూలల అవధాన ప్రక్రియను ఏర్పాటు చేసి పరిచయం చేసిన మాడుగుల నాగఫణి శర్మ తెలుగు భాషకు దక్కిన వరం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన మాడుగుల నాగఫణి శర్మ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. అవధాన ప్రక్రియ సజీవంగా కొనసాగాలి అంటే విద్యార్థులకు బాల్యం నుంచే అవధాన ప్రక్రియను నేర్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. అవధాన ప్రక్రియ ద్వారా విద్యార్థులకు ధారణ శక్తి, జ్ఞాపకశక్తి మెండుగా అలవడుతాయని అన్నారు. సాహితీ వనంలో అదుతేమని దీపం నాగఫణి శర్మ ఆయనను సత్కరించడం అంటే అవధాన విద్యను సత్కరించడమే అని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలుగు, సంస్కృత భాషల్లో మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక ప్రక్రియ అవధానం, ఇది తెలుగు వారందరికీ గర్వకారణం అని డిప్యూటీ సీఎం అన్నారు. సంక్లిష్ట అవగాహన ప్రక్రియను నాగఫణి శర్మ సాధారణ ప్రజలకు సైతం పరిచయం చేశారని తెలిపారు. అవధానం చేయాలంటే కేవలం పాండిత్యమే చాలదు ప్రజ్ఞ, ఏకాగ్రత, సమయసూర్తి వీటితోపాటు సమకాలిన అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని అన్నారు. క్రికెట్ పై ఒకరు ప్రశ్నిస్తే నాగ ఫణి శర్మ ఇచ్చిన సమాధానం అందరి మన్ననలు పొందింది, వారిని సన్మానించుకోవడం రాష్ట్ర ప్రభుత్వం గర్వంగా భావిస్తుంది అన్నారు. నాగ ఫణి శర్మ అవధానం వింటుంటే ఒళ్ళు ఉప్పొంగుతుంది గొప్పగా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు నాగఫణి శర్మతో అవధానంలో పాల్గొని ప్రశ్నలు వేస్తే శర్మ సమాధానాలు ఇచ్చిన తీరు తనకు ఇంకా గుర్తుందని తెలిపారు. నాగ ఫణి శర్మ జీవితం నల్లేరుపై బండి నడక కాదు వారు ఒక చిన్న గ్రామం నుంచి లాంతరు దీపాన్ని ఆసరా చేసుకుని తిరుపతిలో నల్లాన్ చక్రవర్తుల నరసింహచార్యులు, గౌరీ పెద్ది రామ శర్మ వంటి వారి వద్ద ఒక తపస్సుల అవధానాన్ని అధ్యయనం చేయడంతోనే వారు ద్విశతావధానం, సహస్రావధానం పూర్తి చేయగలిగారు అన్నారు. నాగ ఫణి శర్మ హైదరాబాదులో ప్రత్యేక పీఠం ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అవధాన ప్రక్రియను నేర్పిస్తున్నారు, ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్ర వైభవాన్ని పరిపరి విధాలుగా వివరించడానికి అవసరమవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.










Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370